మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | శుక్రవారం | 26.06.2026 | సంపుటి : 01 | సంచిక : 171 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | FRIDAY | 26.06.2026 | Volume : 01 | Issue : 171 | Pages : 12 | Cost : 2/- |





## రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు
# బీమా భరోసా

### ఒక్క రూపాయి భారం లేకుండా రూ. కోటి 25 లక్షల ఉచిత ప్రమాద బీమా

● అదనంగా పనిచేయండి..ఆదాయం పెంచండి... ● పన్ను కట్టని అక్రమార్కులను కట్టడి చేయాలి ● రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఢిల్లీ వెళ్తున్నా : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు ● ఉద్యోగులకు రూ.1.25 కోట్ల ఉచిత ప్రమాదబీమా ● 16 బ్యాంకులతో ప్రభుత్వం ఒప్పందం ● కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, తాత్కాలిక ఉద్యోగులకూ వర్తింపు




**హైదరాబాద్,జూన్ 25 :** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు ఒకగంట అదనంగా పనిచేసి ఆదాయాన్ని పెంచాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. పన్నులు కట్టకుండా ఉండే అక్రమార్కులను కట్టడి చేస్తే ఆదాయం పెరుగుతుందని చెప్పారు. గురువారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు బీమా రక్షణ కల్పించేందుకు అవగాహన ఒప్పందం కార్యక్రమాన్ని నిర్వహించారు. 16 బ్యాంకులు ప్రభుత్వ ఉద్యోగులకు ఉచిత ప్రమాదబీమాను కల్పించేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం, ఉద్యోగులు ఒక్క రూపాయి చెల్లించకుండా రూ.కోటి ప్రమాద బీమా ఎలా సాధ్యమని అనిపించిందని చెప్పారు. కానీ ప్రమాదవశాత్తు మరణించిన 45 మంది సింగరేణి కార్మికుల కుటుంబాలకు రూ.కోటి బీమా సొమ్మును అందించిన తర్వాత ఇది సాధ్యమని నిరూపితమైందని అన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ఈ బీమాను అమలు చేసేందుకు నిర్ణయించామని తెలిపారు. ఈ ప్రమాద బీమా ఉద్యోగుల కుటుంబాలకు ఒక ధైర్యాన్ని, భరోసాను మిగతా2లో...

## జల వివాదాలను
# పరిష్కరించుకుందాం
### -తుంగభద్ర గేట్ల ప్రారంభం చరిత్రలో నిలవాలి

పంచాయితీలు కాదు...పరిష్కారాలు ముఖ్యం
మూడు రాష్ట్రాల పరిధిలో సమస్యలకు పరిష్కారం చూపాలి
కేంద్రమంత్రి పాటిల్ దీనిని అవకాశంగా తీసుకోవాలి
తుంగభద్రలో 15 టిఎంసిలకు 5 టిఎంసిలే అందుతున్నాయి
మునీరాబాద్ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి





**బళ్లారి,జూన్ 25 :** తుంగభద్ర నది ఒడ్డున.. బళ్లారి వేదికగా జరిగిన ఈ సమావేశం అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదానికి శాశ్వత పరిష్కారం చూపిస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. తుంగభద్ర ప్రాజెక్టుకు ఏర్పాటు చేసిన 33 నూతన గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు.'తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ ముహూర్తం చరిత్రలో నిలిచిపోతుంది. 3 తరాల సమస్యలను 33 గేట్ల పునరుద్ధరణ పరిష్కరించబోతోంది. బళ్లారి, కర్నూలు, అనంతపురం, పాలమూరు సమస్యలు తీరుస్తుంది. తక్కువ మాట్లాడటం. అత్యంత వేగంగా పనిచేయడం సీఆర్ పాటిల్ ప్రత్యేకత. అలాంటి వ్యక్తి.. కేంద్ర జల్‌శక్తిశాఖ మంత్రిగా మిగతా2లో...

## సర్ ప్రక్రియపై రాజకీయాలు తగవు

- ఇది రాజ్యాంగబద్ధ ప్రక్రియ మాత్రమే
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టీకరణ



**హైదరాబాద్,జూన్ 25 :** రాజ్యాంగబద్ధమైన సర్ పక్రియను రాజకీయం చేయొద్దని మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. 'సర్ పక్రియ ఒక చట్టబద్ధమైన, రాజ్యాంగబద్ధమైన పక్రియ మాత్రమేనని, మిగతా2లో...

## ఎస్టీ రిజర్వేషన్లు ఇందిరమ్మ పుణ్యం

- అభివృద్ధిని ఓర్వేలకపోతున్న బావాబామ్మర్దులు
- ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్రను ప్రారంభించిన టీపీసీసీ చీఫ్



**హైదరాబాద్,జూన్ 25 :** ఇందిరా గాంధీ.. ఎస్టీ రిజర్వేషన్ ఇవ్వకపోయి ఉంటే నేడు లంబాడీ లు, ఎరుకల, యానాదిలు ఈ స్థాయిలో ఉండేవాళ్లు కాదని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. లంబాడీల బాగు కోసం పనిచేసే ప్రభుత్వం తమది అని స్పష్టం మిగతా2లో...

## వెనిజులాలో
# భూ ప్రళయం

వెనిజులాను వణికించిన వరుస భూకంపాలు
39 సెకన్ల వ్యవధిలోనే రెండు భారీ భూప్రకంపనలు
నేలమట్టం అయిన భారీ భవనాలు..ఇళ్లు, భవన సముదాయాలు
ప్రాథమిక సమచారం మేరకు 32 మంది మృతి
దాదాపు శతాబ్దకాలం తరవాత అతిపెద్ద భూకంపంగా నమోదు
అత్యవసర పరిస్థితి ప్రకటించిన అధ్యక్షురాలు రోడ్రిగేజ్



**కారకాస్,జూన్ 25 :** వెనిజువెలాలో కేవలం నిమిషం తేడాలో రెండుసార్లు భారీ భూకంపం వణికించింది. బుధవారం స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం ఆరు గంటల సమయంలో వెనిజువెలాలో రెండుసార్లు భూమి కంపించింది. తొలుత రిక్టర్ స్కేల్‌పై తీవ్రత 7.2 కాగా, ఆ తర్వాత 7.5 తీవ్రతతో భూ ప్రకంపనలు నమోదు అయ్యాయి. ఆ భూకంపాల ధాటికి భారీ బిల్డింగ్‌లు నేలమట్టం అయ్యాయి. లా గౌరియా ప్రాంతం తీవ్రంగా ప్రభావానినికి గురైంది. అయితే ఆ భూకంపాల వల్ల 32 మంది మృతిచెందగా, 700 మంది గాయపడినట్లు ఆ దేశ తాత్కాలిక అధ్యక్షురాలు రోడ్రిగేజ్ తెలిపారు. డజన్ల సంఖ్యలో బిల్డింగ్‌లు కూలాయని, వీలైనంత వరకు అందర్నీ రక్షిస్తున్నామని, రెస్క్యూ ఆపరేషన్ చేపట్టామని, లా గౌరియా మిగతా2లో...



## బీసీ గురుకుల విద్యాసంస్థల
# బలోపేతం

ఐఐఐటీలు, ఎన్ఐటీలలో విద్యార్థులకు ట్యాప్‌టాప్‌లు
విద్యార్థి మరణిస్తే కుటుంబానికి రూ.2 లక్షల ఎక్స్‌గ్రేషియా
మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

**హైదరాబాద్,జూన్ 25 :** బీసీ గురుకుల విద్యాసంస్థల బలోపేతం, విద్యార్థుల సంక్షేమం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సమావేశంలో గురుకుల విద్యాసంస్థలకు సంబంధించిన పలు ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల

మిగతా2లో...




## గతాన్ని మరచి పోండి.. అలాంటి పొరపాట్లు జరగవు

ఇకముందు మిమ్ములను బాగా చూసుకుంటా...
వచ్చేది కెసిఆర్ ప్రభుత్వమే అంటూ..కార్యకర్తలకు కెటిఆర్ భరోసా

**వికారాబాద్,జూన్ 25 :** వచ్చే ఐదేళ్లు మన ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్యకర్తల బాగోగులు, ప్రజల సంక్షేమం రెండింటిని బ్యాలెన్స్‌గా నడిపించే బాధ్యత నాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భరోసానిచ్చారు. 2028లో మీ అందరి దయతో కేసీఆర్ ముఖ్యమంత్రి అయితరు.. అయిన తర్వాత నేను బాధ్యత తీసుకుంటా.. అన్నారు. మీకు రావాల్సిన పదవులు.. జరుగాల్సిన లాభం. మీకు కోరుకునే గౌరవం వచ్చే విధంగా చేసే బాధ్యత నాది. గతం మరిచిపోండి.. చిన్నచిన్నపొరపాట్లు జరిగి ఉండొచ్చు. ఇక్కడ ఉద్యమంలో పనిచేసిన బిడ్డలు కూడా ఉన్నారు. వాళ్లకు కూడా అయ్యో మాకు జరుగాల్సిన న్యాయం జరుగలేదనే భావన ఉండొచ్చు. నేను వారందని మిగతా2లో...

## ప్రజాప్రభుత్వంలో రైతుభరోసాకు పెద్దపీట

రెండేళ్లలో లక్ష కోట్లు రైతాంగానికి అందజేశాం
ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. అప్పులు చేసి ఇస్తున్నాం
పదివేల కోట్లు నష్టం వచ్చినా పంటలు కొనుగోలు చేశాం
సిఎం సభావేదికను పరిశీలించిన మంత్రి తుమ్మల


2లో

## పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా ఇళ్లు

● క్యూర్ పరిధిలో పది అంతస్తుల్లో ఇందిరమ్మ ఇండ్లు ● జూన్ 28లోగా లొకేషన్ల ఖరారు ● జూలై మొదటి వారంలో బ్రోచర్ విడుదల ● మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్,జూన్ 25 :** పేదల సొంతింటి కలను సాకారం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆ కల నెరవేర్చే క్రమంలో వారి జీవనోపాధికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారు ప్రస్తుతం నివసిస్తున్న ప్రాంతాలకు అత్యంత సమీపంలోనే క్యూర్ పరిధిలో పది అంతస్తుల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడుతున్నామని రాష్ట్ర రెవెన్యూ,

మిగతా2లో...

# వెనిజులాలో భూ ప్రళయం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో పరిస్థితి భయానకంగా ఉందని అధ్యక్షురాలు రోడ్రిగేజ్ తెలిపారు. దేశ రాజధాని కారకాస్‌కు పశ్చిమ దిశలో 168 కిలోమీటర్ల దూరంలో ఉన్న కరీబియన్ తీరంలోని మోరన్ ప్రాంతంలో భూకంప కేంద్రం ఉన్నట్లు అమెరికా జియోలాజికల్ సర్వే ప్రకటించింది. సుమారు 22 కిలోమీటర్ల లోతులో భూమి కంపించినట్లు పేర్కొన్నారు. దాదాపు శతాబ్ద కాలం తర్వాత వెనిజువెలాలో భారీ భూకంపం సంభవించింది.మృతుల సంఖ్య లక్ష వరకు చేరుకునే అవకాశాలు ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే పేర్కొన్నది. వెనెజువెలాను బుధవారం నాడు వరుస భూకంపాలు 39 సెకన్ల వ్యవధిలోనే రెండు భారీ భూకంపాలు సంభవించి తీవ్ర విధ్వంసాన్ని సృష్టించాయి. కరేబియన్ తీరంలోని మోరోన్ పట్టణానికి పశ్చిమాన 21 కిలోమీటర్ల దూరంలో 7.2 తీవ్రతతో మొదటి భూకంపం వచ్చింది. అదే పట్టణానికి సుమారు 45 కిలోమీటర్ల దూరంలో క్షణాల వ్యవధిలోనే 7.5 తీవ్రతతో మరో భూకంపం సంభవించింది. ఈ ఘటనలో 10 వేల నుంచి లక్ష మంది వరకూ ప్రాణాలు కోల్పోయి ఉండొచ్చని యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే అంచనా వేసింది. అలాగే వేల మంది ప్రజలు గాయపడి ఉండొచ్చని తెలిపింది. భూకంపాలతో అనేక భవనాలు నేలమట్టం కాగా, ప్రజలు భయంతో పరుగులు తీస్తున్న అనేక వీడియోలు నెట్టింట హల్‌చల్ చేస్తున్నాయి.

మొదటి భూకంపం వచ్చినప్పుడు ఒక్కసారిగా పెద్దపెద్ద భవనాలు కూలిపోవడం ప్రారంభమయ్యాయి. అనేక చిన్నచిన్న ఇళ్లు నేలమట్టం అయ్యాయి. ఏం జరుగుతుందో గ్రహించి, ప్రాణరక్షణ కోసం ప్రజలు పరిగెత్తే లోపే అంతకంటే ఎక్కువ తీవ్రతతో రెండో భూకంపం వచ్చింది. దీంతో భారీ విధ్వంసం జరిగింది. కొన్ని భారీ భవనాలు కూలిపోగా, మరికొన్ని బిల్డింగులు ఊగిపోయాయి. కొన్ని ఇళ్ల పైకప్పులు కూలిపోగా, శిథిలాల కింద అనేక మంది చిక్కుకుపోయారు. దీంతో తమ ప్రాణాలను, కుటుంబ సభ్యులను కాపాడు కునేందుకు స్థానికులు తీవ్ర ప్రయత్నాలు చేశారు.

# రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు బీమా భరోసా

(మొదటి పేజీ తరువాయి)

ఇస్తుందని చెప్పారు. ఉద్యోగుల భద్రత యజమానిగా ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.తనను కొందరు గుంపుమేస్త్రీ అని అవహేళన చేస్తుంటారని అన్నారు. 'అవును.. నేను... గుంపుమేస్త్రీనే...' అని చెప్పారు. ఉద్యోగుల గుంపంతా తనదేననీ, ఈ గుంపే తన బలం, ప్రతిష్ఠ అని వివరించారు. ఈ గుంపే పేదలకు, ప్రభుత్వానికి మధ్య వారధులని అన్నారు. హోదా, పదవి మారినా తాను ఎప్పటికీ రేవంతన్నగానే ఉంటానని చెప్పారు. పదవులు శాశ్వతం కాదనీ, ఈ అన్నదమ్ముల అనుబంధమే శాశ్వతంగా ఉంటుందని అన్నారు. అందరం కలిసి తెలంగాణను దేశంలోనే నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుదామని కోరారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను కేసీఆర్ పదేండ్లలో రూ. 8.11 లక్షల కోట్ల అప్పులు చేసి దివాళా తీయించారని విమర్శించారు. పదేండ్లలో వందేండ్ల విధ్వంసం సృష్టించారని అన్నారు. కాంగ్రెస్ రాకముందు మొదటి తారీఖున జీతాలు ఇచ్చే పరిస్థితి ఉండేదాఅని ప్రశ్నించారు. ఎన్ని అవాంతరాలు ఎదురైనా మొదటి తారీఖున ఉద్యోగులకు జీతాలు అందిస్తున్నామని చెప్పారు. చెప్పిన మాట ప్రకారం విడతల వారీగా రిటైర్మెంట్ బెనిఫిట్స్‌కు సంబంధించిన నిధులను విడుదల చేస్తున్నామని వివరించారు. ఇంకా సమస్యలుంటే తమ దృష్టికి తేవాలనీ, చర్చించుకుని పరిష్కరించుకుందామని చెప్పారు. సంక్షేమ పథకాల అమల్లో ఉద్యోగుల కృషి ఉందన్నారు.రోజుకు ఒక గంట అదనంగా పనిచేసి రాష్ట్ర ఆదాయం పెంచితే ఉద్యోగుల అవసరాలను తీర్చడానికి వాటిని ఉపయోగిస్తామని వ్యాఖ్యానించారు. ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే అది ఉద్యోగుల చేతుల్లోనే ఉందని చెప్పారు. మూసీ ప్రక్షాళన, మెట్రో రైల్ విస్తరణ వంటి అభివృద్ధి పనులను చేయాలని అడ్డుకుంటామంటే కుదరదని ప్రతిపక్షలను హెచ్చరించారు. కేసీఆర్ కుటుంబాన్ని చింతమడకకే పరిమితం చేస్తామన్నారు.ఈ ప్రభుత్వానికి ఉద్యోగులే బ్రాండ్ అంబాసిడర్లని కితాబిచ్చారు. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వివేక్ వెంకటస్వామి, అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మన్ కుమార్, ప్రభుత్వ సలహాదారుడు హర్కర వేణుగోపాల్, సీఎస్ కే.రామకృష్ణారావు, జీఏడీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బీఎమ్‌డీ ఎక్కా, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కార్యదర్శులు సిక్తా పట్నాయక్, గౌరవ్ ఉప్పల్, డీజీపీ సీవీ ఆనంద్‌తో పాటు పలు బ్యాంకులకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.**దేశ చరిత్రలోనే తొలిసారి : భట్టి** ప్రభుత్వ ఉద్యోగులకు తమ 'ప్రజా ప్రభుత్వం' బంపర్ ఆఫర్ ప్రకటించిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఒక్క రూపాయి భారం లేకుండా రూ. 1.25 కోట్ల ఉచిత ప్రమాద బీమా, విమాన ప్రమాదమైతే రూ.రెండు కోట్ల నుంచి రూ.మూడు కోట్ల వరకు రక్షణ ఉంటుందని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులకే కాకుండా కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్, తాత్కాలిక సిబ్బందికీ ఈ బీమా వర్తిస్తుందని వివరించారు. ఇలాంటి పథకాన్ని దేశచరిత్రలోనే తొలిసారిగా ప్రవేశపెట్టామని చెప్పారు. ఉద్యోగుల కుటుంబాల్లో భద్రత, భరోసా కల్పించేందుకే ఇలాంటి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని అన్నారు. ఈ పథకం కింద 18 నుంచి 60 ఏండ్ల వయస్సు గల ఉద్యోగులకు రూ. 10 లక్షల జీవిత బీమా రక్షణ ఉంటుందన్నారు. ప్రమాదవశాత్తూ శాశ్వత సంపూర్ణ వైకల్యం లేదా పాక్షిక వైకల్యం సంభవించినా ఉద్యోగులకు ఆర్థిక భరోసా లభిస్తుందన్నారు. వారికి త్వరలోనే నగదు రహిత వైద్యం అందిస్తామనీ, ఆరోగ్య కార్డులను అందజేస్తామన్నారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఎకానమీ, 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు ఉద్యోగులు, బ్యాంకర్లు, ప్రభుత్వం సమష్టిగా, చేయి చేయి కలిపి ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.**ప్రభుత్వానికి కృతజ్ఞతలు :** ఉద్యోగ జేఏసీ ఉచిత ప్రమాద బీమాను అమలు చేస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ ఉద్యోగ జేఏసీ చైర్మెన్ మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు కృతజ్ఞతలు చెప్పారు. ఇదే స్ఫూర్తితో ఉద్యోగులకు సంబంధించిన సీపీఎస్ రద్, పీఆర్సీ, డీఏ బకాయిలు, పెండింగ్ బిల్లుల సమస్యలను కూడా పరిష్కరించాలని కోరారు. తెలంగాణను దేశంలోనే నెంబర్‌వన్‌గా నిలబెట్టేందుకు ఉద్యోగులు పనిచేస్తారని అన్నారు.

# జల వివాదాలను పరిష్కరించుకుందాం

(మొదటి పేజీ తరువాయి)

ఉండటంతో ఏపీ, తెలంగాణ, కర్ణాటకలో సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరుకుతు ందని సంపూర్ణంగా విశ్వసిస్తున్నానని అన్నారు. నీటి సమస్యలు పరిష్కరించకపోవడంతో నీరంతా సముద్రంలో కలుస్తున్నాయి. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్‌లో పాలమూరుకు కేటాయించిన 15 టీఎంసీలలో కేవలం 5 టీఎంసీలు మాత్రమే వాడుకోగలుగు తున్నాం. దాదాపు 10 టీఎంసీల నీరు మా వరకూ రావట్లేదు. రాజోలిబండ సమస్యను సీఆర్ పాటిల్, చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తుంగభద్ర గేట్ల పునరుద్ధరణ పనులు చరిత్రలో నిలుస్తాయని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. పాలమూరు వలసల గురించి తనకు అవగాహన ఉందని తెలిపారు. మూడు రాష్ట్రాల కరువు జిల్లాలకు ఇది పరిష్కారం చూపబోతోందని పేర్కొన్నారు. గురువారం తుంగభద్ర డ్యాం కొత్త స్పిల్ వే గేట్లు ప్రారంభించాక, కర్ణాటక కొప్పల్ జిల్లా మునీరాబాద్ బహిరంగ సభలో సీఎంలు రేవంత్‌రెడ్డి, చంద్రబాబు, డీకే శివకుమార్ పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. కర్నూలు, అనంతపురం రైతుల సమస్యలు తనకు తెలుసు అని చెప్పుకొచ్చారు. మూడు రాష్ట్రాల మధ్య నీటి సమస్య పరిష్కారానికి అడుగులు పడుతున్నాయని తెలిపారు. నీటి సమస్యలు పరిష్కరించుకోకపోవడంతో నీరు సముద్రం పాలవుతో ందని చెప్పారు. మూడు రాష్ట్రాల మధ్య నీటి చర్చలు ఓ కొలిక్కి వచ్చాయని అన్నారు. తుంగభద్ర నుంచి 10 టీఎంసీల నీరు తమకు రావడం లేదని చెప్పారు. ద రైతులకు న్యాయం జరగాలని తాము ఆశిస్తున్నామని అన్నారు.

# బీసీ గురుకుల విద్యాసంస్థల బలోపేతం

(మొదటి పేజీ తరువాయి)

విద్యాసంస్థల పేరును మార్చేందుకు ఆమోదం తెలిపారు. మహాత్మా జ్యోతిరావు గురుకుల పాఠశాలలు ఇక నుండి తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ మహాత్మా జ్యోతిరావు పూలే విద్యా సంస్థల సొసైటీగా మార్పు చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే ఐఐటీలు, ఎన్ఐటీల వంటి జాతీయ స్థాయి విద్యాసంస్థల్లో ప్రవేశం పొందిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందించాలని నిర్ణయించారు. ఉన్నత విద్యలో ప్రతిభ కనబరిచే విద్యార్థులను ప్రోత్సహించడమే దీని ఉద్దేశమని మంత్రి తెలిపారు. ఎంజేపీ వ్యవసాయ కళాశాలల్లో ఎంజేపీ విద్యార్థులకే ప్రవేశాలు కల్పించడంతో పాటు విద్యార్థుల సంక్షేమానికి సంబంధించిన పలు సంస్కరణలకు సమావేశం ఆమోదం తెలిపింది. విద్యార్థి మరణించిన సందర్భంలో కుటుంబానికి రూ. 2 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని నిర్ణయించారు. ప్రిన్సిపాల్ నియామకాలలో ప్రస్తుతం అమలులో ఉన్న 70 శాతం ప్రమోషన్లు, 30 శాతం ప్రత్యక్ష నియామకాల విధానాన్ని కొనసాగించాలని సమావేశం నిర్ణయించింది. అలాగే రిటైర్డ్ ప్రిన్సిపాళ్లను అకడమిక్ కన్సల్టెంట్లుగా వినియోగించే అంశంపై కమిటీ ఏర్పాటు చేయనున్నారు. పాఠశాలలు, కళాశాలల బ్జడెట్ పరిమితులకు ఆమోదం తెలిపిన సమావేశం, గురుకుల పాఠశాలలకు డెస్క్‌టాప్ కంప్యూటర్ల కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జూనియర్ కళాశాలలకు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ సరఫరాకు కూడా ఆమోదం లభించింది. రాష్ట్రంలో 12 సైనిక్ స్కూళ్ల ఏర్పాటుపై పూర్తి నివేదిక సమర్పించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. బీసీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పోటీ పరీక్షల్లో మరిన్ని విజయాలు సాధించేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గురుకుల విద్యాసంస్థలను మరింత బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.పాఠశాలలు, జూనియర్ కళాశా లలు, డిగ్రీ కళాశాలలు, ప్రాంతీయ సమన్వయ కార్యాలయాల వివి ధ విభాగాలకు బ్జడెట్ పరిమితులను బోర్డు ఆమోదించింది. సందర్భంగా మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారు మాట్లాడుతూ, బీసీ విద్యార్థులకు అత్యుత్తమ విద్యా అవకాశాలు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. విద్యా ప్రమాణాల పెంపు, పోటీ పరీక్షల్లో విజయాలు, జాతీయ స్థాయి విద్యాసంస్థల్లో అధిక ప్రవేశాలు సాధించేందుకు ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు.

# ప్రజాప్రభుత్వంలో రైతుభరోసాకు పెద్దపీట

**ఖమ్మం,జూన్ 25 :** ప్రజాప్రభుత్వంలో అత్యంత ప్రాధాన్యం కలిగిన కార్యక్రమం రైతు భరోసా అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. జులై నెలలోనే రైతులకు రైతుభరోసా ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. రెండేళ్లలో లక్ష కోట్లు రైతాంగానికి అందజేశామని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన ప్రతి పంటను కొనుగోలు చేశామని అన్నారు. ఏడాదికి పది వేల కోట్లు నష్టం వచ్చినప్పటికీ కొనుగోలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని రైతులందరికీ కలిపి రైతు భరోసా కింద రూ. 9 వేల కోట్లను ముఖ్యమంత్రి విడుదల చేయనున్నారన్నారు. ఈ సభకు రైతు ఆశీర్వాద సభగా రైతులే నామకరణం చేశారని తెలిపారు. ఖమ్మం జిల్లాలోని చింతకాని మండలం మత్కేపల్లి క్రాస్ రోడ్డులో ఈనెల 30న జరిగే సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభా స్థలాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం కష్టంలో ఉందని, నిధుల కొరత ఉందని అయినా రైతాంగానికి అండగా ఉండాలని అప్పుచేసి మరీ రైతుభరోసా ఇస్తున్నామని చెప్పారు. ఈనెల 28న రైతు ఎగ్జిబిషన్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. 28, 29 రెండు రోజుల పాటు వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు సభా ప్రాంగణంలో అందుబాటులో ఉంటారన్నారు. 30న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ జరుగుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. భారత దేశంలో అత్యధికంగా పంటలు పండించిన రాష్ట్రం తెలంగాణ అని మంత్రి అన్నారు. వ్యవసాయ రంగంలో పంటమార్పిడి విధానంలో ఆయిల్ ఫాం సాగును ప్రోత్సహిస్తు న్నామన్నారు. భవిష్యత్తులో పది వేల ఎకరాలను రైతులు సాగు చేసే విధంగా సహకారం అందజేస్తు న్నామని చెప్పారు. దేశంలో తెలంగాణలోనే అత్యధిక ఆయిల్ ఫాం సాగు జరుగుతోందన్నారు. పామాయిల్ ఫ్యాక్టరీల నిర్మాణం శరవేగంగా జరుగుతోందని తెలిపారు. ఏడు రకాల వరి అందుబాటులో ఉందని రైతాంగానికి తుమ్మల తెలియజేశారు. వాతావరణ పరిస్థితులను బట్టి రైతులు పంటల సాగుపై దృష్టి సారించాలన్నారు. బ్లాక్ మార్కెట్‌లో యూరియా ఉంచుతున్నారని... నిల్వ చేసి అధిక ధరలకు అమ్మేందుకు చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులు ఎవరూ కూడా భయపడవద్దని.. అందరికీ యూరియా అందిస్తామని స్పష్టం చేశారు. యూరియా కోసం ప్రత్యేక యాప్‌ను తీసుకొచ్చామని.. అందులో అన్ని వివరాలు ఉన్నాయన్నారు. యూరియా కోసం తెచ్చిన యాప్ దేశానికే ఆదర్శమని ప్రధాని మోదీ కూడా ప్రశంసించే పరిస్థితి ఉందన్నారు. రైతాంగం పాడి పంటపై దృష్టి సారించాలని మంత్రి సూచించారు. అత్యధికంగా పురుగుల మందులు వాడుతున్నారని ఇక్కడి పంటలను విదేశాలు రిజెక్ట్ చేస్తున్నాయన్నారు.

# సర్ ప్రక్రియపై రాజకీయాలు తగవు

(మొదటి పేజీ తరువాయి)

దీనిని ఏ ఒక్కరూ రాజకీయ కోణంలో చూడకూడదన్నారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 'సర్ అనేది కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల ప్రకారం దేశవ్యాప్తంగా జరిగే ఒక నిరంతర పక్రియ అని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడం, అదే సమయంలో నకిలీ లేదా అక్రమ ఓట్లను తొలగించి ఓటర్ల జాబితాను పారదర్శకంగా మార్చడమే దీని ప్రధాన ఉద్దేశమని వివరించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ పర్యవేక్షణలో, క్షేత్రస్థాయిలో బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికీ తిరిగి ఈ సవరణలు చేపడుతున్నారని ఆయన తెలిపారు. ఓటర్ల జాబితా సవరణ అనేది ప్రజాస్వామ్యంలో చట్టబద్ధమైన పక్రియ అని, దీనిపై కొన్ని రాజకీయ పక్షాలు స్వార్థ ప్రయోజనాల కోసం దుష్ప్రచారం చేయడం సరైన పద్ధతి కాదని కిషన్‌రెడ్డి హితవు పలికారు. కొన్ని రాజకీయ పార్టీలు ఈ పక్రియపై కావాలనే అపోహలు సృష్టిస్తూ, ప్రజలను, అధికారులను గందరగోళానికి గురిచేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. గతంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇటువంటి సవరణలు జరిగాయని గుర్తుచేసిన కేంద్రమంత్రి, ఇప్పుడు దీనికి రాజకీయ రంగు పులమడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులూ లేని పారదర్శకత కోసం ప్రజలు కూడా ఈ 'ఛాఎఖీ' పక్రియలో భాగస్వాములు కావాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు.

# ఎస్టీ రిజర్వేషన్లు ఇందిరమ్మ పుణ్యం

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. ఇందిరాగాంధీ గుడిసెలు లేని గ్రామాలు కావాలని అనుకున్నారని.. ఆ దిశగానే తాము ముందుకు వెళ్తున్నామని చెప్పారు. తెలంగాణ కాంగ్రెస్ గిరిజన నేతలు చేపట్టిన ఇందిరమ్మ ఆశీర్వాద బస్సు యాత్రను టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేటీఆర్, హరీశ్‌రావు శకం గతమని.. అధికారం పోయిందన్న అక్కసుతో వారిద్దరూ అడ్డగోలుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి.. బావాబామ్మర్దులకు నచ్చడం లేదని మహేష్ విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో 100 సీట్లు తగ్గకుండా మళ్లీ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. 1 లక్ష 78 వేల కోట్ల రూపాయల విదేశీ పెట్టుబడులు తీసుకొచ్చామని తెలిపారు. ఫ్యూచర్ సిటీని మొదలు పెట్టి 5 లక్షల 78 వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని చెప్పారు. బస్సు యాత్ర ముగింపు కార్యక్రమానికి ప్రియాంక గాంధీని తీసుకువచ్చే ప్రయత్నం చేస్తామని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ లంబాడ ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరయ్యారు.

# గతాన్ని మరచి పోండి..అలాంటి పొరపాట్లు జరగవు

(మొదటి పేజీ తరువాయి)

ప్రార్థిస్తున్నానని అన్నారు. చేవెళ్ల నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం, ఎస్ఐఆర్ శిక్షణా కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడుతూ.. గతంలో లాగా చిన్నచిన్న పొరపాట్లు జరుగకుండా చూసుకుంటమని నేను మీకు మాటిస్తున్నానన్నారు. వాస్తవానికి మొత్తం ప్రభుత్వం మీద దృష్టి పెట్టినం.. పార్టీ మీద ఎక్కువ దృష్టి పెట్టలేదు. కొత్త రాష్ట్రం, కొత్త సంసారం కాబట్టి పునాది గట్టిగా పడాలి అని.. మన రాష్ట్రం నవ్వే వాళ్ళ ముందు జారిపడొద్దని.. మీకు పరిపాలన చేతనైతదా అన్నోళ్లను నోళ్లు మూయించాలే.. మంచిగా నడిపించాలని ఆలోచన చేసాం తప్ప వేరే ఆలోచన చేయలేదని అన్నారు. ఒక సైనికుడు శాంతి సమయంలో ఎంత చెమట చిందిస్తే, యుద్ధంలో అంత తక్కువ రక్తం కారుతుంది. మీ ఈ టైంలో పార్టీని బందబస్తుగా నిర్మాణం చేసుకుంటే రేపు ఎన్నికలు వచ్చినంక ఆగమాగమయ్యే బాధ తప్పుతది.. మీకు ఐడీ కార్డు వస్తది.. ఆ ఐడీ కార్డు రేపు మన ప్రభుత్వం వచ్చినంక జేబులో పెట్టుకొని పోతే ఆ ఆఫీసర్ అయినా పోలీసోడు అయినా కేసీఆర్ మనిషి వచ్చిండు పని చేయాలని మీకు గౌరవమిచ్చి పనిచేసే పరిస్థితి ఉంటది. మంచి ఐడీ కార్డు తయారుచేసి ప్రతీ కార్యకర్తకు ఇస్తం. మిమ్మల్ని రాబోయే 5 సంవత్సరాలు మాత్రం గతంలో జరిగిన పొరపాట్లు మళ్లీ జరుగకుండా ఉద్యమ కారులను కానీ, కార్యకర్తలను కానీ కడుపులో పెట్టుకొని చూసుకునే బాధ్యత తీసుకుంటానన్నారు. ప్రభుత్వం లేదు.. పవర్ లేదు కానీ గర్వంగా ఎక్కడనిపిస్తుందంటే ఎమ్మెల్యే పోయినా.. ఎంపీ పోయినా.. అధికారం పోయినా ఇంతమంది సోదరులు ఇక్కడికొచ్చి మీరు చేస్తున్న ప్రకటన మామూలు ప్రకటన కాదు.. ఇది కాంగ్రెస్, బీజేపీ పార్టీ గుండెల్లో రైళ్లను ఉరికించే గొప్ప దృశ్యం ఇక్కడ కనిపిస్తుందని చేవెళ్ల సమావేశాన్ని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మీ అందరికీ తెలుసు మనకు అధికారం పోయి రెండున్నరేళ్లయింది. ఎన్నికల ముందేమో నేను గుంపు మేస్త్రీని. రియల్ ఎస్టేట్ అంటేనే రేవంత్ రెడ్డి.. రేవంత్ రెడ్డి అంటేనే రియల్ ఎస్టేట్ అని ఫోజులు కొట్టిండు. ఇవాళ రియల్ ఎస్టేట్‌ను ఏం చేసిండు మరి.. బొంద పెట్టిండు.. వంద ఫీట్ల అడుగులో పాతిపెట్టే పని చేసిండని మండిపడ్డారు.మన ప్రభుత్వం, పెద్దలు కేసీఆర్ ఉన్నప్పుడు షాబాద్‌లో చందన్ వెల్లిలోకానీ, సీతారాంపూర్‌లో కానీ ఎకరం 30 లక్షలుండేది. కానీ అక్కడ ఇండస్ట్రియల్ పారిశ్రామిక పార్క్ తీసుకొచ్చిన తర్వాత అక్కడ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కంపెనీలు ఒక మైక్రోసాఫ్ట్, అమెజాన్ వెల్స్‌ఫన్ ఇతర కంపెనీలు తీసుకొచ్చిన తర్వాత నేడు ఎకరం 3 కోట్లకు తక్కువ షాబాద్‌లో లేని పరిస్థితి ఉంది. అదే రేవంత్ రెడ్డి వచ్చిన తర్వాత లక్షల మంది రియల్ ఎస్టేట్ మీద ఆధారపడి పనిచేసుకునే తమ్ముళ్లు, చెలెళ్లందరూ ఇవాళ దివాళా తీసే పరిస్థితి వచ్చిందన్నారు. వాస్తవేంటంటే ఎన్నికలకు ముందు ఎకరం కోటి రూపాయలు పలికింది కూడా ఇవాళ కనీసం రూ. 50 లక్షలు, రూ. 60 లక్షలకు కూడా కొనేందుకు ఎవరూ సిద్ధంగా లేరన్నారు. దారుణమైన పరిస్థితి ఉంది. ఎందుకీ పరిస్థితి ఉందనేది మనం ఆలోచన చేసుకోవాల్సి ఉందని కేటీఆర్ గుర్తు చేశారు.

# పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి)

హౌసింగ్, సమాచార / పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా పేదల ఉపాధి, పిల్లల చదువు, కుటుంబ జీవన వ్యవస్థ దెబ్బతినకుండా నియోజకవర్గాన్ని యూనిట్ గా తీసుకొని వారు నివశిస్తున్న ప్రాంతాలలోనే వారికి గౌరవప్రదమైన నివాసం కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలోని తన కార్యలయంలో క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఆర్‌డీఓ, తహసీల్దార్ కార్యాలయాల శాశ్వత భవనాల నిర్మాణం, భద్రాచలం దేవస్థానం అభివృద్ధి అంశాలపై అధికారులతో మంత్రి సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఈ ఏడాది క్యూర్ పరిధిలో లక్ష ఇండ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామని, ప్రయోగాత్మకంగా తొలి విడతలో ప్రతి నియోజకవర్గానికి 500 చొప్పున ఇళ్లు నిర్మించనున్నట్లు తెలిపారు. క్యూర్ పరిధిలోని 26 నియోజకవర్గాల్లో ఇప్పటికే దాదాపు 20 వరకు స్థలాలను గుర్తించామని, మిగిలిన ప్రాంతాల గుర్తింపు పక్రియను వేగవంతం చేసి ఈ నెల 28వ తేదీ లోగా అన్ని లొకేషన్లను ఖరారు చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రతి స్థలానికి సంబంధించిన ప్రణాళికలు, డిజైన్లు, నిర్మాణ నమూనాలను కూడా జూన్ 28లోగా సిద్ధం చేయాలని, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన విధివిధానాలు, అర్హతలు, దరఖాస్తు పక్రియ వివరాలతో కూడిన బ్రోచర్‌ను జూలై మొదటి వారంలో విడుదల చేస్తామని వెల్లడించారు. క్యూర్ పరిధిలో అత్యంత ముఖ్యమైన్ ప్రాంతాలల్లో కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూముల్లో ఇండ్ల నిర్మాణాలను చేపడుతున్నామని ఈ స్థలాల్లో అన్ డివైడెడ్ షేర్ క్రింద మహిళలకు వాటా కల్పిస్తూ ఆ భాగాన్ని మహిళల రిజిస్ట్రేషన్ చేస్తామని మరోమారు స్పష్టం చేశారు. రాష్ట్రంలో హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఒకే మోడల్ లో ఆర్.డి.ఓ., తహశీల్దార్ కార్యాలయాలకు శాశ్వత భవనాలను నిర్మిస్తున్నామని తెలిపారు.

ఆయా జిల్లాల కలెక్టర్లతో సమన్వయం చేసుకొని వీలైనంత త్వరితగతిన పనులు ప్రారంభించేలా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు.

అలాగే, ఆర్.డి.ఓ. తహశీల్దార్ కార్యాలయాల భవనాల మరమ్మతులకు సంబంధించి హౌసింగ్ ఏ.ఈ. లు భవనాలను విజిట్ చేసి ప్రతిపధనలు పంపించాలని సూచించారు.

## గంగాపురి 4వ వార్డులో తాగునీటి ట్యాంకు శుభ్రపరిచిన మున్సిపల్ సిబ్బంది



**మంథని నియోజక వర్గం, జూన్ 25, ప్రజావాణి:** మంథని మున్సిపాలిటీ పరిధిలోని గంగాపురి నాల్గవ వార్డులో మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న తాగునీటిలో తోక పురుగులు వస్తున్నాయని స్థానిక ప్రజలు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది హెడ్ వాటర్ ట్యాంకును శుభ్రపరిచారు. తాగునీటి నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందేలా చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. సమస్యలు ఉంటే వెంటనే మున్సిపల్ కార్యాలయానికి తెలియజేయాలని ప్రజలకు సూచించారు.

## శాయంపేట మండలం నుండి హైదరాబాద్ ధర్నాకు బయలుదేరిన ఉప సర్పంచ్ లు



**ప్రజావాణి శాయంపేట** మండల ఉప సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరగనున్న హలో ఉప సర్పంచ్ – చలో హైదరాబాద్ మహా ధర్నా కార్యక్రమానికి శాయంపేట మండల ఉపసర్పంచ్‌లు గురువారం తెల్లవారుజామున 5:30 గంటలకు శాయంపేట మండల సెంటర్‌లో అందరూ ఏకమై ఉప సర్పంచ్‌లు అక్కడి నుంచి ఐక్యంగా హైదరాబాద్‌కు పయనమయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉప సర్పంచ్‌లకు గౌరవ వేతనం, ప్రత్యేక అధికారాలు కల్పించడం, ఉప సర్పంచ్ చెక్ పవర్ పై వస్తున్న వార్తలను తక్షణమే ఖండించాలని తదితర ప్రధాన డిమాండ్ల సాధన కోసం ఈ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఉప సర్పంచ్‌ల ఫోరం ప్రతినిధులు తెలిపారు.మా హక్కుల కోసం మేమంతా ఒక్కటయ్యాం. శాయంపేట మండలం నుంచి మేఘంలా కదిలి వస్తున్నాం అని ఉప సర్పంచ్‌లు నినదించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ల ఫోరం జిల్లా గౌరవ అధ్యక్షులు మస్కి కుమారస్వామి మండల ఉప సర్పంచ్ ల ఫోరం కమిటీ సభ్యులు తుడుం రాజు , దాసరి లక్ష్మారెడ్డి, సంఘాల బిక్షపతి, రావుల శ్రీనివాస్, ముస్కు రాజేందర్ రెడ్డి, ఒంటెల లావణ్య కరుణాకర్, గడ్డం రాజు, మాలోత్ భాస్కర్, బానోతు సుమన్, తౌటం చరణ్, దైనం పెల్లి సుమన్, లక్ష్మణరావు, సాయి,తిరుపతి రెడ్డి, ఐలయ్య, శ్రీనివాస్, రాజ్ కుమార్,భాస్కర్, సాదు రజిత శ్రీనివాస్, హేమ నాయక్, చంద్రమౌళి, నరేందర్, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని పరిశీలించిన ఈఆర్ఓ,ఆర్డీవో హరికృష్ణ



**ప్రజావాణి శాయంపేట**మండల కేంద్రంలోని పలు గ్రామాలలో ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో భాగంగా ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారమ్ ఈ ఎఫ్ పంపిణీ ప్రక్రియను ఎన్నికల నమోదు అధికారి ఈఆర్వో, ఆర్డీవో భూపాలపల్లి పి. హరికృష్ణ , సహాయ ఎన్నికల నమోదు అధికారి ,ఏ ఈ ఆర్వో తహసీల్దార్ ఆర్. ప్రవీణ్ కుమార్ తో కలిసి గురువారం శాయంపేట మండలంలోని కొప్పుల, గంగిరేనిగూడెం, వసంతాపూర్, ప్రగతి సింగారం తదితర గ్రామాలలో పరిశీలించారు.ఈ సందర్భంగా వారు బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్వైజర్లతో మాట్లాడుతూ ఎన్యూమరేషన్ ఫారమ్‌ల పంపిణీ సమయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఓటర్లకు ఫారమ్ నింపే విధానాన్ని పూర్తిగా వివరించి, ముఖ్యంగా వృద్ధులు మరియు అవగాహన అవసరమున్న వారికి సహాయం అందించాలని తెలిపారు.ప్రతి బీఎల్ఓ తమ పరిధిలోని ప్రతి ఇంటిని కనీసం మూడు సార్లు సందర్శించి, అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా మిగిలిపోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, గ్రామ పాలన అధికారులు జిపిఓ లు, బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## గరిడేపల్లి మండల కేంద్రంలో గల ఆర్టీసీ బస్టాండ్ ను రక్షించండి

- బస్టాండ్ ను వినియోగంలోకి తెచ్చి ప్రయాణికుల కష్టాలను తీర్చండి.
- పోకల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు
- గరిడేపల్లి మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ ముందు ధర్నా



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 25** రాష్ట్ర ప్రభుత్వం లక్షలాది రూపాయలను ఖర్చు చేసి ప్రతి మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ఉండాలనే లక్ష్యంతో, గరిడేపల్లి మండల కేంద్రంలో కూడా ఆర్టీసీ బస్టాండ్ నిర్మించారని, కానీ ఆర్టీసీ సంస్థ వారు పట్టించుకోక పోవడం వలన అది నేడు శిథిలావస్థకు చేరిందని,వెంటనే దానిని మరమ్మతులు చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుక రావాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు ఆర్టీసీ అధికారులు కోరారు.ఈరోజు గరిడేపల్లి మండల సిపిఐ సమితి ఆధ్వర్యంలో,నిరుపయోగంగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ధర్నా చేసి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గరిడేపల్లి పోలీస్ స్టేషన్ ఎదురుగా బస్సులను ఆపటం వలన ట్రాఫిక్ జామ్ అయి ఆక్సిడెంట్లు జరుగుతున్నాయని, దీని వలన ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని,ప్రజలకు ఉపయోగ పడవల్సిన ఆర్టీసీ బస్టాండ్ ను, పడావు పెట్టి,వేరే చోట్ల బస్సులను నిలపడం వలన ప్రజలకు కూడా చాలా ఇబ్బంది అవుతున్నదని, లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్ ను ఉపయోగం లోకి తీసుక రావాల్సిన బాధ్యత ఆర్టీసీ అధికారులపై లేదా అని ప్రశ్నించారు.ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు మేల్కొని ఆర్టీసీ బస్టాండ్ ను వేరే వాళ్ళు కబ్జా చేయకముందే దానిని ఉపయోగంలోకి తీసుకొచ్చి ప్రయాణికులకు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వాన్ని ఆర్టీసీ ని డిమాండ్ చేశారు.ప్రయాణికులు బయట రోడ్ ప్రక్కన షాప్ ల ముందు,, ఆ రద్దీలో బస్సులు ఎక్కి దిగటం వలన ఎండ వచ్చిన, వాన వచ్చినా ఇబ్బంది పడుతున్నారని,అదే బస్టాండ్ అయితే ఈ రకమైన ఇబ్బంది ఉండదని ఆయన అన్నారు.ఆర్టిసి అధికారులు వెంటనే స్పందించి బస్టాండ్ ను ప్రయాణికులకు అనుకూలంగా తీర్చిదిద్ది, బస్టాండ్లోకి బస్సుల రాకపోకలను కొనసాగించకుంటే మునుముందు సిపిఐ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య, ఏఐటీయూసీ జిల్లా నాయకులు సుధాకర్ రెడ్డి,రైతు సంఘం రాష్ట్ర నాయకులు బిల్లా కనకయ్య, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు, కుందూరు వెంకటరెడ్డి,పోకల ఆంజనేయులు, ప్రతాని సైదులు,పంగ గోవిందు, గోధుమల ఈశ్వర చారి,ముండ్ల కోటయ్య, షేక్ పీర్ సాహెబ్,వేషాల ఆంజనేయులు,ఈదయ్య, నాగాచారి,నందిపాటి కాశయ్య, ఏఐవైఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు పంగా సైదులు, మెండే లింగరాజు తదితరులు పాల్గొన్నారు

## బి ఆర్ ఎస్ నాయకులకు జ్ఞానోదయం అయింది

- చేసింది చెప్పే సమయమొచ్చింది
- కార్యకర్తలే బ్యాక్ బోన్ అనే విషయం గుర్తుకొచ్చింది

**మంథని నియోజకవర్గం జూన్ 25 ప్రజావాణి:**బీఆర్ఎస్ 2023 ఎన్నికలలో గెలవకపోవటానికి ఒక ముఖ్య కారణం, తన పాలనా కాలంలో చేసిన మంచిని ప్రజలకు వివరించి చెప్పకపోవటమని పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ కొన్ని సందర్భాలలో అన్నారు. విమర్శకులు దీనిని స్వీయసమర్ధనగా కొట్టివేయవచ్చుగాక. కాని పరిశీలించి చూసినట్లయితే అందులో నిజమున్నట్లు అర్థమవుతుంది. ఆ నిజమేమిటో మునుముందు పరిశీలిద్దాము. దానినట్లుంచి, ఇపుడు పార్టీ శ్రేణులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించనున్నందున, బీఆర్ఎస్ పాలనలో జరిగిన మంచిని ప్రజలకు వివరించి చెప్పగల విధంగా కార్యకర్తలను సిద్ధం చేయటం ఆ శిక్షణలో భాగం కావాలి. ఏ రాజకీయ పార్టీ అయినా అధికారంలోకి వచ్చింది అంటే అది కార్యకర్తల కృషి ఫలితమే. అలాంటి వెన్నుపూసలను నిర్లక్ష్యం చేస్తే ఫలితాలు ఏ విధంగా ఉంటాయో గత శాసనసభ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులకు తెలిసి వచ్చింది. కార్యకర్తలను విస్మరిస్తే ఫలితాలు తారుమారు అవుతాయని ఆలస్యంగా నాయకులకు జ్ఞానోదయం అయింది. కార్యకర్తల కష్టంతో అధికార పీఠాలను అధిష్టించిన నాయకులు తమ అనుచర గణానికి మాత్రమే పెద్దపీట వేయడంతో కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేసిన సందర్భాలు ఉన్నాయి. కార్యకర్తల అసంతృప్తిని పదవి వ్యామోహంలో పడి పట్టించుకోకపోవడంతో గత ఎన్నికల్లో బొక్క బోర్లా పడ్డారు. తమ ఓటమికి గల కారణాలను సమీక్షించుకుంటే తాము అధికారంతో కళ్ళు మూసుకుపోయి కార్యకర్తలను ఎంత మనోవేదనకు గురి చేశామో అందుకు ఎలాంటి ఫలితం అనుభవిస్తున్నామో ఇప్పుడు గుర్తుకొచ్చింది. మళ్లీ పూర్వ వైభవం రావాలంటే కార్యకర్తలకు మనోధైర్యం కల్పించి అక్కున చేర్చుకోవాలని టిఆర్ఎస్ నాయకులు సమాయత్తమయ్యారు. కార్యకర్తల అవసరాలు ఆర్థిక పరిస్థితులు సాధక బాధల్లో ఆదుకోవాలని అగ్ర నాయకుల నుంచి మండల నాయకుల వరకు ఇప్పుడు తత్వం బోధపడింది. 2014లో ఉద్యమ గాలి వీచి అలవోకగా నెగ్గిన నియోజకవర్గాల్లో ఎందుకు ఓడిపోయామో కారణాలను విశ్లేషిస్తున్నారు. ఇప్పుడు కేటీఆర్ నుండి మండల నాయకుల వరకు తాము గతంలో కార్యకర్తలను పట్టించుకోక తప్పులు చేశామని ఇకపై ఆ తప్పులను సరిదిద్దుకొని పునరావృతం కాకుండా చూసుకుంటామని హామీ ఇస్తున్నారు. ఇదేదో ముందే చేసి ఉంటే ఫలితాలు మరోలా ఉండేవని ఆత్మ విమర్శ చేసుకుంటున్నారు. ఆ చర్చల్లోకి వెళ్లేముందు గతంలోకి చూసి కొన్ని విషయాలు చెప్పుకోవాలి. తెలంగాణ ఉద్యమ మలిదశ సుమారు 1996 నుంచి మొదలుకాగా, 2001లో టీఆర్ఎస్ స్థాపన నుంచి ఉధృత రూపానికి వచ్చింది. 2014 మధ్య వరకు సుదీర్ఘంగా సాగింది. కాని మరొకవైపు నుంచి చూసినపుడు రెండు కొరతలు కన్పించాయి. ఒకటి, జాతీయస్థాయిలో సానుభూతి, సానుకూలత రావలసినంతగా రాలేదు. రెండు, ఉద్యమ కారణాలేమిటో, పరిస్థితులు ఏమిటో సంవత్సరాలు గడుస్తున్నా ఇతర రాష్ట్రాల ప్రజలకు సమాచారాలు చేరలేదు. సగకాలం గడిచినాక ప్రొఫెసర్ జయశంకర్ బృందం ఢిల్లీ వెళ్లి వేర్వేరు పార్టీల నాయకులను కలిసి మద్దతు లేఖలు సంపాదించగలిగింది గాని అది అంతటితో ఆగిపోయింది. అట్లాగే, స్వరాష్ట్రాల కోసం పోరాడిన, పోరాడుతుండిన పార్టీల నాయకులు కొందరు ఎక్కడి నుంచో, హైదరాబాద్ కు వచ్చి మద్దతు తెలియజేశారు. ఇటువంటివి ఉండి కూడా మొత్తం మీద చూసినపుడు, పైన అన్నట్లు, జాతీయస్థాయి మద్దతు కొరవడింది. ఇతర రాష్ట్రాలకు సమాచారాలు స్వల్పంగానే చేరాయి. జాతీయ మీడియా అనేది సహకరించలేదు. అట్లా ఎందుకు జరిగిందో చెప్పుకోవాలి. ముందుగా జాతీయస్థాయి సంగతి చూద్దాం. జాతీయస్థాయి అంటే ప్రధానంగా ఢిల్లీ, అక్కడి నుంచి పనిచేసే ప్రభుత్వం, జాతీయ, ప్రాంతీయ పార్టీలు, అధికార యంత్రాంగం, మేధావివర్గాలు, మీడియా (భారతీయ మీడియా, విదేశీ మీడియా), రాష్ట్ర సాధనా ఉద్యమం సఫలం అయేందుకు ఉద్యమం బలంగా సాగటం ఎంత అవసరమో, ఈ వివిధ వర్గాలను ప్రభావితం చేయటం కూడా అంతే అవసరం. ఎందుకంటే ఈ వర్గాలలో కొన్ని ఒపీనియన్ మేకర్స్ కాగా, కొన్ని డెసిషన్ మేకర్స్. వారిని ఒక పద్ధతి ప్రకారం ప్రభావితం చేసేందుకు ఉద్యమానికి ఏ దశలోనూ ఒక ప్రణాళిక లేకపోయింది. కాని మరొకవైపు నుంచి తెలంగాణ వ్యతిరేక శక్తులు ఒక ప్రణాళిక ప్రకారం ఆ పని చేస్తూపోయాయి. ఆ శక్తులు ముప్పేటగా పనిచేశాయి. అది ఆర్థిక సంస్కరణల వాతావరణం జోరుగా ఉన్న కాలం, సంస్కరణలకు అప్పటి ప్రధాని మన్మోహన్ నాయకత్వం వహిస్తుండిన కాలం. ఉమ్మడి రాష్ట్రంలో వేగంగా అమలవుతుండిన సంస్కరణలు ఆంధ్రప్రదేశ్ విభజన జరిగితే వేగం కుంటుపడుతుందని స్వయంగా మన్మోహన్ వ్యాఖ్యానించిన స్థితి. సంస్కరణలకు అనుకూలమైన జాతీయ, అంతర్జాతీయ లాబీలన్నీ విభజనను వ్యతిరేకించటం, రాహుల్ గాంధీ సహా కాంగ్రెస్లోని కొందరు కీలక నేతలు ఈ ప్రభావాలకు లోనుకావటం, విభజన జరిగితే నక్సలిజం పెరుగుతుందంటూ సైన్యాధికారులను సైతం ఈ వ్యతిరేక వాదనలలో భాగం చేయటం వంటివన్నీ కలిసి ఆ ముప్పేటలో ఒక పాయగా పనిచేశాయి. ఆ ప్రభావాలు జాతీయ మీడియాపైనే గాక, ఢిల్లీలో తమ కార్యాలయాలు గల ప్రాంతీయ భాషా పత్రికలపై కూడా పడ్డాయి. రెండవ పాయ్, అపుడంతా టీడీపీ అధ్యక్షునిగానో, ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగానో ఉండిన చంద్రబాబు తన జిత్తులమారి ఎత్తుగడలను ఉపయోగిస్తూ ఢిల్లీలో రాజకీయ పార్టీలను, సీనియర్ అధికారులను, పారిశ్రామికవర్గాలను, ఇంగ్లీష్ మీడియాను, సీనియర్ జర్నలిస్టులను ప్రభావితం చేయటం. అందుకోసం డబ్బు కూడా చాలానే ఖర్చు చేశారన్నది వినవచ్చిన మాట. ఇటువంటి ఎత్తుగడలకు, జిత్తులకు ఆయన ఇతరత్రా కూడా పేరుపడిన వ్యక్తే అయినందున, తెలంగాణ విషయమై సాగించిన లాబీయింగ్ ను అర్థం చేసుకోవటం కష్టం కాదు. ఇక మూడవ పాయ, ఉభయ కమ్యూనిస్టులు. ముఖ్యంగా సీపీఎం. ఆ దశలో ఉభయ కమ్యూనిస్టులూ ప్రత్యేక తెలంగాణకు వ్యతిరేకమే కాగా, సీపీఎం వీరవిప్లవ వ్యతిరేకిగా వ్యవహరించింది. కొంత మెతకగా ఉండిన సీపీఐని, తన బిగ్ బ్రదర్ దాదాగిరీతో భయపెట్టింది. బెంగాల్ లెఫ్ట్ ఫ్రంట్ భాగస్వాములైన ఫార్వర్డ్ బ్లాక్, రివల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ మాత్రం సానుభూతి చూపాయి. ఇక్కడ మరొక రెండు విశేషాలున్నాయి. ఒకటి, సీపీఎంకు ఢిల్లీలో యూపీఏ కూటమి భాగస్వామిగా, బెంగాలీ అయిన ప్రణబ్ ముఖర్జీతోపాటు పశ్చిమబెంగాల్లో లోని గూర్ఖా రాష్ట్ర ఉద్యమాన్ని వ్యతిరేకించేదిగా రాజకీయ పలుకుబడి ఉండేది. అదిగాక బలమైన వామపక్షంగా ఢిల్లీ సీనియర్ అధికారులలో, మేధావివర్గాలలో, రచయితలూ కళాకారులలో, మీడియాలో పలుకుబడి ఉండేది. వారు యథాతథంగానే ఈ వేర్వేరు పలుకుబడులను తెలంగాణ ఉద్యమం పట్ల వ్యతిరేక ప్రచారానికి ఉపయోగించుకున్నారు. ఈ విషయంలో చంద్రబాబుకు సీపీఎం మంచి చుట్టంగా పనిచేసింది. రెండు విశేషాలలో ఇది ఒకటి కాగా, ఆ కాలమంతా సీపీఎంకు సీతారాం యేచూరి పొలిట్బ్యూరో సభ్యుడిగా ఉండి, తెలంగాణకు వ్యతిరేకంగా కంకణం కట్టుకుని పనిచేయటం రెండవది అయింది. ఆంధ్రా ప్రాంతపు ఉన్నత కుటుంబానికి చెంది, ఢిల్లీ జేఎన్యూలో చదివి ఎనలిటిస్టు లక్షణాలు బాగా వంటబట్టించుకున్న ఆయనకు, హరికిషన్సింగ్ సూర్జిత్ కాలం నుంచి కాంగ్రెస్లో, ఇతరత్రా బ్యూరోక్రసీతో, ప్రతిపక్షాలతో, మీడియాలో, మేధావివర్గాలలో మంచి సంబంధాలుండేవి. విషయమేమంటే, ఇటువంటి బలమైన మూడు పాయలతో కూడిన తెలంగాణ వ్యతిరేక లాబీని పూర్తిగా వమ్ముచేయటం ఎంతమాత్రం తేలిక కాకపోయినా, తెలంగాణ శక్తులు ఒక పద్ధతి ప్రకారం వ్యవహరించి ఉంటే కొన్ని వర్గాలలో, ఒక స్థాయి వరకు సానుకూల వాతావరణం తప్పక ఏర్పడే అవకాశాలుండేవి. కాని ఆ ప్రయత్నాలు జరగలేదు.

## బడి పిల్లలకు ఎగిరి గంతేసే గుడ్ న్యూస్...

- నేటి నుంచి వరుసగా 3 రోజులు స్కూళ్లకు సెలవ్...!




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 25** సుదీర్ఘ వేసవి సెలవుల అనంతరం తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడిప్పుడే స్కూళు తెరచు కుంటున్నాయి. అకడమిక్ సెషన్ కొద్దికొద్దిగా పుంజు కుంటుంది. విద్యార్థుల తల్లి దండ్రులు కొత్త పుస్తకాలు , యూనీఫాం , బ్యాగుల కొనుగోళ్లలో మునిగి పోయారు. ఈ క్రమంలో బడి పిల్లలకు ప్రభుత్వం మరో శుభవార్త చెప్పింది. నేటి నుంచి రెండు తెలుగు రాష్ట్రాల్లో అన్ని స్కూళ్లు , కాలేజీలకు సెలవు రానుంది. ఈ మేరకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటనలు జారీ చేశాయి. మొహర్రం పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ రాష్ట్రాల్లోని పాఠశాలలు , పలు ప్రభుత్వ కార్యాలయాలు శుక్రవారం (జూన్ 26) మూసి వేయనున్నారు. మొహర్రం సెలవు తేదీపై నెలకొన్న సస్పెన్స్‌కు ఎట్టకేలకు తెర పడటంతో ఈ మేరకు సెలవు దినం పై క్లారిటీ వచ్చింది. ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం 1448 హిజ్రీ కొత్త సంవత్సరం ప్రారంభమైంది. చంద్రుని దర్శనాన్ని అనుసరించి గల్ఫ్ దేశాలకు , భారత్‌కి మధ్య ఈసారి ఒక రోజు తేడా వచ్చింది. గల్ఫ్ దేశాలలో జూన్ 16న మొహర్రం ప్రారంభమవగా.. భారత్‌లో మాత్రం జూన్ 17న నెలవంక కని పించింది. దీంతో అత్యంత పవిత్రమైన 'ఆషూరా' దినాన్ని భారత్‌లో ఎప్పుడు నిర్వహిస్తారనే సందిగ్ధతపై తాజాగా కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. స్థానిక చంద్ర దర్శనం ఆధారంగా ఈ ఏడాది సౌదీ అరేబియా , యూఏఈ వంటి గల్ఫ్ దేశాలలో జూన్ 25 (గురువారం) ఆషూరా పండగను జరుపు కుంటున్నారు. భారత్‌లో చంద్రుడు ఒక రోజు ఆలస్యంగా కనిపించిన కారణంగా జూన్ 26న అంటే శుక్రవారం నాడు ఈ పండుగను జరుపు కుంటున్నారు. ఈ తేడా కారణంగానే సెలవు తేదీ లలో మార్పు వచ్చింది.ఇక జూన్ 26 (శుక్రవారం)న మొహర్రం సందర్భంగా పబ్లిక్ హాలిడేగా సర్కార్ గెజిటెడ్ ప్రకటించింది. దీం తో రేపు తెలుగు రాష్ట్రాల తోపాటు దేశవ్యాప్తం గా కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు , బ్యాంకులు , పోస్టాఫీసులు వంటి ప్రభుత్వ కార్యాలయాలు అన్నీ మూతపడనున్నాయి. శు క్రవారం సెలవు కావడంతో ఆ తర్వాత వచ్చే శని , ఆదివారాలతో కలిపి మొత్తంగా 3 రోజుల పాటు ఉద్యోగులు, విద్యార్థులకు వరుసగా సెలవులు రానున్నాయి. వేసవి సెలవుల అనంతరం రెండు తెలుగు రాష్ట్రాల్లోని పాఠశాలలు తరగతులను పునఃప్రారంభించిన కొద్ది రోజులకే ఈ సెలవు వచ్చింది. 10వ మొహర్రం ఆషూరాను జరుపుకోనున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మొహర్రం సెలవుల షెడ్యూల్‌ను అధికారికంగా సవరించి సాధారణ సెలవును జూన్ 25 నుంచి జూన్ 26కు మార్చింది. అలాగే 9వ మొహర్రం సందర్భంగా జూన్ 25వ తేదీని ఐచ్ఛిక సెలవుగా కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

మొహర్రం పండుగ ఎందుకు జరుపుకుంటారు...?

మొహర్రం ఇస్లామిక్ క్యాలెండర్‌లోని అత్యంత ముఖ్యమైన పండుగలలో ఒకటి. సున్నీ ముస్లింలు ఈ రోజున ప్రవక్త మూసాను ఈజిప్ట్ రాజు ఫారో నుండి దేవుడు రక్షించినందుకు గుర్తుగా 'ఆషూరా' నాడు ఉపవాశం ఉంటారు. అయితే షియా ముస్లింలు మాత్రం దీనిని శోకదినంగా పాటిస్తారు. దేశంలోని అనేక ప్రాంతాలలో దీనిని జరుపుకుంటారు. ఈ పండుగ తేదీని చంద్ర క్యాలెండర్ ఆధారంగా నిర్ణయిస్తారు. దీనివల్ల చంద్రుని దర్శనాన్ని బట్టి అధికారిక షెడ్యూల్‌లో మార్పులు జరగవచ్చు. జూన్ 26న భౌతిక శాఖలు , కార్యాలయాలు మూసి ఉన్నప్పటికీ నిత్యావసర సేవలు , పలు ప్రైవేట్ సంస్థలు తమ అంతర్గత సెలవు విధానాల ఆధారం గా పనిచేస్తాయి. ఈ సెలవు కు సంబంధించిన ఏవైనా స్థానిక షెడ్యూల్ మార్పులు , ప్రత్యేక సూచనల కోసం విద్యార్థులు, తల్లిదండ్రులు తమ పాఠశాలలను సంప్రదించవచ్చునన్నారు.

## జిల్లా డీ-అడిక్షన్ సెంటర్ ను సందర్శించిన ఎస్పీ ఆకాంక్ష్...

- మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.
- మత్తు పదార్థాలు వాడిన విక్రయించిన పోలీసులకు సమాచారం ఇవ్వాలి.
- యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ ఆకాంక్ష్ యాదవ్ ఐపిఎస్.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా జూన్ 25** యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్ ఐపిఎస్ భువనగిరి పట్టణంలోని న్యూ హోప్ అసోసియేషన్ జిల్లా డీ-అడిక్షన్ సెంటర్ గురువారం రోజున సందర్శించడం జరిగింది.పునరావాస కేంద్రంలో చికిత్స పొందుతున్న వ్యక్తులతో ముఖాముఖి మాట్లాడి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. చెడు అలవాట్లను పూర్తిగా విడిచిపెట్టి , పునరావాస అవకాశాలను సద్విని యోగం చేసుకోవాలని ప్రోత్సహించారు. మత్తు పదార్థాలకు ఎలా బానిస లయ్యారు , వాటిని ఎక్కడి నుండి కొనుగోలు చేశారనే అంశాల పై వారితో చర్చించారు. వారి కుటుంబాల పరిస్థితి గురించి ఆరా తీసి , మత్తు వ్యసనం కుటుంబాల పై చూపే ప్రభావాన్ని వివరించారు. క్రీడలు , ఆటలు , వ్యక్తిత్వ వికాస కార్యక్రమాలు , విద్య , ఉపాధి పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.క్రమశిక్షణ , సానుకూల ఆలోచనలు, ఆత్మవిశ్వాసంతో కొత్త జీవితాన్ని ప్రారంభించాలని ప్రేరే పించారు. సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడపడానికి పోలీసు శాఖ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని ఎస్.పి హామీ ఇచ్చారు.మత్తు పదార్థాల నిర్మూలనకు యాదాద్రి భువనగిరి పోలీస్ శాఖ కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి సీఐలు రమేష్ , చంద్రబాబు ఎస్ఐలు అనిల్ కుమార్ , నరేష్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్యులు సలహా లేకుండా మందులు వాడడము ప్రమాదము...

- కేంద్రము కొన్ని మందులను నిషేధించింది...
- మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి..
- న్యాయవిజ్ఞాన సదస్సులో జడ్జి యు మాధురి స్పష్టము చేశారు .





**పలాస ప్రజావాణి ప్రతినిధి** రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థల వారి ఆదేశాలపై మాదకద్రవ్య వాడకము మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారము పలాస కోర్టు ఆవరణలో ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పలాస కోర్టు జడ్జి యు. మాధురి అధ్యక్షులు, మండల న్యాయ సేవా సంఘం - మరియు- సివిల్ జడ్జ్ జూనియర్ డివిజన్, పలాస పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ వైద్యుని యొక్క సలహా లేకుండా ఎటువంటి మందులు వాడరాదని కొన్ని మందులను నిషేధించబడి ఉంటాయని వాటిని అస్సలు వాడరాదని అన్నారు. అదే విధంగా మత్తు పదార్థాలను కూడా స్వీకరించడం ప్రతి ఒక్కరూ మానుకోవాలని ఆల్కహాల్ లేదా తదితర సంబంధిత పదార్థాలను ఎవరూ కూడా స్వీకరించరాదని తెలియజేశారు. అంతేకాకుండా ఇటువంటి మత్తు పదార్థాలను తీసుకున్నవారు నేరాలు ఎక్కువగా చేసే అవకాశం ఉందని, ప్రతి కుటుంబంలో కూడా మత్తు పదార్థాలు లేదా నిషేధించబడిన గంజాయి, సిగరెట్, పొగాకు, ఆల్కహాల్ వంటి పదార్థాలను పెద్దలు కూడా మానుకుంటేనే వారి పిల్లల యొక్క భవిష్యత్తు బాగుంటుందని, పెద్దలు తప్పు దారిలో వెళితే అది చూసి పిల్లలు కూడా అటువంటి చెడు వ్యసనాలకు అలవాటు పడతారని, కనుక ప్రతి కుటుంబంలో కూడా ప్రతి ఒక్కరూ కూడా మంచి వాతావరణంలో కల్పించి వారి పిల్లలను మంచివారిగా తయారు చేసి సమాజానికి కూడా మంచి యువతను, మంచి భవిష్యత్తును అందించాలని న్యాయమూర్తి తెలియజేశారు. మత్తు పదార్థాలకు అక్రమ రవాణా చేసే వారికి కూడా కోర్టుల ద్వారా చాలా ఘటన శిక్షలు అమలులో ఉన్నాయని కనుక ఎవరూ కూడా మొత్తు పదార్థాలను కలిగి ఉండరాదు మత్తు పదార్థాలలో రవాణా చేయరాదు వత్తు పదార్థాలు కొనరాదు వాడరాదు అని ఈ సందర్భంగా అందరికీ తెలియజేయడమైనది కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు న్యాయవాద గుమస్తాలు కక్షిదారులు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. తదుపరి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ కళాశాల విద్యార్థులతోనూ, అధ్యాపకుల, ప్యానల్ న్యాయవాదుల ద్వారా మరొక న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించడం జరిగింది. అదేవిధంగా విద్యార్థుల చేత ప్రతిజ్ఞను కూడా చేయించడం జరిగింది. యువతగా ప్రతి ఒక్కరు కూడా ఎటువంటి మత్తుకు లోను కామని మత్తు పదార్థాలకి దూరంగా ఉండి, శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండి మాదక ద్రవ్య రహిత సమాజానికి యువతగా సహకరిస్తామని విద్యార్థిని విద్యార్థులందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు హనుమంతు సుధారాణి ,జి.ఎం.ఎస్.అనిల్ రాజు , ఏజీపీ పిండి వెంకట్రావు,సీనియర్ న్యాయవాది బి. రవికుమార్ పట్నాయక్, డాక్టర్ కే. లోకేశ్వరరావు , డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె .వెంకటలక్ష్మి అధ్యాపక అధ్యాపకేతర బృందము విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖమ్మం జైలు లో అవగాహన కార్యక్రమం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎ సి పి శ్రీరామనమూర్తి



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో జిల్లా కారాగారం, ఖమ్మంలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం ఏసీపీ శ్రీ రామనమూర్తి అర్బన్ సి.ఐ భానుప్రకాష్ హాజరై ఖైదీలను ఉద్దేశించి ప్రసంగించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక, ఆర్థిక మరియు సామాజిక దుష్పరిణామాల గురించి వివరించారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మాదకద్రవ్యాల నివారణకు సంబంధించిన అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం కారాగార సిబ్బంది మరియు ఖైదీలతో కలిసి మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని, మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి శ్రీధర్ , జైలర్ సక్రూ డిప్యూటీ జైలర్ హనుమంతరావు డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కండె వెంకటేశ్వర రావు పాల్గొని ఖైదీలకు అవగాహన కల్పించారు. జిల్లా కారాగారంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కారాగార అధికారులు, సిబ్బంది మరియు ఖైదీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటింటి సర్వేను పరిశీలించిన ఆర్డీవో రాజేందర్

- ఓటరు జాబితా సవరణలో ఖచ్చితత్వానికి ప్రాధాన్యం.







**కొండాపూర్, జూన్ 25(ప్రజావాణి):**ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) గురువారం కొండాపూర్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో పరిశీలించారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) చేపడుతున్న సర్వే విధానాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాజేందర్ ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాల నమోదు, కొత్త ఓటర్ల చేర్పు, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు మారిన ఓటర్ల వివరాల తొలగింపు వంటి అంశాలపై బీఎల్ఓలు నిర్వహిస్తున్న ప్రక్రియను పరిశీలించారు. ప్రతి అర్హుడైన పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా సర్వేను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఓటరు జాబితా ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభమని పేర్కొన్న ఆర్డీవో, ఇంటింటి సర్వే ద్వారా ఓటర్ల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయడం అత్యంత ముఖ్యమని తెలిపారు. కొత్తగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతను ఓటర్లుగా నమోదు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అనంతరం గ్రామ ప్రజలతో మాట్లాడి ఓటరు నమోదు, మార్పులు, సవరణల ప్రక్రియపై అవగాహన కల్పించారు. ప్రజలు కూడా సర్వే సమయంలో బీఎల్ఓలకు సహకరించి సరైన వివరాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అశోక్, ఎన్నికల శాఖ సిబ్బంది, బీఎల్ఓలు ధనరాజ్, షమ ఇతర అధికారులు పాల్గొన్నారు. ఇంటింటి సర్వే ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా పూర్తి చేసి అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించే దిశగా అధికారులు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

# వైశ్య సంఘం భవన నిర్మాణం కోసం చైర్మన్ కి వినతిపత్రం

- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ని మర్యాదపూర్వకంగా కలిసిన జమ్మికుంట పట్టణ వైశ్య సంఘం సభ్యులు





**జమ్మికుంట జూన్ 25 (ప్రజావాణి)**జమ్మికుంట పట్టణ పరిధిలో పట్టణంలో ఉన్నటువంటి వైశ్య సంఘం భవన నిర్మాణం కోసం పట్టణ పరిధిలో ఒక ఎకరం భూమి ప్రభుత్వం కేటాయించిన జీవోను అందుకు సంబంధించిన నిర్మాణం కోసం 50 లక్షలు కేటాయించినా జీవో కాపీని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్.కి అందించిన వైశ్య సంఘం నాయకులు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ అభివృదిలో ముఖ్యులు వైశ్య కుటుంబ సభ్యులు మీరు ఇచ్చినటువంటి జీవో కాపీలను రెండు రోజుల్లో సంబంధిత జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తమ వంతు సహాయ సహకారాలు అందించి భవన నిర్మాణం కోసం కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం నాయకులు లేంకలపల్లి శరత్, గర్రేపెల్లి వెంకన్న,యాంసాని సమ్మయ్య,యంసాని సురేష్, నందయ్య,కృష్ణమూర్తి,అత్యుత్,రమేష్,వినయ్,శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

# ఓం శ్రీ సాయిరాం దివ్యాంగ బాలికల వసతి గృహం ప్రారంభం

- మారుతి నగర్ లో గల సాయి ఆశ్రమంలో దివ్యాంగ బాలికలకు మంచాలు లేవని తెలుసుకొని 60 వేల రూపాయల విలువ గలపది ఐరన్ మంచాలు పంపిణీ
- వ్యాపారి చిదురాల అనిల్ కుమార్ సరిత దంపతుల కుమారులు ఆశిష్,మనీష్







**జమ్మికుంట జూన్ 25 (ప్రజావాణి)**జమ్మికుంట పట్టణములోని ప్రముఖ వ్యాపారి చిదురాల అనిల్ కుమార్ సరిత దంపతుల కుమారులు ఆశిష్,మనీష్ అమెరికాలో సాఫ్ట్వేర్ ఇంజనీర్గా పనిచేస్తున్నారుమారుతి నగర్ లో గల సాయి ఆశ్రమంలో దివ్యాంగ బాలికలకు మంచాలు లేవని తెలుసుకొని, 60 వేల రూపాయల విలువ గలపది ఐరన్ మంచాలు పది పరుపులుపది దిండ్లు.20 బెడ్ షీట్స్ ను వితరణ చేశారుదివ్యంగా బాలికలకు ఎలాంటి వితరణ చేసినందులకు మాకు చాలా ఆనందంగా సంతోషంగా ఉందని,మునుముందు కూడా దివ్యంగా బాలబాలి కలకు తగు సహకారాన్ని అందిస్తామని చిదురాల ఆశిష్, మనీష్ తెలియజేశారుఇంత మంచి సహకారాన్ని మా దివ్యాంగ బాలికలకు అందించినందుకు చిదురాల అనిల్ కుమార్ కుటుంబానికి మా పేరెంట్స్ కమిటీ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ఆశ్రమ వ్యవస్థాపకులు సూత్రపు బుచ్చి రాములు తెలిపారుఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ కోశాధికారి శాంతాదేవి చిదురాల అనిల్,సరిత ఆశ్రమ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు .

# హాస్పిటల్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

- సానిటరీ ఇన్స్పెక్టర్ను బదిలీ చేయాలని సీఐటీయూ డిమాండ్
- కనీస వేతనం 26,000 ఇవ్వాలి: నాగేశ్వరరావు



**పటాన్చెరు, జూన్ 25(ప్రజావాణి) :**పటాన్చెరు ఏరియా ఆసుపత్రిలో పనిచేస్తున్న హాస్పిటల్ వర్కర్లపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్న సానిటరీ ఇన్స్పెక్టర్ను వెంటనే బదిలీ చేయాలని, కార్మికులకు నెలకు రూ.26 వేల కనీస వేతనం చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బి. నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాస్పిటల్ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం గురువారం పటాన్చెరు ఏరియా ఆసుపత్రి వద్ద రిలే నిరాహార దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆసుపత్రిలో సుమారు 40 మంది వర్కర్లు గత 15 ఏళ్లుగా పేషెంట్ కేర్, ల్యాబ్ అసిస్టెంట్, అటెండర్, సెక్యూరిటీ, శానిటేషన్ తదితర విభాగాల్లో సేవలందిస్తున్నారని తెలిపారు. అయితే వారికి కేవలం రూ.11 వేల వేతనం మాత్రమే అందుతోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం ప్రకటించిన వేతనాలు కూడా పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని, కాంట్రాక్టర్లు కార్మికులకు రావాల్సిన వేతనాల్లో కోత విధిస్తూ అక్రమ లాభాలు పొందుతున్నారని ఆరోపించారు. ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న సానిటరీ ఇన్స్పెక్టర్ కార్మికులపై వివక్షపూరితంగా వ్యవహరిస్తూ వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. గత ఆరు సంవత్సరాలుగా ఒకేచోట పనిచేస్తున్న ఆమెను జిల్లాలోని ఇతర ప్రాంతానికి బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ప్రతి నెలా సకాలంలో వేతనాలు చెల్లించడంతో పాటు యూనిఫాం, ఈఎస్ఐ, పీఎఫ్ తదితర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని కోరారు. భోజన విరామ సమయంలో ఉపయోగించుకునేందుకు భోజనశాల, విశ్రాంతి గది ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హాస్పిటల్ వర్కర్ల డిమాండ్లు నెరవేర్చకపోతే భవిష్యత్తులో 'చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ పటాన్చెరు ఏరియా ఆసుపత్రి కమిటీ సలహాదారు ప్రభాకర్, అధ్యక్షుడు సతీష్, ట్రెజరర్ స్వామి, కార్యదర్శి ఎం. అరుణ, రాంబాయి, రవి, నాగమణి, అంజమ్మ, సత్యనారాయణ, గోపాల్, రాజు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

- క్రిటికల్ కేర్ భవనం పనులు ప్రారంభానికి సిద్ధం చేయాలని ఆదేశాలు





**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన మంత్రి ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, వైద్య సదుపాయాలు, పరిశుభ్రత, ఔషధాల లభ్యత, వైద్యులు, సిబ్బంది పనితీరు, తదితర అంశాలపై వైద్య అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, వారి సహాయకులతో నేరుగా మాట్లాడి అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రోగులకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగి, వారి సహాయకులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది రోగులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించేలా ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని సూచించారు. ఖమ్మం జిల్లా ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మిస్తున్న క్రిటికల్ కేర్ భవనం పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రారంభించేందుకు సిద్ధం చేయాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ను ఆదేశించారు. భవనం ప్రారంభోత్సవానికి ముందే ఆసుపత్రి ప్రాంగణంలో పారిశుధ్య నిర్వహణను మరింత పటిష్ఠం చేయాలని, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆసుపత్రికి వచ్చే ప్రధాన రహదారికి ఇరువైపులా ఆకర్షణీయమైన మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని మంత్రి సూచించారు. ఆసుపత్రి ప్రాంగణంలో ఎక్కడా చెత్తాచెదారం లేకుండా పరిశుభ్ర వాతావరణం ఉండాలని, అంతర్గత రహదారులను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచి గుంతలు లేకుండా అవసరమైన మరమ్మతులు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆసుపత్రుల్లో ప్రతి రోగి సంతృప్తి చెందే విధంగా సేవలు అందించాలని మంత్రి అన్నారు. అనంతరం ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నియోజకవర్గంలోని విడివోస్ కాలనీలో కొనసాగుతున్న ఓటరు మ్యాపింగ్ ప్రక్రియను మంత్రి పరిశీలించారు. ఇంటింటి సర్వే, వివరాల నమోదు ప్రక్రియ పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుని, నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా, వేగవంతంగా కార్యక్రమాన్ని పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు జాబితాలో నమోదయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ఈ తనిఖీ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువ్వాల్ల దుర్గాప్రసాద్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. నరేందర్, వైద్య శాఖ అధికారులు తదితరులు ఉన్నారు.

# అంగరంగ వైభవంగానాగంపేట గ్రామం లో శ్రీ భూలక్ష్మీ మహాలక్ష్మీ నాభిశిల బొడ్రాయి ఉత్సవాలు

- పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్





**జమ్మికుంట జూన్ 25 (ప్రజావాణి)**కరీంనగర్.జిల్లాజమ్మికుంటమండలంలోనినాగంపేట గ్రామం లో జరుగుతున్న శ్రీ భూలక్ష్మీ,మహాలక్ష్మీ నాభిశిల బొడ్రాయి ఉత్సవాలకు హాజరైన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ నీ మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి శాలువతో సత్కరించిన జమ్మికుంట పట్టణ 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి స్వర్ణలత నరేష్ దంపతులు అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అమ్మవార్లను కుటుంబ సమేతంగా పూజిస్తారని తెలుపుతూ శ్రీభూలక్ష్మీ,మహాలక్ష్మి,నాభిశిల బొడ్రాయి అమ్మవార్ల ఆశీర్వాదంతో నాగంపేట గ్రామ ప్రజలు, జమ్మికుంట పట్టణ ప్రజలు పాడిపంటలతోఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని తెలిపారుఈకార్యక్రమంలోగ్రామసర్పంచ్.పోషాలునరసింహారెడ్డికొండ కుమార్. ముంజల అనిల్ సంతోష్,వేదపండితులు కపర్తి శర్మ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# భారతి ఫౌండేషన్ విద్యాసంస్థలకు విశిష్ట సేవలు అందించింది...!

- జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి.




**సిరిసిల్ల జిల్లా //వేములవాడ // జూన్ -25 (ప్రజావాణి) ఆర్ సి ఇంచార్జ్, తాటిపల్లి నరసింహ స్వామి.** స్థానిక పీఎం జెడ్పీహెచ్ఎస్ గర్ల్స్, వేములవాడ పాఠశాలలో గురువారం భారతీయ ఎయిర్టెల్ ఫౌండేషన్ ఫేర్‌వెల్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పాఠ్య కార్యక్రమాలతో పాటు సహపాఠ్య, పాఠ్యేతర కార్యక్రమాలు కూడా ఎంతో అవసరమని అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో గత పది సంవత్సరాలుగా భారతీయ ఎయిర్టెల్ ఫౌండేషన్ క్వాలిటీ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం ద్వారా 65 పాఠశాలల్లో విశిష్ట సేవలు అందించిందని ఆయన కొనియాడారు. సేవా కాలం పూర్తై ఇతర జిల్లాలకు వెళ్తున్న ఫౌండేషన్ ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బన్నాజీ, జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్య, ఉపాధ్యాయులు బొజ్జ కృష్ణ, మేడారం హరికృష్ణ, పి. సత్యనారాయణ, పి. రవీందర్ రావు, వి. బాలరాజు, యాదగిరి, మాధవి, రాధిక, సరళ, సరిత, సుచరిత, సునీత, సవిత, బాబు రాజు పాల్గొన్నారు. అలాగే భారతీయ ఎయిర్టెల్ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ ప్రణీత్, స్కూల్ కోఆర్డినేటర్ మెంటర్ ప్రవీణ్ కూడా హాజరయ్యారు. అనంతరం భారతీయ ఎయిర్టెల్ ఫౌండేషన్ ప్రతినిధులను శాలువాలతో సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు.

# ఆధ్యాత్మిక శోభ సంతరించుకున్న కీతవారిగూడెం

- అమ్మ కృపతో గ్రామం పాడి, పంటలతో, శాంతి సౌభాగ్యంతో వర్ధిల్లాలి
- కీతవారిగూడెం శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే చాంద్ మియా



**గరిడేపల్లి, ప్రజావాణి జూన్ 25** గ్రామం పాడిపంటలతో సుఖ సంతోషాలతో శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ చాందిమియా కోరారు. గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో కుల మతాలకు అతీతంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం మరియు ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమంలో ఆయన పాల్గొని. అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో,వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల నడుమ ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎస్కే చాంద్ మియా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ పెద్దలు పాల్గొని భక్తి పరవశ్యంతో శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎస్కే చాంద్ మియా మాట్లాడుతూ, గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రైతులకు సమృద్ధిగా పంటలు పండాలని, గ్రామంలో శాంతి, ఐక్యత, అభివృద్ధి నెలకొని ఉండాలని ఆకాంక్షించారు. అలాగే గ్రామ ప్రజల సహకారంతో కుల మతాలకు అతీతంగా ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడిందని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ మహోత్సవాన్ని విజయవంతం చేసినందుకు ఆలయ కమిటీ సభ్యులకు, గ్రామ పెద్దలు మరియు నిర్వహణ కమిటీ అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడగా, గ్రామ ప్రజల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది.

# ఇంటర్నేషనల్ యాంటీ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవ దినం సందర్భంగా వ్యాసరచన పోటీలు

- చిలుకూరు పోలీస్ వారి ఆధ్వర్యంలో






**చిలుకూరు జూన్25(ప్రజావాణి):** చిలుకూరు మండల కేంద్రంలోని గ్లోబల్ స్కూల్ యందు చిలుకూరు పోలీస్ వారి ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ యాంటీ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవ దినం సందర్భంగా విద్యార్థులకు డ్రగ్స్ గురించి వాటి యొక్క వాడకం వలన కలిగే నష్టాల గురించి వివరించి వారిచే వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో చిలుకూరు ఎస్ఐ బి హనుమాన్ నాయక్ మాట్లాడుతూ మారక ద్రవ్యాలు రవాణా చేసిన వాటిని ఉపయోగించిన చట్టప్రకారముగా చర్యలు ఉంటాయని వాటి వాడకం వలన కలిగే నష్టాల గురించి తెలియపరిచినారు ఇట్టి కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ రాజశేఖర్ వారి ఉపాధ్యాయ బృందం మరియు చిలుకూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ పుల్లారావు, కానిస్టేబుళ్లు తిరుపతి, వీరబాబు పాల్గొన్నారు

# నార్కోటిక్ డాగ్స్ బృందంతో గరిడేపల్లి లో ముమ్మర తనిఖీలు.

- డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం




**గరిడేపల్లి, ప్రజావాణి జూన్ 25:** మండల పరిధిలో డ్రగ్స్, గంజాయి మహమ్మారిని నిర్మూలించడమే లక్ష్యంగా పోలీసు శాఖ ప్రత్యేక తనిఖీలు చేపట్టింది. గురువారం నార్కోటిక్ డాగ్ స్క్వాడ్‌తో కలిసి గరిడేపల్లి మండల కేంద్రము, పరిసర గ్రామాల్లో పలు ప్రాంతాల్లో విస్తృతంగా సోదాలు నిర్వహించారు. యువత, విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్న మత్తు పదార్థాల కదలికలపై నిఘా ఉంచేందుకు ఈ తనిఖీలు ముమ్మరం చేసినట్లు పోలీసులు తెలిపారు. పట్టణంలోని హోటళ్లు, ప్రైవేట్/ప్రభుత్వ హాస్టళ్లు, పాఠశాలల పరిసరాలు, టీ స్టాళ్లు, కిరాణా దుకాణాలలో నార్కోటిక్ డాగ్‌తో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. మత్తు పదార్థాల విక్రయాలు జరిపినా, రవాణా చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. గంజాయి, ఇతర డ్రగ్స్ విక్రయాలు మరియు వినియోగానికి సంబంధించి ఎలాంటి సమాచారం ఉన్నా వెంటనే స్థానిక పోలీసులకు అందించాలని ఎస్ఐ కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు అత్యంత రహస్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. డ్రగ్స్ రహిత మండలంగా మార్చేందుకు వ్యాపారులు, యువత, తల్లిదండ్రులు పోలీసులకు పూర్తి స్థాయిలో సహకరించాలని ఈ సందర్భంగా అధికారులు విజ్ఞప్తి చేశారు.

# ఏబీడీఎం అమల్లో మోడల్ డిస్ట్రిక్ట్ గా యాదాద్రి జిల్లా ఎంపిక

- రాష్ట్రంలోని యాదాద్రి జిల్లాను ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దాలి.
- సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.







**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 25** యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి. గురు వారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్రంలో ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ అమలులో మోడల్ డిస్ట్రిక్ట్ గా ఎంపికైన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధ్యక్షతన జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య రంగాన్ని పూర్తి స్థాయిలో డిజిటలైజ్ చేయడం , ప్రతి పౌరుడి ఆరోగ్య సమాచారాన్ని ఒకే వేదిక పై అందుబాటులో ఉంచడం ఏబిడిఎం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా హెల్త్ ఫెసిలిటీ రిజిస్ట్రీ,హెల్త్ ప్రొఫెషనల్ రిజిస్ట్రీ నమోదు లను వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ , ప్రైవేట్ ఆసుపత్రులు , క్లినిక్‌లు , డయాగ్నస్టిక్ సెంటర్లు , ల్యాబొరేటరీలు , ఫార్మసీలు,వైద్య నిపుణులు అందరూ ఈ డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లో నమోదు కావాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ , ప్రైవేట్ వైద్య సంస్థలు, ఆరోగ్య సిబ్బంది తప్పని సరిగా హెచ్ ఎఫ్ ఆర్ , హెచ్ పి ఆర్ నమోదులు పూర్తి చేయాలని సూచించారు. వైద్యులచే జారీ చేయబడే డిజిటల్ ప్రిస్క్రిప్షన్లు , ఆరోగ్య రికార్డుల డిజిటల్ నిర్వహణ ద్వారా ప్రజలకు మెరుగైన , పారదర్శకమైన వైద్య సేవలు అందుబాటు లోకి వస్తాయని వివ రించారు. ఏబిడిఎం అమలును పర్య వేక్షించేందుకు జిల్లాలో ప్రత్యేక కమిటీలు , ఫీల్డ్ బృందాలు ఏర్పాటు చేయబడినట్లు కలెక్టర్ తెలిపారు. వచ్చే రెండు వారాల్లో జిల్లాలోని అన్ని అర్హత కలిగిన ఆరోగ్య సంస్థలు , వైద్య నిపుణుల నమోదులు పూర్తి చేయాలని అధికారు లను ఆదేశించారు. ఈ కార్యక్రమం దేశంలోనే అతిపెద్ద డిజిటల్ ఆరోగ్య సంస్కరణల్లో ఒకటిగా నిలుస్తుందని , యాదాద్రి భువనగిరి జిల్లాను రాష్ట్రం లో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి శాఖ సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఏబీడీఎం ద్వారా పౌరుల ఆరోగ్య రికార్డులు సురక్షితంగా , సులభంగా అందుబాటులో ఉండే డిజిటల్ ఆరోగ్య వ్యవస్థ ఏర్పడుతుందని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కింద ప్రతి పౌరునికి ఏబిహెచ్ఎ ఐడి రూపొందించడం ద్వారా వారి ఆరోగ్య రికార్డులను డిజిటల్ రూపంలో అను సంధానం చేయవచ్చు. రోగి అనుమతితో దేశంలోని ఏ ప్రభుత్వ లేదా ప్రైవేటు ఏబీడీఎం-నమోదిత ఆసుపత్రిలోనైనా గత వైద్య చరిత్ర , పరీక్షా నివేదికలు , ప్రిస్క్రిప్షన్లు , ఇతర ఆరోగ్య వివరాలను పరిశీలించి , వేగవంతమైన , నాణ్యమైన వైద్య సేవలు అందించ వచ్చు. దీంతో కాగితపు రికార్డుల అవసరం తగ్గి , అత్యవసర పరిస్థితుల్లో కూడా చికిత్స మరింత సమర్థవంతంగా అందు తుంది. రోగి అనుమతి లేకుండా ఆరోగ్య వివరాలను ఎవరూ చూడ లేరు , గోప్యతకు పూర్తి రక్షణ ఉంటుంది. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్ , జెడ్పి సి.ఇ.ఓ. శోభరాణి , ఏబీడీఎం నోడల్ అధికారి డాక్టర్ సుమన్ కళ్యాణ్ , ఏబీడీఎం స్టేట్ ట్రైనర్ సాయి కుమార్ , మున్సిపల్ , పంచాయతీ రాజ్ శాఖల ప్రతినిధులు , వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగఫలమే మొహర్రం పండుగ వేడుకలు



**జమ్మికుంట జూన్ 25 (ప్రజావాణి):** వీర మరణానికి ప్రతికగా నిలిచిన మొహర్రం పండుగ శుక్రవారం రోజున జరగనుంది. ముస్లింలతో పాటు ఇతర మతస్థులు ఆచరించడం సంప్రదాయంగా వస్తోంది. ఇస్లామియా సంవత్సరాదిలో మొదటి నెల విషాదంతో మొదలవుతుంది అదే మొహర్రం. మొహర్రం నెల 10వ తారీఖునియౌమె అషురా అని అంటారు. మహ్మద్ ప్రవక్త మనుమడు హజ్రత్ హుస్సేన్ మృతికి సంతాప సూచకంగా మొదటి పదిరోజులను సంతాపదినాలుగా పాటిస్తారు. ఇస్లాం మతం చివరి ప్రవక్త అయిన హజ్రత్ మహ్మద్ ముస్తాఫా సల్లెల్లాహుఅలైవసల్లెం కుతూరు హజ్రత్ బిబి ఫాతిమా జెహరా రజిఅల్లుడు హజ్రత్ అలీ రజి దైవ సందేశాలను తెలియజేస్తూ ప్రజల జీవన విధానంలో సమూల మార్పు తెచ్చే ప్రయత్నం చేశారు. వారి బిడ్డలు హజ్రత్ ఇమామ్ హసన్ రజి హజ్రత్ ఇమామ్ హుస్సేన్ రజి బాల్యం నుండి తాతగారైన మహ్మద్ ప్రవక్త వద్ద గడపడంతో వీరిద్దరికి ఇస్లాం మత ఆచార వ్యవహారాలుతెలిసాయిసూమారు పద్నాలుగు వందల సంవత్సరాల క్రితం షామ్ రాజ్యాన్ని ప్రస్తుతం ఇరాక్ గా పిలువబడుతున్న దేశంలో ఆ నేల ఇంకా రుధిర వర్ణంలోనే ఉంది. అక్కడ మొలిచిన గడ్డి లాగితే రక్తపు బోట్లురాలుతుంటాయని ప్రతీతి. అదే కర్బాలా మైదానం షామ్ రాజ్యాన్ని పరిపాలించే యాజీద్ రాజు పరమ క్రూర నియంత. హిజ్రీ శకం 50 సంవత్సరాలు గడిచాక మహ్మద్ ప్రవక్త పెద్ద మనువడు హజ్రత్ ఇమామ్ హసన్ సామాన్య జీవితం గడుపుతున్న ఇతని భార్య బీబీ జాహేదాకు సంపదలిస్తానని ప్రలోభపెట్టి ఆమెచే విషప్రయేగం చేయించి హజ్రత్ ఇమామ్ హసన్ ను హతమార్చాడు. ఇస్లాం మత దురహంకారి అయిన యాజీద్ రాజు ఇస్లాం మతానికి వ్యతిరేకంగా అల్లాహ్ ఆదేశాలను పాటించకుండా అక్కడి ప్రజలకు వివిధరకాలుగా చిత్రహింసలకు గురి చెస్తూ ఉంటాడు. యాజీద్ పెట్టె బాదల నుండి తమకు విముక్తి కల్పించాలని ఇస్లాంను అల్లాహ్ ఆదేశాలను పరిరక్షించాలని మదీనాలో ఉంటున్న మహ్మద్ ప్రవక్త చిన్న మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ కు కూఫిరాజ్యానికి రావలసిందిగా అక్కడి ప్రజలు ఆహ్వానం పంపుతారు. అక్కడి ఆహ్వానం అందుకున్న హజ్రత్ ఇమామ్ హుస్సేన్ ముందు వారి బాబాయ్. కుమారుడైన హజ్రత్ ముస్లిం (రజి)ను అక్కడికి పంపి కర్బాలా ప్రజలకుఅల్లాహ్ సందేశాలను తెలియజేయగా ఎంతో మంది కర్బాలాకు ప్రజలువిశ్వాసులుగా పరివర్తన చెందారు. ఇది నచ్చని యాజీద్ రాజు పగబట్టిముస్లిం (రజి)ను వారి భార్య పిల్లల్ని సేవకులను హతమారుస్తారు. ఇస్లాం మత విశ్వాసులను మట్టు పెట్టాలన్న ధ్యేయంతో ఉన్న వారి సంఖ్య పెరిగింది. విశ్వాసులకు అవిశ్వాసులు పెట్టే బాధలను భరించక హజ్రత్ ఇమామ్ హుస్సేన్ కు మదీనా నుండి కర్బాలాకు రావల్సిందిగా అక్కడి ప్రజలు కొరుకుంటారు. అక్కడి ప్రజల బాధలను తీర్చడానికి హజ్రత్ హుస్సేన్ కుటుంబసభ్యులు మిత్రులు 72 మందితో ఒక్క బృందంలా ఏర్పాడి మొహర్రం నెలలో కర్బాలా ప్రాంతానికి వస్తారు. వారు వేళ్ళే దారిలో దైవాజ్ఞను అనుసరించి ఫిరాత్ తటాకం దగ్గర గూడారాలు వేసుకుని అవిశ్వాసులను ఎదుర్కొనెందుకుసిద్దపడ్డారుహజ్రత్ హుస్సేన్ కర్బాలా వచ్చిన విషయం తెలిసిన రాజు యాజీద్ ఎక్కడ తన ప్రజలు అల్లాహ్ సందేశాలను ప్రవచనాలు విని విశ్వాసులుగా మారి తన రాచరికానికి తుదిముట్టిస్తారని భయపడి ఆ 72 మంది పై యుద్ధం ప్రకటిస్తాడు అక్కడి రాజుపశుపక్ష్యాదులకు నీరు అందివ్వమని విశ్వాసులకు మాత్రంత్రాగునీరుఇవ్వరాదనిహుకుం జారీ చేశాడు. దాహంతో అలమటిస్తూ వెళ్ళిన ఒక్కొక్కరిని అవిశ్వాస శత్రు సైనికులు హత మార్చారు త్రాగునీటికై యుద్ధం కొనసాగింది. హజ్రత్ హుస్సేన్ ను హతమార్చాలనే పన్నాగం పన్నిన యాజీద్ వర్గీయులు యాజీద్ సైనికాధికారి ఇబ్నేసాద్ సుమారు లక్షమందిసైన్యంతో కర్బాలా మైదానంలో తొమ్మిది రోజులపాటు భీకర పోరాటంలో హజ్రత్ హుస్సేన్ బృందాన్ని చుట్టుమట్టి ఎటువంటి ఆయుధాలు లేని వీరికి వివిధ రకాలుగా చిత్రహింసలు గురిచేస్తూ హజ్రత్ హసన్ కుమారుడు హజ్రత్ ఖాసింతో సహప్రతి విశ్వాసిని కిరాతకంగా బాణాలు,ఈటెలతో గురి చూసి హతమార్చారు. ధీరత్వంతో శత్రువులకు ఎదురొడ్డి నిలిచి పోరాడుతున్న హజ్రత్ ఇమామ్ హుస్సేన్ శత్రుబాణాలు జల్లెడ పట్టాయి. ఒంటిపై గాయాలతో నెత్తురొడుతూ గుర్రం పై నుంచి నేలపై పడి రక్తపు మడుగులోనే నమాజు చేయ సంకల్పించాడు. ఎంతటి విపత్కర పరిస్థితుల్లోను నమాజ్ (ప్రార్ధన )చేయడం మరువని హజ్రత్ హుస్సేన్ యుద్ధం జరుగుతున్న సమయంలో నమాజ్ చేస్తుండగా శత్రుదాడికిలోనై కర్బాలా మైదనంలో శిరచ్ఛెదనం చేస్తారు. ఇది మొహర్రం పదోతేదిన జరగడంతో ఆ రోజును షహదత్ (శోకతప్తదినం)గా పాటించడం ఆనవాయితి. మహ్మద్ ప్రవక్త, మనవలుగా హజ్రత్ హసన్;హజ్రత్ హుస్సేన్ లోకానికే కాదు దైవానికి ప్రీతిపాత్రులైనారు శత్రువుల విజయం తాత్కలికం,సత్యవాదుల త్యాగనిరతిని ఎందరినో జ్ఞానోన్ముఖులుగా నిలిపింది ప్రజలు ఈ మొహర్రం మాసంలో ఉపవాసాలుంటూ అన్నదానాలు చేస్తు ఆనాటి వారి సహసాల్ని కీరిస్తూ అల్లాహ్ పట్ల విధేయతతో పరిపూర్ణ విశ్వాసంతో మహ్మద్ ప్రవక్త చూపిన రుజుమార్గాన్ని అనుసరిస్తున్నారుఇస్లాంను పరిరక్షించేందుకు అల్లాహ్ ప్రసన్నత కోసం మదీనా నుండి కర్బాలాకు వచ్చి యుద్ధంలో వీరమరణం పొందిన వీరి త్యాగలను స్మరించుకుంటు ప్రతి సంవత్సరం జరుపుకునే పండుగ మొహర్రం. దివ్య ఖురాన్ ప్రకారం దైవ ప్రేమ ముందు సకల ప్రేమలను ఎలాంటి అరమరికలు లేకుండా త్యాగం చేసిన వాడే నిజమైన ముస్లిం. మొహరం పండుగ అటువంటి ఓ తర్పణాన్ని మనకు గుర్తు చేస్తుంది. మొహరం పండుగ మనకు ఆ మహనీయుల త్యాగనిరతిని ఒక్కో ఆచరణను గుర్తుచేస్తూ మనకుఆదర్శప్రాయంగానిలిచివున్నాయి. మొహర్రం నెలలో మొదటి పదిరోజులు ముస్లింలుఎలాంటిఆడంబరాలు,శుభకార్యలు చేయడానికి ఇష్టపడరు. మొహర్రం 9,10 తేదిలలో ఉపవాసాలు పాటించి హజ్రత్ హుస్సేన్ మనశ్శాంతి కోసం ప్రార్థన చేస్తారు. చివరి రోజు షహదత్ నాడు తమ ఇళ్లలో తయారు చేసిన షర్బత్(తీయని క్షీర పానీయం)ను కొత్త కుండలో పోసి పిల్లలు పెద్దలకు పంచుతారు. జమ్మికుంట పట్టణంతో పాటు బిజీగిర్ షరీఫ్,మడిపల్లితనుగుల వావిలాల,మాచనపల్లి కోరపల్లి తదితర గ్రామంలో పీర్లును (ఆలం) అషురుఖానా (సావడి)లో ప్రతిష్టిస్తారు. అదే ప్రాంగణంలో అగ్నిగుండం (అలావా) ఏర్పాటు చేస్తారు షహదత్ రోజున పీర్లును చెరువులో నిమజ్జనం చేస్తారు అయితే మొహర్రం నెల పట్ల సామాన్య ప్రజల్లో కొన్ని అపోహలు,మూఢాచారాలు నెలకొన్ని ఉన్నాయి. ఈనెల మొహర్రం పదో తేదీన హజ్రత్ ఇమామ్ హుస్సేన్ (రజి)అమరగతులైన రోజును పురస్కరించుకొని పీర్లును ఎత్తడం,మాతం చేయడం గుండెలు బాదుకోవడం పెడబొబ్బులు పెట్టి ఏడవడం,నిప్పుల్లో దూకడం మొదలైనవి చేస్తుంటారుఆయన ఏ ఉద్దేశం కోసం అయితే అమరగతి పొందారో ఆ విషయాన్ని విస్మరించి,ఇలాంటి అర్థం పర్థం లేని ఆచారాల్లో చిక్కుకుపోతున్నారు. దైవ మార్గం అమరగతి పొందిన వారు సజీవులని దివ్య ఖురాన్ లో పేర్కొనడం జరిగిందికాబట్టి జీవించి ఉన్న వారికి మాతం (గుండెలు బాదుకోవడం) చేయకూడదు. పీర్లును ఎత్తడం ఊరేగించడం దట్టీలు సమర్పించడం మొదలైనవి షిర్క్ (బహుదైవారాధన) కిందికి వస్తుంది. మొహర్రం నెలలో పెళ్లిళ్ల జరుపకూడదని అంటుంటారు. ఇది కూడా మూఢనమ్మకమే. అన్ని నెలలు,అన్ని దినాలు దైవానివే,అన్ని మంచి రోజులే. ఇస్లాంలో మూఢాచారాల కుమూఢనమ్మకాలకు చోటు లేదు. కాబట్టి ముస్లింలు ఈ విషయాన్ని గుర్తించి వారి ధార్మిక బాధ్యతను గుర్తెరిగి మహా ప్రవక్త ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహివసల్లం చూపిన మార్గాన్ని అనుసరించినట్లయితే నిజమైన లోకకళ్యాణం జరుగుతుంది.

# సమస్యల వలయాల్లో సరస్వతి నిలయాలు...?

- భువనగిరి కేజీబీవీలో నీటి కొరత..
- అధికారులు వచ్చి వెళుతున్నా- సమస్యలు యథాతథం.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 25** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీలో ఉన్న కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం సమస్యలతో సతమతమౌతుంది. సుమారు 300 మంది బాలికలు విద్యనభ్యసిస్తున్న విద్యాలయంలో నీటి సరఫరాకు సంబంధించిన శాశ్వత పరిష్కారం అధికారులు చేయలేక పోతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు , బాలల హక్కుల సంఘం నాయకులు ఆరోపిస్తున్నారు. గతంలో నీటి కొరత తీవ్రంగా ఉందని గుర్తించిన అప్పటి భువనగిరి ఆర్డీవో భూపాల్ రెడ్డి , ప్రభుత్వ నిధులతో బోరు వేయించారు. ఆ బోరు వర్షా కాలంలో సరిపడా నీటిని అందిస్తున్నా , ఎండా కాలంలో మాత్రం నీటి తిప్పలు తప్పడం లేదు. పాఠశాల ప్రారంభ మై వారం రోజుల గడుస్తున్నాయి. ఎండలు ఎక్కువగా ఉండడం , వర్షాలు పడక పోవడంతో నీటి సమస్యలు ఎక్కువ అవుతున్నాయి. విద్యార్థులు కాలకృత్యాలు తీర్చుకునేందుకు,స్నానాలు చేయడానికి తగినన్ని నీళ్లు లేకపోవడంతో స్నానాలు చేయడం లేదు. ఒకవైపు విపరీతమైన ఎండలు , మరొకవైపు నీటి కొరతతో కొందరు విద్యార్థులు సిక్ లీవ్ పెట్టుకుని ఇళ్ళకు వెళుతున్నారు. మున్సిపల్ అధికారులు ఇందిరమ్మ కాలనీ వాసులకు , కేజీబీవీ పాఠశాలకు వేరువేరుగా ట్యాంకర్ల కేటాయించినా అవి సక్రమంగా నీటి సరఫరా చేయడం లేదని ఆరోపణలు వినబడు తున్నాయి. మండల స్థాయి అధికారుల నుంచి జిల్లా కలెక్టర్ వరకు అనేక మంది అధికారులు పాఠశాల పర్యవేక్షణ పేరుతో సందర్శించినా , నీటి సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బాలికలకు నీటి వసతి కల్పించాలని బాలికలు , బాలల హక్కుల సంఘం నాయకులు కోరుతున్నారు.

# పేదల కోసం దేశవ్యాప్తంగా భూసంస్కరణ చట్టం అమలు చేయాలి సిపిఎం డిమాండ్



**గరిడేపల్లి ప్రజావాణి జూన్ 25** గరిడేపల్లి అబ్బిరెడ్డిగూడెం గ్రామంలో సిపిఎం పార్టీ ప్రాంతీయ జనరల్ బాడీ సమావేశం పందిరి వీరారెడ్డి అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ మాట్లాడుతూ పౌర హక్కులు కనీస వేతన చట్టం ఉపాధి హామీ చట్టం లాంటి అనేక చట్టాలు సాధించడంలో సిపిఎం పార్టీ కీలక భూమిక పోషించిందని యాకూబ్ అన్నారు దేశంలో అనేక చట్టాలు సాధించినప్పటికీ స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు అయిన గడిచిన పాలక వర్గాలు అనుసరించిన విధానాల ఫలితముగా నేటికీ పేదలు మరింత పేదలుగా దిగజారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు నేటికి 70 శాతం మంది ప్రజలు ఉండటానికి సరైన ఇల్లు కట్టుకోవటానికి ఒంటినిండా బట్ట జబ్బు వస్తే శరీర వైద్యం తమ పిల్లలకు విద్య అందుబాటులో లేక కార్మికులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు ప్రైవేట్ స్కూల్లో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తుంటే పాలకవర్గాలు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నాయని అన్నారు తమ అధికారం కోసం అనేక వాగ్దానాలు చేసి అవి అమలు నోచుకోలేదు రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలతో ఉపాధి కార్మికులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12000 ఇవ్వాలని ప్రతి 2500 గృహ నీ పింఛను లాంటి పథకాలు అమలుకు లోచుకోలేదని అన్నారు దేశవ్యాప్తంగా వామపక్షాల ఒత్తిడితో సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నీరుగారిస్తుందని అన్నారు గ్రామీణ పేదలకు చేతినిండా పని లేక వలస బాట పట్టారని అన్నారు ఈ సామాజిక సమస్యలతో పాటు ఇల్లు స్థలాలు కోసం సమరశీల పోరాటాలు నిర్వహించిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు సంవత్సరానికి ఐదు గ్యాస్లు ఉచితంగా ఇస్తామని 1100 రూపాయలు అమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మాదా అన్నయ్య భద్రమ్మ చిలకపత్తిని విజయ్ అనంత్ నరసయ్య పద్మ ఎల్ సంతోష్ నరసింహా రిజ్వాన సైదమ్మ ఎస్ కే బీబులు సుందరమ్మ వాణి వడ్డేపూడి బాబు జి పెంటయ్య తదితరులు పాల్గొన్నారు

# సుందిల్లలో ఘనంగా ప్రారంభం కానున్న పెద్దమ్మ తల్లి బోనాలు

- ముదిరాజులు బోనాల జాతరను విజయవంతం చేయాలి.
- ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సుంకరి రవి పిలుపు.



**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి జూన్ 25**సుందిల్ల గ్రామంలో పెద్దమ్మ తల్లి బోనాల మహోత్సవాలు అంగరంగ వైభవంగా ఈ నెల 28వ తేదీ నుంచి వైభవంగా ప్రారంభం కానున్నాయి.గ్రామ ప్రజలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతరను విజయవంతం చేయాలని ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సుంకరి రవి,ఉపాధ్యక్షుడు బేతి నర్సయ్య, ముదిరాజ్ సంఘం క్యాసియర్ అనవేన సంపత్ కుమార్,కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు.ప్రతి ఏడాది ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించే పెద్దమ్మ తల్లి బోనాలు ఈసారి కూడా ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆయన తెలిపారు.గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని ఉండగా,భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. జాతర కార్యక్రమాల్లో భాగంగా జూన్ 28న పోచమ్మ బోనాలు,జూన్ 29న జోగు తిరుగు కార్యక్రమం,జూలై 1న పెద్దమ్మ తల్లి బోనాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. అనంతరం జూలై 2న బలి కార్యక్రమంతో బోనాల ఉత్సవాలు ముగియనున్నాయి.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, యువకులు,మహిళలు, భక్తులు అందరూ ఐక్యంగా పాల్గొని జాతరను విజయవంతం చేయాలని సుంకరి రవి కోరారు.పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామంలో సుఖశాంతులు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని భక్తులు ఆకాంక్షిస్తున్నారు. గ్రామమంతా పండుగ శోభను సంతరించుకుంటూ బోనాల సంబరాలకు సిద్ధమవుతోంది.

# రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు...

- 12 జిల్లాలకు ఎల్లో అలర్ట్.




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 25** వానలకోసం ఎదురు చూస్తున్న రైతన్నలకు వాతావరణ శాఖ గుడ్ న్యూస్ చెప్పింది. రానున్న రెండు రోజులు తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురవనున్నాయి. తెలంగాణ లోని సగం జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని అంచనా వేసింది. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు , మెరుపు , ఈదురుగాలులతో కూడిన వానలు పడొచ్చని తెలపింది. ఇక హైదరాబాద్ సిటీ విషయానికి వస్తే పొద్దంతా వాతావరణం పొడిగా ఉండి సాయంత్రం రాత్రి వేళల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాష్ట్రం లోని పలు జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఎల్లో అలర్ట్ జారీ చేసింది.బి కొత్తగూడెం , ఖమ్మ , నల్లగొండ , సూర్యాపేట జిల్లాలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలకుకురుస్తాయని అంచనా వేస్తూ ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇక ఆదిలాబాద్ , కొమురం భీం ఆసిఫాబాద్ , మంచిర్యాల , నిర్మల్ , నిజామాబాద్ , జగిత్యాల , రాజన్న సిరిసిల్ల , కరీం నగర్ , పెద్దపల్లి , జయ శంకర్ భూపాలపల్లి , ములుగు , భద్రాద్రి కొత్త గూడెం జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు , మెరుపులతో గంటకలు 30 కి.మీల నుంచి 40 కి.మీ వేగంతో ఈదురుగాలులతో మోస్తరు నుంచి భారీ వర్షం పడుతుందని తెలిపింది. మహబూబాబాద్ , వరంగల్ , హన్మకొండ , జనగాం , సిద్ధిపేట , యాదాద్రి భువనగిరి , రంగారెడ్డి , హైదరాబాద్ , మేడ్చల్-మల్కాజిగిరి , వికారాబాద్ , సంగారెడ్డి , మెదక్ , కామారెడ్డి జిల్లాల్లో కూడా అక్కడక్కడా వానలు పడే ఛాన్స్ ఉందని ఐఎండీ అంచాన వేసింది.

# మండలంలో ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ ప్రక్రియ ప్రారంభం



**చిలుకూరు జూన్ 25(ప్రజావాణి):** చిలుకూరు మండలం నారాయణపురం లో బీఎల్ఓలు ఇంటింటికి తిరిగి ఎన్యూమరేషన్ ఫారాలు పంపిణీ ప్రక్రియ ప్రారంభించారు. కేంద్ర ఎన్నికల సంఘం (సర్)జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం జూన్ 25 నుంచి బూత్ స్థాయి అధికారులు ప్రతి ఓటర్ కు ఒక జత ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ చేసి జూలై 24 లోగా ఫారంపై సంబంధిత ఓటరు పేరు,ఎపిక్ కార్డు సంఖ్య,చిరునామా,ఫోటో తదితర వివరాలతో తిరిగి సమర్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి రేణుక, కీసర భారతి,సాకి పారతమ్మ సుశీల పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ సమగ్ర సర్వేలో పాల్గొన్న పీసీసీ కార్యదర్శి...

- పాలకుర్తి నియోజకవర్గ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 25**యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీ 10వ వార్డులో గల 94 , 95 , 96 బూతులలో సమగ్ర సర్వేలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పిసిసి కార్యదర్శి పాలకుర్తి నియోజకవర్గ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ వార్డు కౌన్సిలర్ బింగి నరేష్. ఈ సందర్భంగా ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం నేటి నుండి ప్రారంభమైంది. సమగ్ర సర్వే కార్యక్రమంలో భాగంగా గురువారం రోజు వార్డులో ప్రతి ఇంటింటికీ బిఎల్ఓ , బిఎల్ఏలు కలిసి ఎనిమిరేషన్ ఫామ్ ఇస్తారు. అర్హత గల ఓటర్లను తొల గించకుండా చనిపోయిన వారి ఓటర్లను రెండుగా నమోదైన ఓటర్లను తొల గించడమే ఎస్ఐఆర్ లక్ష్యం. అర్హులైన ప్రతి ఓటరు దీన్ని సద్వినియోగం చేసుకోగలరన్నారు. ఈ కార్యక్రమంలో 26వ వార్డు కౌన్సిలర్ రాజు , బిఎల్ఏ మమ్మద్ అమానుతుల్లా , మోత్కూరి శ్రీనివాస్ , ఎంఎస్ రెడ్డి , జెట్ట రాము తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్



**దేవరకొండ ప్రజావాణి ప్రతినిధి జూన్ 25**ఈ రోజు గుడిపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్రం చేపటినట్టువంటి (sir) special intensive rivision ప్రత్యేక సమగ్రా సవరణ కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఓటర్ వివరాలు మరియు ధృవీకరణ మార్పులు కొత్త వివరాలు నమోదు గురుంచి గుడిపల్లి సర్పంచ్ ఆధ్వర్యంలో ఓటర్లకు ు×= ఫామ్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమాలో అసిస్టెంట్ ఎలక్ట్రోలర్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ దీవెన మధుహాసిని, సూపర్వైజర్ MD ఫహాద్అలీ ఆపరేటర్ వివేక్ BLO ఎర్ర అలివేలు గుడిపల్లి గ్రామ కార్యదర్శి విజయ్ రెడ్డి ఏడవ వార్డు సభ్యులు ఎర్ర వంశీకృష్ణ గ్రామ ఓటర్లు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఎస్ఐఆర్‌పై అప్రమత్తంగా ఉండాలి: అధికారుల హెచ్చరిక...!

- ఎస్ఐఆర్ వ్యవహారంలో నిఘా పెంచాలి, నిర్లక్ష్యం వద్దు జాగ్రత్త అవసరం.
- అప్రమత్తంగా ఉండాలి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.



**సిరిసిల్ల జిల్లా //వేములవాడ // జూన్ -25 (ప్రజావాణి) ఆర్ సి ఇంచార్జ్, తాటిపల్లి నరసింహ స్వామి.**ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు వేములవాడ అర్బన్ మండలం చింతల్ఠన గ్రామంలో బూత్ లెవల్ ఏజెంట్లకు (బీఎల్ఏలు) నిర్వహించిన అవగాహన సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు..ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, గతంలో 2002లో చేపట్టిన ఓటరు జాబితా సవరణ కార్యక్రమం తరహాలోనే ప్రస్తుతం ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. బీఎల్ఏలు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు...ప్రతి ఓటరు తమ ఓటు పేరు బీఎల్ఓల వద్ద ఉన్న ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు సామాజిక బాధ్యతగా గ్రామాల్లో ప్రజలకు ఓటరు జాబితాపై అవగాహన కల్పించాలని తెలిపారు..ఎన్నికల సంఘం అనుమానాస్పద లేదా పరిశీలన జాబితాలో చేర్చిన ఓట్లకు సంబంధించి ఆయా ఓటర్లకు బీఎల్ఏలు సమాచారం అందించాలని అన్నారు. ఓటరు జాబితాలో ఏదైనా కారణంతో పేరు లేకపోతే, సంబంధిత దరఖాస్తు ఫారాన్ని నింపి గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులకు సమర్పించేలా ప్రజలకు మార్గనిర్దేశం చేయాలని సూచించారు..గల్ఫ్ దేశాలకు వెళ్లిన వారు, విదేశాల్లో చదువుకుంటున్న వారి వివరాలను కుటుంబ సభ్యులు బీఎల్ఏలకు అందించాలని చెప్పారు. అవసరమైతే కుటుంబ సభ్యులు అఫిడవిట్ రూపంలో సంబంధిత అధికారులకు వివరాలు సమర్పించాలని తెలిపారు.నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే అన్ని గ్రామాల్లో డప్పు చాటింపు, మైక్ ప్రకటనల ద్వారా ఓటరు జాబితా సవరణపై అవగాహన కల్పిస్తున్నామని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. అనేక గ్రామాల్లో ఇప్పటికే 80 శాతానికి పైగా ఓటరు మ్యాపింగ్ పూర్తయిందని తెలిపారు. ఇటీవల నియోజకవర్గ స్థాయిలో బీఎల్ఏలకు శిక్షణ శిబిరాలు కూడా నిర్వహించామని చెప్పారు.ఈ సందర్భంగా బీజేపీ ప్రశ్నించే గొంతులను అణచివేసేందుకు ప్రతిపక్షాలకు చెందిన ఓట్లను తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. బెంగాల్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో బీజేపీకి నచ్చని వారి ఓట్లను లక్షల సంఖ్యలో తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. తెలంగాణలో కూడా సుమారు 80 లక్షల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయకుండా తమ ఓటు జాబితాలో ఉందో లేదో వెంటనే తనిఖీ చేసుకోవాలని, ఓటు హక్కును కాపాడుకోవాలని విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

# హలో ఉప సర్పంచ్--చలో హైదరాబాద్





**వీర్నపల్లి జూన్ 25 ప్రజావాణి** :ఉప సర్పంచ్ చెక్ పవర్ పైన వస్తున్న వార్తలను ప్రభుత్వం వెంటనే ఖండించాలని ఉప సర్పంచులకు 5000 వేతనం,వార్డు సభ్యులకు 3000 గౌరవ వేతనం ప్రకటించాల,రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధి, స్థానిక సంస్థల బలోపేతం ఉప సర్పంచ్‌ల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న "హలో ఉప సర్పంచ్--చలో హైదరాబాద్" కార్యక్రమానికి వీర్నపల్లి గ్రామానికి చెందిన ఉప సర్పంచ్‌లు హైదరాబాద్‌కు బయలుదేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధిలో ఉప సర్పంచ్‌ల పాత్ర ఎంతో కీలకమని,తమ హక్కులు,బాధ్యతలు గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలను రాష్ట్ర ప్రభుత్వనికి తెలపడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ఉప సర్పంచ్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారని పేర్కొన్నారు.వీర్నపల్లి మండల ఉప సర్పంచ్‌లు గ్రామల ప్రజల ఆకాంక్షలను ప్రభుత్వానికి తెలియజేసి, గ్రామాభివృద్ధికి అవసరమైన నిధులు,సౌకర్యాలు స్థానిక సమస్యల పరిష్కారానికి సంబందించిన అంశాలను ప్రభుత్వానికి తెలియజేయడనికి చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతం కావాలని ఉపసర్పంచ్ లు ఆకాంక్షించారు.

# ప్రత్యేక సమగ్ర సవరణ ఓటరు జాబితాపై అవగాహన కార్యక్రమం



**బెజ్జంకి,జూన్ 25 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రత్యేక సమగ్ర సవరణ (సర్ ) ఓటరు జాబితాపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ముక్కిస కవిత, రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి పౌరుడు ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని బాధ్యతగా తీసుకుని, బీఎల్వోలు, బీఎల్ఏలకు పూర్తి సహకారం అందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటర్ మ్యాపింగ్ నమోదు చేసుకోవాలని,18 సంవత్సరాలు నిండిన యువత కొత్త ఓటరుగా తమ పేరును నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగాధర్ హరీష్, పంచాయతీ కార్యదర్శి కిషన్, పాలకవర్గ సభ్యులు పాకాల శ్రీనివాస్ రెడ్డి, లింగాల అర్జున్, సీఏ లావణ్య, ముక్కిస తిరుపతి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వేణు, పల్లె యేసు, అనుమాస శ్రీనివాస్ రెడ్డి, పాశం అనిల్, బోనగిరి దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి మానవహారం

- ఎస్సై క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలనపై మానవహారం నిర్వహించారు







**జమ్మికుంట జూన్ 25 (ప్రజావాణి)**అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గురువారం ఇల్లందకుంట మండల కేంద్రంలో ఎస్సై క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలనపై మానవహారం నిర్వహించారుఈ సందర్భంగా మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తిగతంగా కుటుంబ పరంగా సమాజానికి కలిగే దుష్పరిణామాలపై ప్రజలకు అవగాహన కల్పించారుయువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి తమ లక్ష్యాల సాధనపై దృష్టి సారించాలని సూచించారు గ్రామాల్లో ఎక్కడైనా మాదక ద్రవ్యాల విక్రయాలు లేదా వినియోగం జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ప్రజాప్రతినిధులు అధికారులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



బెజ్జంకి,జూన్ 25 (ప్రజావాణి)సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలోని తిమ్మాయపల్లిలో తాటికొండ సంతోష్--రాజేందర్ దంపతుల నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై నూతన గృహాన్ని ప్రారంభించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సాకారం చేస్తోందని, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి దశలవారీగా ఇళ్లు మంజూరు చేస్తామని, త్వరలోనే రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రక్రియ కూడా ప్రారంభం కానుందని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి సురక్షితమైన నివాసం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే బెజ్జంకి మండలంలోని పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. తమకు సొంతింటి కలను నిజం చేసినందుకు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణకు ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, మాజీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేని పోచయ్య, బైర సంతోష్, ఒంటెల సంపత్ రెడ్డి, జెల్ల ప్రభాకర్, రావుల నర్సయ్య, బోనగం రమేష్, కత్తి రమేష్, గుండారం గ్రామ శాఖ అధ్యక్షుడు అమరాజు ప్రశాంత్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధిక ఫీజులు, నోట్‌బుక్స్ పేరుతో తల్లిదండ్రులపై భారం వేయొద్దు

- విద్యార్థి జేఏసీ నాయకుడు బెజ్జంకి దిగంబర్



మంథని నియోజక వర్గం, జూన్ 25, ప్రజావాణి: మంథని పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేయడం, తమ వద్దనే పుస్తకాలు, నోట్‌బుక్స్ కొనుగోలు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి తీసుకురావడం బాధాకరమని విద్యార్థి జేఏసీ నాయకుడు బెజ్జంకి దిగంబర్ అన్నారు. చదువు హక్కుగా ఉండాలి గానీ, కొనుగోలు చేసే వస్తువుగా మారకూడదని పేర్కొన్నారు. పేద, వ్యవసాయ కుటుంబాలకు చెందిన తల్లిదండ్రుల నుంచి ఈ అంశంపై అనేక ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. వెంటనే ప్రైవేట్ పాఠశాలలు ఈ విధానాన్ని నిలిపివేసి తల్లిదండ్రులకు సహకరించాలని కోరారు. లేని పక్షంలో ఈ విషయాన్ని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) దృష్టికి తీసుకెళ్లి చర్యలు కోరనున్నట్లు హెచ్చరించారు.

# పది లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులు

- సర్పంచ్ శశిరేఖ యాదయ్య తో కలిసి పనులు ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి





షాద్ నగర్ ప్రజావాణి జూన్ 25: నియోజకవర్గం లోని కేశంపేట మండలం పాపిరెడ్డి గూడ గ్రామంలో 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు కేశంపేట మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి తెలిపారు. గురువారం గ్రామ సర్పంచ్ శశిరేఖ యాదయ్య తో కలిసి పనులు ప్రారంభించినట్లు వివరించారు. గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎంతగానో సహకారం అందిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేస్తుందని వివరించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి రఘు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుండె రాణి, అబ్బి సుందరయ్య, మాజీ సర్పంచ్ శివయ్య, వార్డు సభ్యులు బాలకృష్ణ, రవి, సురేష్, నందు, రామకృష్ణ, శ్రీను. మరియు తాండ్ర శ్రవణ్ రెడ్డి, కృష్ణారెడ్డి, శంకర్, సత్యం, యాదయ్య, రఘు, బాలరాజ్, నర్సింలు, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి ఆపరేషన్ విజయవంతం






రామగిరి,మన సమగ్ర ప్రజావాణి జూన్ 25:బుధవారంపేటలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం ద్వారా రేకుర్తి కంటి ఆసుపత్రిలో కంటి ఆపరేషన్ చేయించుకున్న లబ్ధిదారులు గురువారం స్వగ్రామానికి చేరుకోగా వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు లయన్.డా. శరణ్య యాదవ్, ఉపాధ్యక్షుడు లయన్. బుద్ధార్తి బుచ్చన్న,ఐ విజన్ ప్రోగ్రామ్ ఇంచార్జి లయన్. గంట వెంకటరమణ రెడ్డి, బుధవారంపేట గ్రామ సర్పంచ్ కన్నూరి రవీందర్,ఉప సర్పంచ్ బుద్ధార్తి విజయ తదితరులు లబ్ధిదారులను కలిసి అభినందించారు. అనంతరం వారికి బ్లడ్ ప్యాకెట్స్ అందజేయడం జరిగింది. లయన్స్ క్లబ్ జిల్లా కమిటీ చైర్ పర్సన్ మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ...కంటి ఆపరేషన్ పొందిన వారికి ఉచిత రవాణా,వైద్య సేవలు, ఆపరేషన్,మందులు,ఇతర అన్ని సౌకర్యాలను పూర్తిగా ఉచితంగా అందించామని తెలిపారు. ఈ అవకాశాన్ని కల్పించి పేద ప్రజలకు చూపు వెలుగును అందించేందుకు సహకరించిన రేకుర్తి హాస్పిటల్ చైర్మన్ ప్రకాష్ హెళ్ల,వైస్ చైర్మన్ చిదుర సురేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ..మాకు అన్ని సౌకర్యాలు కల్పించి పూర్తిగా ఉచితంగా కంటి ఆపరేషన్ చేయించి,మళ్లీ స్పష్టమైన చూపును అందించారు. మా జీవితాల్లో వెలుగు నింపిన లయన్స్ క్లబ్ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు. ఇలాంటి సేవలు మరెంతో మందికి అందాలని కోరుకుంటున్నామని ఆనందం వ్యక్తం చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో భవిష్యత్తులో కూడా పేద,నిరుపేద ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు క్లబ్ ప్రతినిధులు తెలిపారు. మీ గ్రామంలో కూడా ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయాలనుకుంటే 90142 55745,98496 55990 లకు సంప్రదించండి.

# ఎస్ఐఆర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో పాల్గొన్న ప్రభుత్వ విప్...

- ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య.



యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 25యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ఓటరు జాబితాల ప్రత్యేక పరిశీలన ప్రక్రియను ఆయన పరిశీలించారు. పట్టణం లోని 142 , 144 బూత్ లలో సాధారణ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఓటరు జాబితాలను విప్ ఐలయ్య పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితా లో నమోదు కావడం , మరణించిన వారి పేర్లు లేదా ఇతర ప్రాంతాలకు మారిన వారి వివరాలను సరి చేయడం వంటి అంశాల పై అధికారులకు సూచనలు చేశారు. ఓటరు జాబితా ఎన్నికల ప్రక్రియకు పునాది అని పేర్కొన్న బీర్ల అయిలయ్య , ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ఖచ్చితమైన ఓటరు జాబితా ఎంతో అవసరమన్నారు. అర్హులైన ప్రతి పౌరుడు తన పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలని , అవసరమైతే కొత్తగా నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే , ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా , నిష్పక్షపాతంగా నిర్వ హించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతి నిధులు , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా యాంటీ-డ్రగ్ అవేర్‌నెస్ సదస్సు...!

- విద్యార్థులకు దిశానిర్దేశం చేసిన వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు
- మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు, యువత కీలక పాత్ర పోషించాలి: డీఎస్పీ
- పాఠశాల ఆవరణలో భారీ మానవహారం.. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా విద్యార్థుల ప్రతిజ్ఞ
- ఆకట్టుకున్న పోస్టర్ పెయింటింగ్స్ ప్రదర్శన
- డ్రగ్స్ సమాచారముంటే తెలంగాణ ఈగల్ ఫోర్స్ హెల్ప్‌లైన్ 8712671111 కు తెలపండి







సిరిసిల్ల జిల్లా //వేములవాడ // జూన్ -25 (ప్రజావాణి) ఆర్ సి ఇంచార్జ్, తాటిపల్లి నరసింహ స్వామి.రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల వేదికగా యాంటీ-డ్రగ్ అవేర్‌నెస్ వీక్ (మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన వారోత్సవాలు) కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ ప్రత్యేక ఆదేశాల మేరకు, మత్తు పదార్థాల వల్ల సమాజానికి జరుగుతున్న నష్టాలపై ప్రజల్లో, ముఖ్యంగా విద్యార్థి లోకంలో విస్తృత చైతన్యం తీసుకురావాలనే సంకల్పంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ విశేష కార్యక్రమానికి వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. పాఠశాల ప్రాంగణంలోనే విద్యార్థులందరినీ ఒకచోట చేర్చి భారీ మానవహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులంతా ఏకతాటిపై నిలిచి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా, డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకై గట్టిగా యాంటీ-డ్రగ్ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలోనే విద్యార్థులు మాదకద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక దుష్పరిణామాలను కళ్లకు కడుతూ వినూత్న రీతిలో ప్రదర్శించిన సామాజిక నాటికలు అక్కడికి వచ్చిన వారిని ఎంతగానో ఆలోచింపజేశాయి. అదేవిధంగా డ్రగ్స్ మహమ్మారి యువత జీవితాలను ఎలా చిదిమేస్తుందో వివరిస్తూ విద్యార్థులు వేసిన పోస్టర్ పెయింటింగ్స్ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ?ఈ అవగాహన సదస్సులో వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు విద్యార్థులను ఉద్దేశించి సుదీర్ఘంగా ప్రసంగించారు. విద్యార్థులు, యువత దేశానికి అత్యంత కీలకమైన సంపద అని, దేశ ప్రగతి వారి చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. అలాంటి బంగారు భవిష్యత్తు ఉన్న యువత, కేవలం క్షణికానందం కోసం మత్తు పదార్థాల బారిన పడి తమ జీవితాలను అంధకారం చేసుకోవద్దని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్, గంజాయి వంటి అలవాట్ల వల్ల శారీరక ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా మానసిక సమతుల్యత దెబ్బతింటుందని, దీనివల్ల చదువుపై శ్రద్ధ తగ్గి, కెరీర్ నాశనమై చివరికి కన్నతల్లిదండ్రులను, కుటుంబాలను రోడ్డున పడేసే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. చదువుకునే వయసులో విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, ఆ లక్ష్యాల సాధన కోసమే నిరంతరం శ్రమించాలని అన్నారు. సమాజంలో ఎదురయ్యే చెడు స్నేహితుల ప్రభావం, సామాజిక ఒత్తిళ్లకు లోనై చాలామంది యువకులు ఇటువైపు మళ్లుతున్నారని, కాబట్టి ప్రతి విద్యార్థి మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా గట్టి మానసిక ధైర్యాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల వినియోగం, రవాణా, విక్రయాలకు పాల్పడితే ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం ఎలాంటి కఠినమైన జైలు శిక్షలు ఉంటాయో, చట్టపరమైన కేసులు నమోదైతే భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు ఎలా కోల్పోతారో విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. కేవలం విద్యార్థులే కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా నిరంతరం పిల్లల ప్రవర్తనను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. సమాజంలో ఎక్కడైనా గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల విక్రయాలు, రవాణా జరుగుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే తెలంగాణ ఈగల్ ఫోర్స్ హెల్ప్‌లైన్ నంబర్ 8712671111 కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను అత్యంత రహస్యంగా ఉంచుతామని, సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్, సబ్ ఇన్స్పెక్టర్ వెంకటరాజం మాట్లాడుతూ యువతను పట్టి పీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని రూపుమాపడానికి గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలు, కళాశాలల్లో విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు యువత బాగుండాలనే తపనతో పోలీస్ శాఖ ఈ కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా చేపడుతోందని, వీటికి ప్రజల నుండి పూర్తి సహకారం అందాలని కోరారు. ఈ విస్తృత అవగాహన సదస్సులో హనుమాజీపేట గ్రామ సర్పంచ్ జంకె మధు, ఉప సర్పంచ్ అవునూరి శంకరవ్వ శంకరయ్య, వేములవాడ రూరల్ మండల విద్యాధికారి కిషన్,ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీకాంత్ రావు , ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది రాజశేఖర్, సతీష్, విద్యార్థులు మరియు గ్రామస్థులు పాల్గొని పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు శాతం పెంచాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.
- ఎఫ్ఆర్ఎస్ నమోదు పకడ్బందీగా చేపట్టాలని ఆదేశం.
- గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందేలా ప్రత్యేక చర్యలు.
- జులై 1న తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి సూచనలు స్వీకరించాలి.
- సీపీడీవోలు,సూపర్‌వైజర్లతో సమీక్ష.





పెద్దపల్లి, మన సమగ్ర ప్రజావాణి జూన్ 25జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు శాతాన్ని పెంచడంతో పాటు వారికి నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సీపీడీవోలు,అంగన్‌వాడీ సూపర్‌వైజర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల హాజరు శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని,ఎఫ్ఆర్ఎస్ ద్వారా హాజరు నమోదును పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు హాజరయ్యే ప్రతి చిన్నారికి నాణ్యమైన భోజనం,పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గర్భిణులు,బాలింతలకు పాలు,కోడిగుడ్లు తదితర పోషకాహారాన్ని నిబంధనల ప్రకారం క్రమం తప్పకుండా అందించాలని తెలిపారు. గర్భిణీ మహిళలు అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చి అక్కడే భోజనం చేసే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని, వారికి పాలు,కోడిగుడ్లు తదితర పోషకాహారాన్ని నిబంధనల ప్రకారం క్రమం తప్పకుండా అందించి మాతా, శిశు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. బాలింతలకు కూడా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం సకాలంలో అందేలా పర్యవేక్షించాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు. చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక విద్యతో పాటు ఆటపాటల ద్వారా అభ్యాసం జరిగేలా అంగన్‌వాడీ టీచర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పిల్లలకు అవసరమైన ఆట వస్తువులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సోమవారం అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా అయ్యే ఆహార పదార్థాలను తప్పనిసరిగా తనిఖీ చేసి నాణ్యతను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. చిన్నారులకు బాలామృతంతో పాటు అందించాల్సిన అన్ని పౌష్టికాహార పదార్థాలు సక్రమంగా అందేలా పర్యవేక్షించాలని సూచించారు. జులై 1న అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిదండ్రుల సమక్షంలో సమావేశాలు నిర్వహించి, పిల్లల ఆరోగ్యం, పోషకాహారం,హాజరు, విద్యాభివృద్ధిపై వారి సూచనలు, సలహాలు స్వీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. పిల్లల బరువును క్రమం తప్పకుండా నమోదు చేసి ఎదుగుదలను పర్యవేక్షించాలని, పోషకాహార లోపం ఉన్న చిన్నారులను గుర్తించి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా,శిశు సంక్షేమ శాఖ అధికారి కాళిందిని , సీపీడీవోలు,అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయ స్థాపన

- బుసిరెడ్డి పాండురంగారెడ్డి,తండు సైదులు గౌడ్,





ప్రజావాణి మాడుగులపల్లి జూన్ 25మాడుగులపల్లి మండల పరిధిలోని గజలాపురం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్మించే శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయ శంకుస్థాపన కార్యక్రమానికి గురువారం ముఖ్య అతిథులుగా బుసిరెడ్డి పాండురంగారెడ్డి,తండు సైదులు గౌడ్, లు పాల్గొని భక్తిశ్రద్ధల మధ్య భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించేందుకు దేవాలయాలు ముఖ్యపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. భక్తుల సహకారంతో దేవాలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు గ్రామ ప్రజలు,యువకులు, కౌడిన్య దళం గజలాపురం, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆగస్టు మొదటివారం నాటికి యాతాలకుంట టన్నెల్ పనులు పూర్తి చేయాలి

● జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో కీలక భాగమైన యాతాలకుంట టన్నెల్ నిర్మాణం, లైనింగ్ పనులను ఆగస్టు మొదటివారం నాటికి పూర్తిచేసి గోదావరి జలాలను రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. గురువారం సత్తుపల్లి మండల పరిధిలో నిర్మాణంలో ఉన్న యాతాలకుంట టన్నెల్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ సందర్శించారు. టన్నెల్ లోపలికి నడుచుకుంటూ వెళ్లి పనుల పురోగతి, లైనింగ్ నిర్మాణం, భద్రతా ప్రమాణాలు, నాణ్యత నియంత్రణ చర్యలను పరిశీలించారు. అనంతరం ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించి పనుల వేగంపై ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ యాతాలకుంట టన్నెల్ నిర్మాణ పనులను ఆగస్టు మొదటివారం నాటికి పూర్తి చేసేలా కార్యాచరణ చేపట్టాలని అధికారులకు సూచించారు. యాతాలకుంట టన్నెల్ పూర్తి కావడం ద్వారా సత్తుపల్లి ట్రంక్ కాలువకు గోదావరి జలాలు చేరి సత్తుపల్లి నియోజకవర్గంలోని వేలాది ఎకరాలకు సాగునీరు అందే అవకాశం కలుగుతుందని తెలిపారు. టన్నెల్ పూర్తయిన వెంటనే రుద్రాక్షపల్లి, బేతుపల్లి ప్రాంతాలతో పాటు ఎన్టీఆర్ ప్రధాన కాలువకు నీటి సరఫరా సులభతరం అవుతుందని తెలిపారు. రాజీవ్ లింక్ కాలువ ద్వారా గోదావరి జలాలను వైరా ప్రాజెక్టుకు తరలించి ఆయకట్టు రైతులకు నీటి కొరత లేకుండా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా ఖమ్మం జిల్లాతో పాటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కూడా వ్యవసాయాభివృద్ధికి విశేష అవకాశాలు ఏర్పడతాయని వివరించారు.యాతాలకుంట టన్నెల్ పూర్తయితే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అదనంగా సుమారు లక్ష ఎకరాలకు సాగునీటి సౌకర్యం అందుబాటులోకి వస్తుందని కలెక్టర్ తెలిపారు. దీంతో రైతులు పంటలు సాగు చేసే అవకాశం కలుగుతుందని, వ్యవసాయ ఉత్పాదకతతో పాటు రైతుల ఆదాయం కూడా గణనీయంగా పెరుగుతుందని పేర్కొన్నారు.టన్నెల్ నిర్మాణ పనులు ప్రారంభమైన నాటి నుంచి ఇరిగేషన్ శాఖ అధికారులు, నిర్మాణ సంస్థ సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారని, మరింత వేగంపెంచి మిగిలిన లైనింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. రెండు వైపులా అదనపు యంత్రాలు, సిబ్బందిని వినియోగించి పనులను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు.పనుల అమలులో ఎదురయ్యే సాంకేతిక, పరిపాలనా లేదా ఇతర సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్ణీత గడువు దాటకుండా పనులు పూర్తిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వచ్చే వర్షాకాలానికే గోదావరి జలాలు బేతుపల్లి చెరువు, సత్తుపల్లి ఆయకట్టు ప్రాంతాలకు చేరేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.టన్నెల్ నిర్మాణ సమయంలో నీటి ప్రవాహానికి ఎటువంటి ఆటంకం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పనుల ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడరాదని, నిర్దేశిత సాంకేతిక ప్రమాణాలు, ఇంజినీరింగ్ నిబంధనలను పూర్తిస్థాయిలో పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ టన్నెల్ అండ్ సేఫ్టీ కార్యదర్శి కల్నల్ పరిక్షిత్ మెహ్రా, చీఫ్ ఇంజనీర్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. కృష్ణ, ఇంజినీరింగ్ సిబ్బంది, నిర్మాణ సంస్థ ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో ప్రతి పౌరుడు భాగస్వామ్యం కావాలి

● డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి అందరం కృషి చేద్దాం కలెక్టర్ ప్రతీక్ జైన్

**మన సమగ్ర ప్రజావాణి జూన్ 25సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** రాజ్యాంగం కల్పించిన వజ్రాయుధం ఓటు హక్కు మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రజల్లో విస్తృత చైతన్యం అవసరం అని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. 2కె రన్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు ఎంత ముఖ్యమో, యువత భవిష్యత్తుకు మాదకద్రవ్యాల రహిత సమాజం అంతే అవసరమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు.ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితాల సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్-2026)పై ఓటర్లలో అవగాహన కల్పించడంతో పాటు మాదకద్రవ్యాలను నిర్మూలించాలన్న సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు జిల్లా కలెక్టరేట్ నుంచి ఐబీ గెస్ట్ హౌస్ వరకు గురువారం నిర్వహించిన 2కె రన్‌ను వారు జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరు జాబితాలో తన పేరు నమోదు చేసుకోవడం ప్రజాస్వామ్య బాధ్యత అని పేర్కొన్నారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ ప్రక్రియ ద్వారా ఓటరు జాబితాలను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందిస్తున్నామని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువకుడు, యువతి ఓటరుగా నమోదు కావాలని, చిరునామా మార్పులు, పేరు సవరణలు, ఇతర వివరాల నవీకరణ కోసం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని, ఎన్నికల ప్రక్రియపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడంలో ఖచ్చితమైన ఓటరు జాబితా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. నేటి నుంచి బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేస్తారని, ప్రజలు సరైన వివరాలను అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.అలాగే మాదకద్రవ్యాల దుర్వినియోగం సమాజానికి, ముఖ్యంగా యువతకు తీవ్రమైన ముప్పుగా మారుతోందని పేర్కొంటూ, డ్రగ్స్‌కు దూరంగా ఉండటం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, క్రీడలు, విద్య, సృజనాత్మక కార్యకలాపాల ద్వారా యువత తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు.జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాను అరికట్టడంలో పోలీసు శాఖకు ప్రజల సహకారం ఎంతో అవసరమని అన్నారు. మాదకద్రవ్యాల విక్రయం లేదా వినియోగంపై సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. యువత చెడు అలవాట్ల బారిన పడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్‌కు 'నో' చెప్పి ఆరోగ్యవంతమైన, బాధ్యతాయుతమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ 2కె రన్‌లో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, అదనపు కలెక్టర్ పాండు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత, సాంస్కృతిక సారథి కళాకారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.











# మున్సిపాలిటీలు జిహెచ్‌ఎంసిలో విలీనమవుతాయా? ప్రజల్లో నెలకొన్న సందేహాలకు చట్టపరమైన వివరణ: అడ్వకేట్ మాణిక్ యాదవ్



పటాన్‌చెరు, జూన్ 25 (ప్రజావాణి):పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో ఇటీవల ఎన్నికలు జరిగిన కొత్త మున్సిపాలిటీల భవిష్యత్తుపై సోషల్ మీడియా వేదికల్లో విస్తృతంగా చర్చ జరుగుతోంది. ముఖ్యంగా ఐదు మున్సిపాలిటీలలో నాలుగు మున్సిపాలిటీలు భవిష్యత్తులో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం అవుతాయనే ప్రచారం నేపథ్యంలో ప్రజల్లో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఈ అంశంపై చట్టపరమైన స్పష్టత అవసరమని న్యాయ నిపుణులు పేర్కొంటున్నారు. మున్సిపాలిటీలు జిహెచ్‌ఎంసిలో విలీనం కావాలా వద్దా అనే అంశం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసే అధికారిక జీవో (G.O.) మరియు గెజిట్ నోటిఫికేషన్ ఆధారంగానే నిర్ణయించబడుతుందని వారు తెలిపారు.మున్సిపాలిటీలు కొనసాగితే..ప్రస్తుతం ఉన్న మున్సిపాలిటీలు యథావిధిగా కొనసాగితే ఇటీవల ఎన్నికైన కౌన్సిలర్లు, చైర్మన్లు తమ పూర్తి పదవీకాలం వరకు కొనసాగుతారు. స్థానిక పరిపాలనలో ఎటువంటి మార్పు ఉండదు.జిహెచ్‌ఎంసిలో విలీనం జరిగితే..ఒకవేళ రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధంగా మున్సిపాలిటీలను రద్దు చేసి జిహెచ్‌ఎంసిలో విలీనం చేసే నిర్ణయం తీసుకుంటే, ఆ నిర్ణయం అమల్లోకి వచ్చిన వెంటనే సంబంధిత మున్సిపాలిటీల పాలకవర్గాలు రద్దవుతాయి. అనంతరం ఆయా ప్రాంతాల పరిపాలన ప్రత్యేకాధికారుల ఆధ్వర్యంలో కొనసాగుతుంది.చట్టం ఏమి చెబుతోంది? తెలంగాణ మున్సిపాలిటీస్ చట్టం--2019, సెక్షన్ 3 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వానికి మున్సిపాలిటీ సరిహద్దులను మార్చే, విస్తరించే లేదా పూర్తిగా రద్దు చేసే అధికారం ఉంది. ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ద్వారా మున్సిపాలిటీని రద్దు చేయవచ్చు.అలాగే జిహెచ్‌ఎంసి చట్టం--1955, సెక్షన్ 3 ప్రకారం కొత్త ప్రాంతాలను జిహెచ్‌ఎంసి పరిధిలోకి చేర్చే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. ఈ క్రమంలో రద్దైన మున్సిపాలిటీ ప్రాంతాలను జిహెచ్‌ఎంసిలో విలీనం చేయవచ్చు.కౌన్సిలర్లు, చైర్మన్ల పరిస్థితి?మున్సిపాలిటీ చట్టబద్ధంగా రద్దయిన తర్వాత ఆ సంస్థకు ఎన్నికైన కౌన్సిలర్లు, చైర్మన్ పదవులు కూడా రద్దవుతాయి. అనంతరం జిహెచ్‌ఎంసి ఎన్నికలు జరిగినప్పుడు మాత్రమే ఆయా ప్రాంతాలకు కొత్త ప్రజాప్రతినిధులు ఎన్నికవుతారు.రాజ్యాంగ పరంగా భారత రాజ్యాంగంలోని 7వ షెడ్యూల్ (స్టేట్ లిస్ట్ -- ఎంట్రీ 5) ప్రకారం స్థానిక సంస్థల ఏర్పాటు, రద్దు, సరిహద్దుల మార్పు వంటి అంశాలపై చట్టాలు చేసే పూర్తి అధికారం రాష్ట్ర ప్రభుత్వానికే ఉంది.అదే విధంగా 12వ షెడ్యూల్ మున్సిపాలిటీల విధులు, బాధ్యతలను నిర్దేశిస్తుంది. పట్టణ ప్రణాళిక, నీటి సరఫరా, పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణ, వీధి దీపాలు, ఉద్యానవనాల అభివృద్ధి, జనన--మరణాల నమోదు వంటి 18 ప్రధాన అంశాలు ఇందులో పొందుపరచబడ్డాయి.ప్రజలకు విజ్ఞప్తి సోషల్ మీడియా వేదికల్లో వస్తున్న ఊహాగానాలను నమ్మకుండా, రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసే అధికారిక ప్రకటనలు, జీవోలు, గెజిట్ నోటిఫికేషన్లను మాత్రమే ప్రామాణికంగా పరిగణించాలని నిపుణులు సూచిస్తున్నారు. మున్సిపాలిటీల విలీనం లేదా కొనసాగింపుపై తుది నిర్ణయం రాష్ట్ర ప్రభుత్వ అధికారిక ఉత్తర్వుల ద్వారానే వెలువడుతుందని స్పష్టం చేస్తున్నారు.

# హలో ఉపసర్పంచ్.. చలో హైదరాబాద్‌కు నంగునూరు ఉపసర్పంచ్‌ల మద్దతు



**ప్రజావాణి,నంగునూరు,జూన్ :25:**ఉపసర్పంచ్‌ల చెక్ పవర్‌ను తొలగిస్తున్నారనే వార్తలను ఖండిస్తూ, ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన రాష్ట్రస్థాయి నిరసన కార్యక్రమానికి నంగునూరు మండల ఉపసర్పంచ్‌లు పెద్దఎత్తున తరలివెళ్లారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్‌ల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే తప్పుడు ప్రచారాలను ప్రభుత్వం అరికట్టాలని, చెక్ పవర్‌ను యథావిధిగా కొనసాగిస్తున్నట్లు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అధికారిక ప్రకటన విడుదల చేయాలని వారు కోరారు. "హలో ఉపసర్పంచ్ --చలో హైదరాబాద్" నినాదాలతో నిరసన వ్యక్తం చేస్తూ తమ ఆవేదనను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు.రాష్ట్ర ఉపసర్పంచ్‌ల అధ్యక్షుడు బోట్ల కార్తీక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫోరం ముఖ్య కార్యదర్శి కోల శ్రీధర్ గౌడ్ నాయకత్వంలో నంగునూరు మండలానికి చెందిన ఉపసర్పంచ్‌లు శ్రీనివాస్, రాజేందర్, విక్రమ్, రమేష్, అశోక్, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డీఐసీసీ టీఎస్-ఐపాస్ సమావేశం...

● పాల్గొన్న పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఇతర అధికారులు.



**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 25** యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అధ్యక్షతన డీఐపీసీ , టీఎస్ ఐపాస్ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ సహా సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో జిల్లాలో కొత్త పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేసే అంశం పై చర్చించారు. టీఎస్-ఐపాస్ కింద వచ్చిన కొత్త పరిశ్రమల ప్రతి పాదనలను పరిశీలించి , అర్హత కలిగిన వాటికి త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను కోరడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న టి-ప్రైడ్ పథకం కింద ఎస్సీ , ఎస్టీకి చెందిన 12 మంది నిరు ద్యోగ యువతకు ప్రోత్సాహకంగా రూ. 35,00,000 మంజూరు చేయబడింది. ఈ పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి , ఆర్థికంగా ఆత్మ నిర్భరంగా మారేలా ప్రోత్స హిస్తున్నారు. ప్రభుత్వం పరిశ్రమల అభివృద్ధికి కట్టుబడి ఉందని తెలిపారు.

# గుంతల రోడ్డుతో అవస్థలు రాకపోకలకు ఇబ్బందులు



**రాయికల్: జూన్ 25(ప్రజావాణి)** రాయికల్ మండలంలోని మూటపల్లి నుండి కొత్తపేట గ్రామానికి వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు దాదాపు 3 కిలోమీటర్ల మేర పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది.రోడ్డంతా పెద్ద పెద్ద గుంతలతో నిండి ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది.గతుకుల రోడ్డుపై వెళితే వాహన ప్రమాదం ఉందని,ముఖ్యంగా రాత్రి సమయాల్లో ద్విచక్ర వాహనదారులు కిందపడి గాయపడు తున్న సంఘటనలు నిత్యం జరుగుతున్నాయని వాపోయారు.గత అనేక సంవత్సరాలుగా ఈ రోడ్డు పరిస్థితి ఇదే విధంగా ఉన్న స్పందించే నాయకులు, అధికారులు కరువయ్యారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ రోడ్డుపై రాకపోకలు సాగించే వాహనాలు తరచూ పాడవుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు.రోజూ కూలీ పనికి, వ్యవసాయానికి వెళ్లే రైతులు,విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.తక్షణమే ఆర్అండ్ బి అధికారులు స్పందించి రోడ్డును మరమ్మతులు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.లేని పక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరిస్తున్నారు.

# నందమూరి రామకృష్ణకు స్వాగతం పలికిన బాలకృష్ణ అభిమానులు





**చిలుకూరు జూన్ 25 (ప్రజావాణి):** మాజీ ముఖ్యమంత్రి,నటుడు నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణకు కోదాడ మండలం తమ్మరబండపాలెం గ్రామానికి విచ్చేసిన నందమూరి రామకృష్ణను చిలుకూరు మండలం రామాపురం గ్రామానికి చెందిన నందమూరి బాలకృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ కోదాడ టౌన్ అధ్యక్షులు షేక్ మీరాసాహెబ్, రామాపురం గ్రామ సర్పంచ్ వేమూరి సతీష్ కుమార్ వారిని సాదరంగా ఆహ్వానించటం జరిగింది.ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు కట్టా సతీష్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు తూనం వెంకటేశ్వరరావు, మైక్ నాగులు తదితరులు పాల్గొన్నారు.

# నోట్ బుక్స్ పేరుతో అధిక వసూళ్లు.



**మన ప్రజావాణి. మంతిని ప్రతినిధి.** మంథని పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలు నోట్ బుక్స్ పేరుతో అధికవాసులు చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విద్యార్థి జేఏసీ నాయకుడు బెజ్జంకి దిగంబర్ అన్నారు పేద వ్యవసాయ కుటుంబాలకు సంబంధించిన తల్లిదండ్రుల ను ఇబ్బందులకు గురి చేయవద్దని ప్రైవేట్ స్కూల్లను డిమాండ్ చేస్తున్నారు లేనియెడల అధిక ఫీజులు మరియు బుక్స్ నోట్ బుక్స్ కొనాలని విద్యార్థులను వారి తల్లిదండ్రులను ఆర్థిక దోపిడీ గురిచేస్తున్న వారిపై త్వరలో ఐటీ మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్తామని మరియు డీఈవో దృష్టికి తీసుకెళ్తామని అన్నారు

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

## రాముల వారి హుండీ లెక్కింపు ద్వారా వచ్చిన ఆదాయం 706934 లెక్కింపు కార్యక్రమం




**జమ్మికుంట జూన్ 25 (ప్రజావాణి):** కరీంనగర్. జిల్లా ఇల్లంతకుంట గ్రామం ఇల్లంతకుంట మండలం లోని శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానం ఇల్లందకుంటగ్రామంహుండీ లెక్కింపు ఈరోజు జరిగింది 78 రోజులకు గాను హుండీ లెక్కింపు ద్వారా వచ్చిన ఆదాయం 706934 ఈ లెక్కింపు కార్యక్రమం దేవాదాయ పరిశీలకులు పి.సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో అర్చకులు శేషము వంశీధరా చార్యులు మడికొండ నవీన్ కుమార్ దేవస్థాన కార్యనిర్వాహణాధికారి కందుల సుధాకర్ సిబ్బంది పాల్గొన్నారు

## వరుణుడి కరుణకై జలబిషేకాలు

- వాన దేవుని స్తుతిస్తూ బతుకమ్మ ఆడిన మహిళలు



**ప్రజావాణి,నంగునూరు, జూన్ 25:**వర్షాలు కురవాలని ప్రార్థిస్తూ నంగునూరు మండలం సిద్దన్నపేటలో మహిళలు గ్రామ దేవతలకు జలాభిషేకాలు నిర్వహించారు. గురువారం మహిళలు బిందెలతో నీటిని తెచ్చి బతుకమ్మ ఆడారు. వాన దేవుడిని స్తుతిస్తూ ఉయ్యాల పాటలు పడుతూ బతుకమ్మ ఆడారు. అనంతరం గ్రామ దేవతలకు జలాభిషేకాలు నిర్వహించారు. వానాకాలం మొదలై నెల రోజులు గడుస్తున్నా వర్షాలు పడకపోవడంతో గ్రామంలోని మహిళలంతా బురుజు వద్దకు నీళ్ల బిందెలతో చేరుకొని బతుకమ్మ ఆడారు. వాన దేవుడు కరుణించాలని వేడుకున్నారు. గ్రామ దేవతలు ఆశీర్వదించి భారీ వర్షాలు కురవాలని మహిళలు పాటలు పాడుతూ బతుకమ్మ ఆడి దేవతలను స్తుతించారు.

## ఓటర్ వివరాలు సవరించుకోండి



**రాయికల్; జూన్ 25(ప్రజావాణి):** సమగ్ర ఓటర్ జాబితా రూపకల్పనలో భాగంగా భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ఆధ్వర్యంలో చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంలో భాగంగా గురువారం రాయికల్ పట్టణంలోని 28, 32, 36, 37వ పోలింగ్ బూత్ పరిధుల్లో ఇంటింటి సర్వే నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా అర్హులైన పౌరులు తమ ఓటరు వివరాలను కొత్తగా నమోదు చేసుకోవడం, తప్పులు సవరించుకోవడం, మరణించిన వారి పేర్లు తొలగించడం, వివరాలు ధృవీకరించుకోవడం చేసుకోవచ్చని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ పద్మయ్య మాట్లాడుతూ ఓటరు జాబితాలో పేరు లేని వారు, చిరునామా మారిన వారు,18 సంవత్సరాలు నిండిన యువతీయువకులు బి ఎల్ వో లను సంప్రదించి వివరాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కల్లెడ ధర్మపురి, పుర్రె శ్రీధర్, బూత్ లెవెల్ ఏజెంట్లు కట్ల నర్సయ్య, జక్కుల రవి, అంగన్వాడీ టీచర్లు, బిఎల్ వో లు బైరి వనిత, ఎలిగేటి రజిత, సంపతి రాజేశ్వరి,రిజ్వానా బేగం, మెప్మా ఆర్పీ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## 25 వార్డ్ అంగన్వాడి సెంటర్లో అక్షరాభ్యాసం కార్యక్రమం

- ముఖ్య అతిథిగా 25 వార్డు కౌన్సిలర్ కోక్కుల బాలకృష్ణ
- వార్డు ప్రజలకు షుగర్ టెస్ట్ బీపీ టెస్ట్ లు



**ప్రజావాణి వేములవాడ టౌన్ 25 జూన్ 2026**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని మార్కండేయ నగర్ అంగన్వాడి సెంటర్లు అక్షరాభ్యాసం కార్యక్రమం జరిగింది మరియు 25 వార్డు ప్రజలకు షుగర్ టెస్ట్ బీపీ టెస్ట్ చేయడం జరిగింది 25 వార్డు కౌన్సిలర్ కోక్కుల బాలకృష్ణ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రం ఉపయోగించుకోవాలని మరియు ప్రభుత్వం ఉచితంగా నిర్వహిస్తున్న షుగర్ టెస్టులు బిపి టెస్టులు చేసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి నవీన్ సూపర్వైజర్ అంజమ్మ అంగన్వాడీ టీచర్ కే జ్యోతి ఆశా వర్కర్లు వైష్ణవి వాణి తల్లిదండ్రులు కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికల్లో విత్తన మేళా..

- రైతులకు నాణ్యమైన విత్తనాల పంపిణీ



**బెజ్జంకి,జూన్ 25 (ప్రజావాణి)** వానాకాలం సాగు సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా జూన్ 23 నుంచి 30 వరకు రైతు వేదికలలో విత్తన మేళాలు నిర్వహిస్తోంది.ఈ మేళాల ద్వారా రైతులకు నాణ్యమైన, ధృవీకరించిన విత్తనాలను అందుబాటులోకి తీసుకువస్తోంది .సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గాగిల్లాపూర్ రైతు వేదికలో ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న సన్న రకాల వరి విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచినట్లు వ్యవసాయ శాఖ ఏఈవో తేజస్విని తెలిపారు. బిపిటి-5204 (సాంబ మసూరి), డబ్ల్యూజీఎల్-44 (వరంగల్ సన్నాలు), ఆర్ఎన్ఆర్-15048 (తెలంగాణ సోనా), కేఎన్ఎం-7715, హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్ తదితర సన్న రకాల విత్తనాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు.అదనంగా పప్పుధాన్యాలు, నూనెగింజలు,చిరుధాన్యాలు,కూరగాయల విత్తనాలతో పాటు నానో యూరియా, నానో డీఏపీ వంటి ఎరువులు కూడా రైతులకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.రైతులు విత్తనాల కోసం వెళ్లే ముందు స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈవో) లేదా సమీప రైతు వేదికను సంప్రదించి అవసరమైన విత్తనాల నిల్వ వివరాలు తెలుసుకోవాలని అధికారులు సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం సన్న రకాల వరి సాగును ప్రోత్సహించేందుకు ప్రత్యేక బోనస్ ప్రకటించిన నేపథ్యంలో రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# హనుమాజీపేట ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా యాంటీ-డ్రగ్ అవేర్‌నెస్ సదస్సు

- విద్యార్థులకు దిశానిర్దేశం చేసిన వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు
- మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు, యువత కీలక పాత్ర పోషించాలి: డీఎస్పీ
- పాఠశాల ఆవరణలో భారీ మానవహారం.. డ్రగ్స్‌కు వ్యతిరేకంగా విద్యార్థుల ప్రతిజ్ఞ
- ఆకట్టుకున్న పోస్టర్ పెయింటింగ్స్ ప్రదర్శన
- డ్రగ్స్ సమాచారముంటే తెలంగాణ ఈగల్ ఫోర్స్ హెల్ప్‌లైన్ 8712671111 కు తెలపండి

**ప్రజావాణి వేములవాడ టౌన్ 25 జూన్ 2026**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల వేదికగా యాంటీ-డ్రగ్ అవేర్‌నెస్ వీక్ (మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన వారోత్సవాలు) కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ గారి ప్రత్యేక ఆదేశాల మేరకు, మత్తు పదార్థాల వల్ల సమాజానికి జరుగుతున్న నష్టాలపై ప్రజల్లో, ముఖ్యంగా విద్యార్థి లోకంలో విస్తృత చైతన్యం తీసుకురావాలనే సంకల్పంతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఈ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ విశేష కార్యక్రమానికి వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. పాఠశాల ప్రాంగణంలోనే విద్యార్థులందరినీ ఒకచోట చేర్చి భారీ మానవహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులంతా ఏకతాటిపై నిలిచి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా, డ్రగ్స్ రహిత సమాజ స్థాపనకై గట్టిగా యాంటీ-డ్రగ్ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పాఠశాల ఆవరణలోనే విద్యార్థులు మాదకద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక దుష్పరిణామాలను కళ్లకు కడుతూ వినూత్న రీతిలో ప్రదర్శించిన సామాజిక నాటికలు అక్కడికి వచ్చిన వారిని ఎంతగానో ఆలోచింపజేశాయి. అదేవిధంగా డ్రగ్స్ మహమ్మారి యువత జీవితాలను ఎలా చిదిమేస్తుందో వివరిస్తూ విద్యార్థులు వేసిన పోస్టర్ పెయింటింగ్స్ ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.ఈ అవగాహన సదస్సులో వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు విద్యార్థులను ఉద్దేశించి సుదీర్ఘంగా ప్రసంగించారు. విద్యార్థులు, యువత దేశానికి అత్యంత కీలకమైన సంపద అని, దేశ ప్రగతి వారి చేతుల్లోనే ఉందని పేర్కొన్నారు. అలాంటి బంగారు భవిష్యత్తు ఉన్న యువత, కేవలం క్షణికానందం కోసం మత్తు పదార్థాల బారిన పడి తమ జీవితాలను అంధకారం చేసుకోవద్దని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్, గంజాయి వంటి అలవాట్ల వల్ల శారీరక ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా మానసిక సమతుల్యత దెబ్బతింటుందని, దీనివల్ల చదువుపై శ్రద్ధ తగ్గి, కెరీర్ నాశనమై చివరికి కన్నతల్లిదండ్రులను, కుటుంబాలను రోడ్డున పడేసే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. చదువుకునే వయసులో విద్యార్థులు క్రమశిక్షణతో ఉంటూ ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, ఆ లక్ష్యాల సాధన కోసమే నిరంతరం శ్రమించాలని అన్నారు.సమాజంలో ఎదురయ్యే చెడు స్నేహితుల ప్రభావం, సామాజిక ఒత్తిళ్లకు లోనై చాలామంది యువకులు ఇటువైపు మళ్లుతున్నారని, కాబట్టి ప్రతి విద్యార్థి మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా గట్టి మానసిక ధైర్యాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాల వినియోగం, రవాణా, విక్రయాలకు పాల్పడితే ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం ఎలాంటి కఠినమైన జైలు శిక్షలు ఉంటాయో, చట్టపరమైన కేసులు నమోదైతే భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు ఎలా కోల్పోతారో విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. కేవలం విద్యార్థులే కాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా నిరంతరం పిల్లల ప్రవర్తనను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. సమాజంలో ఎక్కడైనా గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల విక్రయాలు, రవాణా జరుగుతున్నట్లు అనుమానం వస్తే వెంటనే తెలంగాణ ఈగల్ ఫోర్స్ హెల్ప్‌లైన్ నంబర్ 8712671111 కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను అత్యంత రహస్యంగా ఉంచుతామని, సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి డ్రగ్స్ రహిత తెలంగాణ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.?అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్, సబ్ ఇన్స్పెక్టర్ వెంకటరాజం మాట్లాడుతూ యువతను పట్టి పీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని రూపుమాపడానికి గ్రామీణ ప్రాంతాల్లోని పాఠశాలలు, కళాశాలల్లో విస్తృతంగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు యువత బాగుండాలనే తపనతో పోలీస్ శాఖ ఈ కార్యక్రమాలను ప్రతిష్టాత్మకంగా చేపడుతోందని, వీటికి ప్రజల నుండి పూర్తి సహకారం అందాలని కోరారు. ఈ విస్తృత అవగాహన సదస్సులో హనుమాజీపేట గ్రామ సర్పంచ్ జంకె మధు, ఉప సర్పంచ్ అవునూరి శంకరవ్వ శంకరయ్య, వేములవాడ రూరల్ మండల విద్యాధికారి కిషన్,ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీకాంత్ రావు , ఉపాధ్యాయ బృందం, పోలీస్ సిబ్బంది రాజశేఖర్, సతీష్, విద్యార్థులు మరియు గ్రామస్థులు పాల్గొని పాల్గొన్నారు.

# ఏమి చేశారని రైతు, ప్రజా ఆశీర్వాదం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని విమర్శ




**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :**ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాబాద్ జిల్లాలోని ఏడు లక్షల ఎకరాలను సస్యశ్యామలం చేసే సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ధ్వజమెత్తారు. నిధులను వరదలా పారించి ప్రాజెక్టును 2026 పంద్రాగష్టు లోగా అందుబాటులోకి తీసుకొస్తామని 2024 వైరా సభ, సీతారామ పంప్ హౌస్ ల ప్రారంభం సందర్భంగా హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దానిని తుంగలో తొక్కారన్నారు. ఈనెల 30న చింతకాని మండలంలో నిర్వహించే రైతు, ప్రజా ఆశీర్వాద సభకు హాజరవుతున్న సీఎం సీతారామ ప్రాజెక్టును పూర్తిచేస్తారో లేదో? స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) పోరాట ఫలితంగానే దుమ్ముగూడెం (సీతారామ) ప్రాజెక్టు సిద్ధించిందన్నారు. పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ ఎంపీ తమ్మినేని వీరభద్రంతో పాటు తానూ ఈ ప్రాజెక్టు సాధనకు పాదయాత్ర చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, కళ్యాణం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీనివాసరావుతో కలిసి బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోతినేని మాట్లాడారు.

నెలన్నర రోజుల్లో సీతారామ' పూర్తి చేయగలరా?

కాంగ్రెస్ ను ఆదరించిన ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులున్నా ప్రభుత్వం జిల్లాను నిరాదరణకు గురిచేస్తోందని పోతినేని అన్నారు. 2026 పంద్రాగష్టు లోగా సీతారామ ప్రాజెక్టును పూర్తిచేస్తామని స్వయంగా సీఎం పెట్టిన గడువు నెలన్నర రోజుల్లో పూర్తవుతుందని తెలిపారు. రూ.18వేల కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు కోసం రూ.8వేల కోట్లు ఇప్పటికే ఖర్చుపెట్టామని, ఇంకా రూ.10వేల కోట్లతో ప్రాజెక్టు రెండేండ్లలో పూర్తవుతుందని 2024లో సీఎం చెప్పిన మాటను వీడియో రూపంలో ప్రదర్శించారు. సీఎం పెట్టిన 2026 పంద్రాగష్టు గడువుకు ఇంకా నెలన్నర రోజులు మాత్రమే ఉంది... చేయగలరా? అని ప్రశ్నించారు. రూ.18వేల కోట్ల అంచనాలు రూ.19వేల కోట్లకు చేరాయన్నారు. సీఎం హామీ ఇచ్చిన తర్వాత రెండు బడ్జెట్లు ప్రవేశపెట్టారని, రెండింటిలో కలిపి రూ.600 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. ముగ్గురు మంత్రులు తలా ఒక కాల్వ చొప్పున తవ్వుకుంటున్నారని తెలిపారు. శ్రీనివాసరెడ్డి మున్నేరు టూ పాలేరు లింక్ కెనాల్, తుమ్మల రాజీవ్, భట్టి జవహర్ కెనాల్స్ తవ్వుకుంటున్నారని వివరించారు. ప్రాజెక్టు పూర్తికాకుండా కాల్వలు తవ్వుకుంటే ఉపయోగం ఏంటని ప్రశ్నించారు. 2016 ఫిబ్రవరిలో కేసీఆర్ రోళ్లపాడు వద్ద ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారన్నారు. 2003లో సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని దుమ్ముగూడెం ప్రాజెక్టు కోసం 2,600 కి.మీ పాదయాత్ర చేశారని తెలిపారు. 2012లో తాను జిల్లా కార్యదర్శిగా ఉన్నప్పుడు దుమ్ముగూడెం నుంచి పాలేరు వరకూ వెయ్యి మంది రైతులతో తాను పాదయాత్ర చేసిన విషయాన్ని ప్రస్తావించారు. కృష్ణా గోదావరి అనుసంధానం కోసం ఉద్దేశించిన సీతారామ ప్రాజెక్టు విషయంలో కృష్ణా పరివాహక ప్రాంతంలో మంత్రులు కెనాల్స్ తీస్తూ పోతే ఉపయోగం ఏంటని ప్రశ్నించారు. 124 కి.మీ పొడవున్న సీతారామ ప్రాజెక్టు కెనాల్స్ లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేనాటికి 104 కి.మీ పూర్తయ్యాయని చెప్పారు. 104 కి. మీ వద్ద జూలూరుపాడు, దమ్మాయిగూడెం టన్నెల్స్ పూర్తి చేస్తే గోదావరి నీళ్లు పాలేరు రిజర్వాయర్ లో కలుస్తాయన్నారు. సీతారామ ప్రాజెక్టును పూర్తి చేస్తారా? లేదా? స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ను ఆదరించిన ఖమ్మం జిల్లాలో ఓ ప్రాజెక్టు పూర్తి చేశారా? ఓ పరిశ్రమ, ఓ యూనివర్శిటీ స్థాపించారా? అని నిలదీశారు. ఏమి చేశారని రైతులు, ప్రజలు ఆశీర్వదించాలని ప్రశ్నించారు. ఎల్ నినో ఎఫెక్ట్ నేపథ్యంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడుతున్న దృష్ట్యా వేసిన పంటల్లో 30శాతం విత్తనాలు మొలకెత్తలేదన్నారు. ఈ నేపథ్యంలో గోదావరి నీళ్లు రాకపోతే ఏంటి పరిస్థితి? అని సీఎంను ప్రశ్నించారు. ఈ ఏడాది బడ్జెట్లో రూ.22వేల కోట్లు నీటిపారుదల ప్రాజెక్టులకు కేటాయిస్తే దీనిలో కేవలం రూ.360 కోట్లు సీతారామకు కేటాయించటం సిగ్గు చేటన్నారు. 2026 ఖరీఫ్ రైతుభరోసా నిధుల విడుదల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లాకు రావడాన్ని స్వాగతిస్తున్నామని పోతినేని తెలిపారు. కానీ 2024, 2025 రబీ రైతుభరోసా నిధులు ఇస్తారో... లేదో స్పష్టతనివ్వాలని డిమాండ్ చేశారు. పంటలు వేయడానికి ఇచ్చే రైతుభరోసా నిధులను సంవత్సరాల కొద్దీ పెండింగ్ పెట్టడాన్ని తప్పుబట్టారు.

శాంతిభద్రతల క్షీణత

రాష్ట్రంలో మరీ ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయని పోతినేని ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్ర రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి సామినేని రామారావు హత్య జరిగి 8 నెలలవుతున్నా ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ హత్యకు పాల్పడిన వారిలో కాంగ్రెస్ వాళ్లు ఉన్నారని రామారావు భార్య చెబుతున్నా పట్టించుకోరా? అని నిలదీశారు. ఈ హత్య విషయమై తేల్చాలని మండల కేంద్రం మొదలు శాసనసభ దాకా దీనిని తీసుకెళ్లామన్నారు. సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అసెంబ్లీలో ప్రస్తావించిన విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రిని ఈ విషయమై కలిసిన సందర్భాలను వివరించారు. రామారావు హత్య జరిగిన చింతకాని మండలంలోని సభకే సీఎం హాజరవుతున్న నేపథ్యంలో ఈ సభా వేదికపై నుంచే దీనికి సమాధానం చెప్పాలని కోరారు. హత్య, దొంతనం, రేప్ ఏది జరిగినా హోంశాఖ మంత్రిగానూ ఉన్న సీఎం పట్టించుకోరా? అని ప్రశ్నించారు.

విద్యారంగానికి చేసిందేంటి?

ఖమ్మం జిల్లా విద్యారంగానికి ప్రభుత్వం చేసిందేంటని సుదర్శన్ నిలదీశారు. ఓ యూనివర్శిటీ నిర్మించారా? అని అడిగారు. ఖమ్మం జిల్లాలో 21 ఎంఈవో పోస్టులుంటే 19, డైట్ కళాశాలలో 13కు 13 పోస్టులు రెగ్యులర్ ఉద్యోగులు లేకుండా ఉన్నాయని తెలిపారు. విద్యార్థులకు పోషకాహారం అందించాలనే ఆలోచన మంచిదే అయినా ఆచరణ ఏదన్నారు. బ్రేక్ ఫాస్ట్ అమలవుతుందా? అని ప్రశ్నించారు. ఖమ్మం జిల్లా వ్యవసాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించేలా ఆచరణయోగ్యమైన దిశగా చర్యలు ఉండాలన్నారు. జిల్లా సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమిస్తామని ముఖ్యమంత్రి, మంత్రులను హెచ్చరించారు. జవాబుదారీ ఉండేలా సీఎం ప్రకటనలు ఉండాలని కోరారు.

# స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు పారిశుద్ధ్య రథాలు ప్రారంభించిన ఎమ్మెల్యే గౌతు శిరీష





**పలాస ప్రజావాణి ప్రతినిధి** పలాస నియోజకవర్గం మందస మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్ద స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టేందుకు ఏర్పాటు చేసిన పారిశుద్ధ్య స్వచ్ఛ రథాలను (మూడు చక్రాల వాహనాలు) పలాస శాసన సభ్యులు గౌతు శిరీష గురువారము ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణాంధ్ర కార్యక్రమం ద్వారా గ్రామాల్లో పారిశుద్ధ్య సేవలను మరింత మెరుగుపరచడం జరుగుతుందని తెలిపారు. ఇంటింటి నుంచి చెత్త సేకరణ, వ్యర్థాల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత వంటి కార్యక్రమాల్లో ఈ స్వచ్ఛ రథాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.ప్రజలు కూడా పారిశుద్ధ్య కార్యక్రమాలకు సహకరించి తమ గ్రామాలను పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు ముందుకు రావాలని ఎమ్మెల్యే గారు పిలుపునిచ్చారు. స్వచ్ఛత ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని ఆమె అన్నారు.

“పరిశుభ్రమైన గ్రామం - ఆరోగ్యవంతమైన సమాజం” అనే లక్ష్యంతో స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే శ్రీమతి గౌతు శిరీష గారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మల్ల శ్రీనివాసరావు , గ్రంధాలయ చైర్మన్ పీరికట్ల విట్టల్ , మందస మండల అధ్యక్ష కార్యదర్శులు మందస మండల కూటమి ముఖ్య నాయకులు, స్థానిక నాయకులు ఎంపీడీఓ సిబ్బంది , గ్రామ పంచాయతీ సిబ్బంది, స్వచ్ఛత సిబ్బంది, పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

శుక్రవారం ,
జూన్ 26, 2026
మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ



# అందోల్--జోగిపేటలో ఎస్ఐఆర్ 2026 ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమం

**మన సమగ్ర ప్రజావాణి జూన్ 25సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** అందోల్ జోగిపేట పట్టణంలో ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రేవిషన్ )--2026 కార్యక్రమాన్ని ఆర్డీఓ రమేష్ బాబు, ఎమ్మార్వో సాగర్ మధుకర్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రతి షాపు, తొమ్మిదో వార్డు ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఓటరు వివరాల సేకరణ, ధృవీకరణ ప్రక్రియను పర్యవేక్షించారు. ఓటరు జాబితాలో ప్రతి అర్హుడైన ఓటరు పేరు నమోదు కావడం, తప్పులు సరిదిద్దడం, చిరునామా మార్పులు మరియు ఇతర వివరాలను నవీకరించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. ప్రజలు తమ వివరాలను పరిశీలించి, ఎన్యూమరేషన్ ఫారాలను సక్రమంగా పూర్తి చేసి ఎన్నికల సిబ్బందికి అందించాలని సూచించారు.






# యాదవ సంఘం నూతన కమిటీ నియామకం



**రాయికల్; జూన్ 25 (ప్రజావాణి)** రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామంలో యాదవ సంఘం నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన యాదవ సంఘం అధ్యక్షులుగా గొట్ల రాయలింగు, ఉపాధ్యక్షులుగా గొట్ల మధు, కార్యదర్శిగా నాంపల్లి ఎన్నికయ్యారు. అనంతరం నూతన అధ్యక్షులు గొట్ల రాయలింగు మాట్లాడుతూ యాదవ సంఘం అభివృద్ధికి, గ్రామంలోని యాదవ సోదరుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మదం మల్లేష్, అమ్ముల రాజు, తిరుపతి, మహేష్, మల్లయ్య, నాగన్న, రాజు, రాజకుమార్, లచ్చన్న తదితర యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) నేటి నుంచి ప్రారంభం

**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంతని మున్సిపాలిటీ పరిధిలోని రెండవ మరియు 13వ వార్డులలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ నేటి నుండి ప్రారంభమైంది ఈ కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజనల్ అధికారి (RDO) కసబోయిన సురేష్. మండల రెవెన్యూ అధికారి (MRO) అరిపోద్దిన్ మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఆధ్వర్యంలో బూత్ లెవెల్ అధికారులు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆర్డీవో ఓటర్లతో మాట్లాడుతూ వారి సందేహాలను విన్నారు అలాగే ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా సమర్థవంతంగా నిర్వహించాలని బిఎల్ఓ లకు సూచనలు ఇచ్చారు ఓటర్ల వివరాలు నమోదు మార్పులు చేర్పులు తొలగింపుల ప్రక్రియను నిబంధనల ప్రకారం నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు



# డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం:ఎస్ఐ రాజేష్ రెడ్డి

- సిద్ధార్థ స్కూల్ విద్యార్థులతో ర్యాలీ మానవహారం
- విద్యార్థులతో యాంటీ డ్రగ్ సెల్ఫీ సోల్జర్ ప్రతిజ్ఞ

**చెన్నారావుపేట జూన్ 26 ప్రజావాణి** యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి, డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్ రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం మండల కేంద్రంలోని సిద్ధార్థ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి చెన్నారావుపేట పురవీధుల్లో ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించి, అనంతరం ముఖ్య కూడలిలో మానవహారం గా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. మత్తు పదార్థాల వల్ల జీవితాలు ఎలా నాశనమవుతాయో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు సమగ్రంగా వివరించారు. ప్రతి ఒక్కరూ డ్రగ్స్ మహమ్మారికి వ్యతిరేకంగా పోరాడాలని, ఇందులో భాగంగా విద్యార్థుల చేత యాంటీ డ్రగ్ సెల్ఫీ సోల్జర్ ప్రతిజ్ఞ చేయించారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు సైనికుల్లా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, సిద్ధార్థ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరు పాల్గొన్నారు.





# బోడుప్పల్ లో నీటి కష్టాలు...జలమండలి ఆఫీస్ ముట్టడి...

- బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నీటి కోసం నిరసన ర్యాలీ...
- తాగునీటి కోసం చెంగిచర్ల జలమండలి ఆఫీసముందు బీఆర్ఎస్ పార్టీ నేతల మహాధర్నా
- అధికారులకు వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు

**మేడిపల్లి జూన్ 25 (మన ప్రజావాణి)** బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పలు కాలనీలలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వివిధ కాలనీలప్రజలు చెంగిచర్ల క్రాంతికాలనీలోని జలమండలి కార్యాలయం ముందు బైఠాయించి మహాధర్నా నిర్వహించారు. బోడుప్పల్ సర్కిల్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, సిగురు రేణుక రవికుమార్ నేతృత్వంలో వందలాది మంది కాలనీల ప్రజలు జలమండలి అధికారులకు వ్యతిరేకంగా నినాదాలిస్తూ భారీ ర్యాలీగా జలమండలి కార్యాలయానికి తరలి వచ్చి పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్తరవిగౌడ్,సిగురు రేణుక రవికుమార్ లు మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఏనాడూ తాగునీటి కోసం ఇలా ఇబ్బందులు పడలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ప్రజలు తాగునీటికోసం నానా ఇబ్బందులకు గురికావాల్సి వస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ పాలకులు, అధికారుల నిర్లక్ష్యం వల్లనే బోడుప్పల్,చెంగిచర్ల డివిజన్ లలో ప్రజలు కొన్ని నెలలుగా తాగునీటి కోసం తంటాలుపడాల్సి వస్తోందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాగునీటి సమస్యపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినా వారు ఏమాత్రం పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు. ఇప్పటికైనా జలమండలి అధికారులు ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ నేతలకు ఎన్నికలప్పుడే ప్రజలు గుర్తుకొస్తారని,ఆ తర్వాత ప్రజల కష్టాలను పరిష్కరించడంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారని కొత్త రవిగౌడ్,సిగురు రేణుక రవికుమార్ లు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దుర్గపు కృష్ణ గౌడ్,టెలిఫోన్ కాలనీ అధ్యక్షుడు ఏ.ప్రభాకర్రెడ్డి,కార్యదర్శి రమేష్, ఏవిఆర్ కాలనీ అధ్యక్షుడు ఆంజనేయులు,లక్ష్మారెడ్డి కాలనీ అధ్యక్షుడు మల్లారెడ్డి,ప్రధాన కార్యదర్శి అన్వర్ పాషా.ఎస్వై నగర్ కాలనీ అధ్యక్షుడు కాంతారెడ్డి,కోశాధికారి కల్లెం సిద్దులు,బాలాజీ నగర్ కాలనీ అధ్యక్షుడు సోమన్న, ఉపాధ్యక్షుడు కందగట్ల మహేశ్,సూరజ్ నగర్,మహాలక్ష్మి నగర్.అయోధ్య నగర్ కాలనీల ప్రతినిధులు వివిఎస్ చారి,శ్రీనివాసడ్డి, పాపాజీ రావులతో పాటు వివిధ కాలనీల అధ్యక్ష, కార్యదర్శులు,మహిళలు,కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గౌతు శిరీష





**పలాస ప్రజావాణి ప్రతినిధి :**ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను 9 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే గౌతు శిరీష చెక్కులను పంపిణీ చేశారు..వివిధ అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్న బాధిత కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన మొత్తం రూ. 11,78,624 /- విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు అవసరమైన సమయంలో ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు,వారి కుటుంబ సభ్యులు మరియు పలువురు పాల్గొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందడంతో లబ్ధిదారులు ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యే గౌతు శిరీష కు కృతజ్ఞతలు తెలిపారు.

# పదోన్నతి పొందిన డిటివో ను అభినందించిన ఉపాధ్యాయ సంఘం



**రాయికల్; జూన్ 25 (ప్రజావాణి):**జగిత్యాల జిల్లా ఖజానాధికారిగా (డిటివో) ఇటీవల పదోన్నతి పొంది బాధ్యతలు స్వీకరించిన ఎస్.పద్మ కు రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ (ఆర్.యు.పి.పి.టి.ఎస్) జగిత్యాల జిల్లా శాఖ మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్,ప్రధాన కార్యదర్శి ఎనగందుల రాజేంద్ర ప్రసాద్,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ పాల్గొని పద్మ కు శుభాకాంక్షలు తెలియజేసి భగవద్గీతను అందజేశారు. అలాగే ఉత్తమ సేవలు అందిస్తున్న ఎస్ టి వో మానుక సత్యనారాయణ యాదవ్,సినియర్ అసిస్టెంట్ శరత్‌లను కూడా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖ గౌరవ అధ్యక్షులు అలకట్టు సత్యనారాయణ,అప్పాల గంగయ్య యాదవ్, పూర్ణచందర్, వేల్పుల రఘు తదితరులు పాల్గొన్నారు.

# స్వయంభూ శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో మహా చండీ హోమం ఘనంగా నిర్వహణ

- ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకం, అన్నదానంతో ఆధ్యాత్మిక శోభ

**మన ప్రజావాణి చౌడేపల్లి, జూన్ 25**అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలం పుధిపట్ల గ్రామంలో వెలసిన ప్రసిద్ధ స్వయంభూ శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో గురువారం మహా చండీ హోమం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించారు. అమ్మవారి అనుగ్రహం కోసం నిర్వహించిన ఈ సామూహిక చండీ హోమంలో బెంగళూరు, తిరుపతి, పుంగనూరు, చౌడేపల్లి, మదనపల్లి, కదిరి ప్రాంతాలతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి పాల్గొన్నారు. ఉదయం బ్రహ్మముహూర్తంలో వేద మంత్రోచ్చారణల మధ్య కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ప్రముఖ వేద పండితులు షణ్ముఖ శర్మ ఆధ్వర్యంలో యాగశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత గణపతి పూజ, పుణ్యాహవాచనం, కలశ స్థాపన కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం కలశపూజ, బాలాపూజ, సుమంగళి పూజ, గోపూజలను శాస్త్రోక్తంగా జరిపారు. అనంతరం చండీ పారాయణం, నవావరణ పూజలు, హోమ కార్యక్రమాలు నిర్వహించరు. చండీ హోమంలో భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కటాక్షం కలగాలని,కుటుంబాల్లో సుఖశాంతులు నెలకొనాలని, ప్రజలందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం ప్రసాదించాలని కోరుతూ పూర్ణాహుతి సమర్పించారు. హోమాగ్నికి ఆహుతులు సమర్పించిన సమయంలో భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. హోమం అనంతరం అమ్మవారికి పంచామృతాభిషేకం నిర్వహించి, వివిధ రకాల సుగంధ ద్రవ్యాలు, పండ్లు, పుష్పాలతో ప్రత్యేక పూజలు చేశారు. రంగురంగుల పూలతో అమ్మవారిని సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ప్రత్యేక అలంకరణలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు పరవశించిపోయారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి సన్నిధిలో సౌందర్యలహరి పారాయణం నిర్వహించారు. భక్తి గీతాలు, పారాయణాలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. కార్యక్రమానికి హాజరైన భక్తులకు ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అమ్మవారి అనుగ్రహంతో సమాజంలో సుఖశాంతులు నెలకొనాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. అమ్మవారి కృపకు అందరూ పాత్రులై సర్వేజనా సుఖినోభవంతు" అంటూ భక్తులు భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని ముగించారు.





# యువతకు స్ఫూర్తినిచ్చిన యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమం

- యువత మేల్కొనండి... డ్రగ్స్‌ను తరిమికొట్టండి అంటూ పోలీసుల పిలుపు.






**గోదావరిఖని,మన సమగ్ర ప్రజావాణి జూన్ 25**గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ వీక్ సందర్భంగా గురువారం 8 ఇంక్లైన్ కాలనీలోని తెలంగాణ చౌరస్తాలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఎన్.ప్రసాద్ రావు నేతృత్వంలో స్పందన హైస్కూల్ విద్యార్థులు మానవహారం ఏర్పాటు చేసి డ్రగ్స్ వ్యతిరేక సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ఎన్. ప్రసాద్ రావు మాట్లాడుతూ.. నేటి యువత గంజాయి, మాదకద్రవ్యాల వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్‌కు బానిసైతే వ్యక్తిగత జీవితంతో పాటు కుటుంబం, సమాజం కూడా తీవ్రంగా నష్టపోతుందని తెలిపారు. యువత తమ లక్ష్యాల సాధనపై దృష్టి పెట్టి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. పిల్లల ప్రవర్తనపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించి, వారిని మంచి మార్గంలో నడిపించాలని సూచించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం విద్యార్థులతో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది,పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు,విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని డ్రగ్స్ నిర్మూలనపై తమ మద్దతు ప్రకటించారు. యువతలో చైతన్యం పెంపొందించేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమం స్థానికంగా ప్రశంసలు అందుకుంది.

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ శాయంపేట మండల నూతన కమిటీ నియామకం

**ప్రజావాణి శాయంపేట :** మండలం తెలంగాణ రాజ్యాధికార పార్టీ శాయంపేట మండల వివిధ విభాగాల నూతన అధ్యక్షులను నియమించారు శాయంపేట మండల పార్టీ అధ్యక్షులుగా మాచర్ల సదానందం, మండల మహిళా అధ్యక్షురాలిగా మాటేటి మణెమ్మ, బాసాని శ్రీనివాస్, గొలుసు కుమారస్వామి, మామునూరు రాణి, సూర్యప్రకాష్, ఎండి అంకుష్ వాలి, నర్ర కుమారస్వామి కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ మేరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకటేష్ గౌడ్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పూజారి సత్యనారాయణ మహిళా అధ్యక్షురాలు బాలినే లక్ష్మి తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు తెలంగాణ కొమురయ్య నియామక పత్రాలను అందజేశారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యలపై పోరాటాలకు నూతన కమిటీలు నిరంతరం శ్రమించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు నూతన అధ్యక్షులు మాచర్ల సదానందం, మాటేటి మణెమ్మ పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ముఖ్య నాయకులు, మండల కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రారంభం



**మంథని నియోజక వర్గం, జూన్ 25, ప్రజావాణి:** మంథని మున్సిపాలిటీ పరిధిలోని 2వ, 13వ వార్డుల్లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. ఆర్డీఓ కసబోయిన సురేష్, ఎంఆర్ఓ అరిఫొద్దీన్, మున్సిపల్ కమిషనర్ ఎన్. మనోహర్ ఆధ్వర్యంలో బూత్ లెవల్ అధికారులు ఈ ప్రక్రియను చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్డీఓ ఓటర్లతో మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఓటర్ల వివరాల నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపులను నిబంధనల మేరకు పారదర్శకంగా నిర్వహించాలని బీఎల్వోలకు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

# కాంగ్రెస్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరిక



**బెజ్జంకి,జూన్ 25 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని బెజ్జంకి క్రాసింగ్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పలువురు నాయకులు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ సమక్షంలో మాజీ సర్పంచ్ కనగండ్ల శంకరయ్య, ప్రస్తుత వార్డు సభ్యులు గూడ శ్రీశైలం, మామిడి ఎల్లారెడ్డి, కనగండ్ల సారయ్య, దర్శనల మహేందర్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు వారికి స్వాగతం పలికి, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బెజ్జంకి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, క్రాసింగ్ సర్పంచ్ గాజ రవళి-శ్రీనివాస్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గూడెల్లి శ్రీకాంత్, గ్రామ శాఖ అధ్యక్షుడు చంద్రయ్య, బైర సంతోష్, జెల్ల ప్రభాకర్, రావుల నర్సయ్య, బోనగం రమేష్, ఒంటెల సంపత్ రెడ్డి, శంకర్, సుధాకర్, అంజయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# కాశీబుగ్గ లోని ప్రైవేటు ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే గౌతు శిరీష





**పలాస ప్రజావాణి ప్రతినిధి :** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో నీ కాశీబుగ్గ లోని నీలమణి దుర్గా ఆసుపత్రి ను పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష గురువారము ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్యము సకాలములో అందించాలని ఆసుపత్రి డాక్టర్లు కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీపీసీ ఛైర్మన్ వజ్జ బాబురావు, జిల్లా గ్రంధాలయం చైర్మన్ పీరుకట్ల విఠల్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లా శ్రీనివాస్, పలాస తెలుగు దేశము పార్టీ అధ్యక్షుడు బడ్డ నాగరాజు, లొడగల కామేశ్వరర రావు, యవ్వారీ మోహన రావు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కాలనీలో ఎస్ఐఆర్ ఫారాల పంపిణీ



**ప్రజావాణి శాయంపేట,** గ్రామంలోని 305వ పోలింగ్ బూత్ పరిధిలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం ఎస్ఐఆర్ లో భాగంగా బి.ఎల్.ఓ రత్నమాల, బూత్ కన్వీనర్ వడ్డేపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీసీ కాలనీలో ఇంటింటికి వెళ్లి ఎస్ఐఆర్ ఫారాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఓటర్లు తమ వివరాలను సరిచూసుకుని అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపుల కోసం సంబంధిత ఫారాలను సక్రమంగా నింపి సమర్పించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవడంతో పాటు ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని అవగాహన కల్పించారు.ఓటరు జాబితా పరిశుద్ధత, పారదర్శకత కోసం ఎన్నికల సంఘం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని వారు కోరారు.

# పురుషోత్తపురం గ్రామాన్ని సందర్శించి ,హెల్మెట్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ ఐ నరసింహమూర్తి

● ద్విచక్ర వాహనదారులు మరియు వెనుక కూర్చునే వారు కూడా హెల్మెట్ ధరించాలి ..





**పలాస ప్రజావాణి ప్రతినిధి** పలాస మండలం.పురుషోత పురము గ్రామంలో హెల్మెట్ ధరించడం పై అవగాహన సదస్సు జరిగింది.. ఈ సందర్భంగా ఎస్ఐ నరసింహ మూర్తి మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాల సమయంలో తలకు తీవ్ర గాయాలు కాకుండా ప్రాణాలను కాపాడుకోవచ్చని వివరించడం జరిగింది.చిన్న దూరమే కదా" అనే నిర్లక్ష్య ధోరణిని విడిచిపెట్టి ప్రతి ప్రయాణంలో హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పించడం జరిగింది.మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని సూచించడం జరిగింది.ట్రాఫిక్ నియమాలు పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని తెలియజేయడం జరిగింది.యువత రోడ్డు భద్రత విషయంలో ఆదర్శంగా నిలిచి తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా అవగాహన కల్పించాలని కోరడం జరిగింది.గ్రామ ప్రజలు, విద్యార్థులు మరియు యువత హెల్మెట్ వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలియజేయడం జరిగింది.

# జన్నారం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది కొరత -- ప్రజల ఆందోళన

**ప్రజావాణి ఖానాపూర్ నియోజకవర్గం రిపోర్టర్** జన్నారం మండల ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య అధికారులు, సిబ్బంది విధుల్లో అందుబాటులో లేకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతమైన జన్నారం మండలం మరియు చుట్టుపక్కల గ్రామాల నుంచి చికిత్స కోసం వచ్చే పేద, కూలీ కుటుంబాలకు ప్రభుత్వ ఆసుపత్రే ప్రధాన ఆధారంగా ఉంది. అయితే ఆసుపత్రిలో వైద్య సిబ్బంది లేకపోవడం వల్ల రోగులు సరైన సమయంలో వైద్య సేవలు పొందలేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపిస్తున్నారు.

ప్రజావాణి ప్రతినిధి ఆసుపత్రిని సందర్శించి పరిశీలించగా, విధుల్లో కేవలం ఒక నర్సింగ్ ఆఫీసర్ మాత్రమే ఉండగా, ఇతర వైద్య అధికారులు, సిబ్బంది ఎవరూ కనిపించలేదని వెల్లడైంది. ఆసుపత్రిలో ఖాళీ కుర్చీలు దర్శనమివ్వడంతో రోగులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకునే ఆర్థిక స్థోమత లేని ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిపైనే ఆధారపడుతున్నప్పటికీ, వైద్య సిబ్బంది అందుబాటులో లేకపోవడం వల్ల ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర సమయాల్లో కూడా వైద్యులు, సిబ్బంది అందుబాటులో లేకపోతే ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు వెంటనే జన్నారం ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసి, సిబ్బంది హాజరు పరిస్థితిని పరిశీలించాలని ప్రజలు కోరుతున్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి, అవసరమైన



వైద్యులు, సిబ్బందిని నియమించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.అలాగే విధులకు హాజరుకాని అధికారులు, సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకుని బాధ్యులపై కఠిన చర్యలు అమలు చేయాలని



డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ప్రాణాలను కాపాడే బాధ్యత ప్రభుత్వంపై ఉందని, జన్నారం ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని వైద్య సేవలు సక్రమంగా అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు

# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి యువత ముందుండాలి:

● ఎస్‌హెచ్‌ఓ సత్యనారాయణ గౌడ్

**ఆర్మూర్ టౌన్, జూన్ 25(ప్రజావాణి):** ఆర్మూర్ మున్సిపల్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆర్మూర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓ సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, దేశంలో మాదకద్రవ్యాల వినియోగం యువతలో ఆందోళనకర స్థాయిలో పెరుగుతోందన్నారు. పిల్లల ప్రవర్తనను తల్లిదండ్రులు నిశితంగా గమనించకపోవడం కూడా ఈ సమస్యకు ఒక ప్రధాన కారణమని పేర్కొన్నారు. డ్రగ్స్‌కు బానిసైన యువత చదువు, ఉద్యోగ అవకాశాలను కోల్పోయి నేరాల బాట పట్టే ప్రమాదం ఉందని హెచ్చరించారు. పిల్లల ప్రవర్తనలో ఏవైనా మార్పులు గమనించిన వెంటనే తల్లిదండ్రులు



పోలీసులకు సమాచారం అందించాలని లేదా డీ-అడిక్షన్ కేంద్రాల ద్వారా కౌన్సెలింగ్ ఇప్పించాలని సూచించారు. సమాజంలో సాను కూల మార్పు తీసుకురావడంలో యువత కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ముఖ్యంగా కళాశాలలు, విద్యాసంస్థల పరిసరాల్లో ఎలాంటి మత్తు పదార్థాలు, మత్తు పానీయాలు అందుబాటులో ఉండకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం కోసం యువతకు సరైన అవగాహన కల్పించడం, కుటుంబ సభ్యులు నిరంతరం పర్యవేక్షించడం అవసరమని పేర్కొన్నారు. ఈ లక్ష్య సాధన కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్మూర్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి, ఆర్మూర్ ఎమ్మార్వో సత్యనారాయణ గౌడ్, ఎంపీడీవో శ్రీహరి, శివాజీ అధికారి, బార్ అసోసియేషన్ న్యాయవాదులు, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ప్రైవేట్ కళాశాలల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశాన్ని అంటుతున్న కూరగాయల ధరలు...

● కొనేటట్లు లేదు..తినేటట్లు లేదు..

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి జూన్ 25** కూరగాయల ధరలు రెట్టింపు కావడంతో 'ఏం కొనేటట్టు లేదు..తినేటట్టు లేదు అన్న పరిస్థితిని సామాన్య ప్రజలు ఎదుర్కోవాల్సి వస్తోంది. రోజురోజుకూ పెరుగుతున్న కూరగాయల ధరలతో సామాన్య జనం ఉక్కిరి బిక్కిరవుతున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంతోపాటు ఇతర ప్రాంతాల్లో సైతం కూరగాయల మార్కెట్లో కూరగాయలు ధరలు పైపైకి వెళుండడంతో ప్రజలు ఆందోళనకు గురవు తున్నారు. గతంలో కిలో చొప్పున కొనుగోలు చేసిన కూరగాయాలను ప్రస్తుతం అర కిలో కొనడానికి ప్రజలు నిరాసక్తి కనబరుస్తున్నారు. దీంతో విక్రయదారులకు సైతం గిరాకీలు లేక నిరాశలో ఉంటున్నారు.

మార్కెట్లో కూరగాయల ధరలు:

కిలో కూరగాయలు కొనాలంటే యాభై నుంచి వంద రూపాయలు చెల్లించాల్సిన పరిస్థితి నెలకొంది. పచ్చిమిర్చి నుంచి పాలకూర వరకు , ఉల్లిపాయల నుంచి ఎల్లి పాయల వరకు ఇలా ఏ కూరగాయలు కొనాలన్నా జేబులు గుల్లా చేసు కోవాల్సిందే. మొన్నటి వరకు కిలో టమాట రూ.30 ఉండగా ప్రస్తుతం రూ.60కి పెరిగింది. చింతపండు పాత ధర రూ.90, కొత్త ధర రూ.120 , క్యాప్సికం (దొడ్డుమిర్చి) పాతది రూ.60 , కొత్త ధర రూ.80 , బీరకాయ పాతది రూ.60 , కొత్త ధర రూ.80 , క్యారెట్ పాతది రూ.60 , కొత్త ధర రూ.80 , దొండకాయ పాతది రూ.40 ఉండగా కొత్త ధర రూ.60 , వెల్లుల్లి పాతది రూ.90 ,





కొత్త ధర రూ.120 , ఉల్లిగడ్డ పాత ధర రూ.30 , కొత్తది రూ.40 , ఆలుగడ్డ పాతది రూ.30 , కొత్త ధర రూ.40 , చిక్కుడు పాత ధర రూ.80 , కొత్త ధర రూ.100లు , పచ్చి మిర్చి పాత ధర రూ.60 ఉండగా కొత్త ధర రూ.80 , వంకాయ పాతది రూ.40 ఉండగా కొత్త ధర రూ.70 చొప్పున ధరలు మండి పోతున్నాయి. ఇవి కాకుండా బెండకాయ రూ.40 , గోరుచిక్కుడు రూ.40 , మునగకాయ రూ.80 , సోరకాయ ఒక్కంటికి రూ.20లు , పాలకూర రూ.40లు , బీట్రూట్ రూ. 50లు , తోటకూర రూ.30 , చుక్క కూర రూ.40 , అల్లం రూ.100 , బీన్స్ రూ.150 చొప్పున విక్రయిస్తున్నారు.ఇతర ప్రాంతాల నుంచి తెచ్చి.. జిల్లాలోని మార్కెట్లకు ఇతర ప్రాంతాల నుంచి సికింద్రాబాద్ బోయిన్ పల్లి మార్కెట్ నుంచి పలువురు హోల్ సెల్ వ్యాపారులు కూర గాయలు తీసుకొచ్చి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. జిల్లాలోని పలు ప్రాంతాల్లో భూగర్భ జలాలు తగ్గడం , సాగు నీటి వసతి , ఇతర కారణాల వల్ల కూర గాయలను పండించేందుకు రైతులు ఆసక్తి చూపడం లేదు. పాలకూర , తోటకూర , కొత్తిమీర , మెంతి కూర తదితర ఆకుకూరలు బోరు మోటార్ల నుంచి నీరు అందక ఎండిపోతున్నాయని అంటున్నారు. దీంతో ఆకు కూరలు మార్కెట్ రాక ధరలు పెరిగాయని విక్రయ దారులు చెబుతున్నారు. ప్రస్తుతం మార్కెట్లో కూరగాయల ధరలు పెరగడంతో ఆర్థిక ఇబ్బందులు పడాల్సి వస్తోందని సామాన్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కంటే ప్రస్తుతం కూరగాయల ధరలు మండిపోతున్నాయి. సామాన్యులకు అందు బాటులో ధరలు ఉండడం లేదు. నెల రోజులకు ఇప్పటికీ ధరలు విపరీతంగా పెరిగాయి. దీనితో మధ్య తరగతి ప్రజలు పెరుగు పచ్చడి మెతుకులకు అలవాటుపడాల్సి వస్తుంది.

# ఓంకార్ మాస్టారు లేని లోటు తీర్చలేనిది.

● రెండవ వర్ధంతి సభలో వక్తలు

**పలాస ప్రజావాణి ప్రతినిధి** ప్రజా ఉద్యమాలకు ఉద్దానానికి ఓంకార్ మాస్టారు లేని లోటు తీర్చలేనిదని పలువురు వక్తలు అన్నారు.గురువారం ఓంకార్ మాస్టారు రెండవ వర్ధంతి సభ మాకన్నపల్లిలో సూర్యోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సభకు జీడి రైతు సంఘం జిల్లా కన్వీనర్ టీ అజయ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సభలో సిపిఎం మండల నాయకులు యన్ గణపతి, స్థానిక సర్పంచ్ సైని దేశయ్య, గొల్లమాకన్నపల్లి సంఘం నాయకులు రాపాక చిన్నారావు, పెద్ద మాకన్నపల్లి సంఘం నాయకులు కుత్తుం ధర్మారావు,యు వి వి అధ్యక్షులు కోరాడ లింగమూర్తి, కార్యదర్శి ఎంపళ్ళ కామేశ్వరరావు, పి డి యం నాయకులు సాలిని వీరాస్వామి,ఓంకార్ మాస్టారు సోదరుడు బత్తిని ప్రసాదరావు,లు పాల్గొని మాట్లాడుతూ ఉద్దానంలో విద్యాభివృద్ధి కోసం, ఆరోగ్య పరిరక్షణ కోసం, మౌలిక సౌకర్యాలు కల్పన కోసం, అనేక పోరాటాలలో పాల్గొని విజయాలు సాధించిన ఘనత ఆయనదేనని



కొనియాడారు. అలాగే సిపిఎం లో పని చేస్తూ దోపిడీ రహిత సమాజం రావాలని జరిగిన కృషిలో తనవంతు కృషి చేశారని అన్నారు. ఈ రోజు ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలు కారణంగా, సామాజికంగా వస్తున్న సమస్యలు పై ఐక్య పోరాటాలు సాగించి కార్పొరేట్ విధానాలు తిప్పి కొట్టడమే ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని తెలిపారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సభలో గ్రామసంఘం నాయకులు తెప్పల రాజు సూర్యోదయ యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు టి షణ్ముఖరావు, యస్ మురళి, టి మోహిని,జె కిషోర్ కె హేమావతి, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అమలు జరుగుతుంది

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాజూన్ 25(ప్రజావాణి ) గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి** సమగ్ర అభివృద్ధికే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు జరుగుతుందని వార్డు,జిల్లా సభల నిర్వహణతో సమస్యల గుర్తింపు. నిత్యం ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ మానవీయ కోణంలో పరిష్కరిస్తూ అర్హులైన వారందరికి రాష్ట్ర ప్రభుత్వం అందించే అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలని ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా ప్రత్యేక అధికారి వికాస్ రాజ్ అన్నారు. గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్లో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కోటిరెడ్డి లతో కలిసి జిల్లా ప్రత్యేక అధికారి వికాస్ రాజ్, ఐఎఎస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు జిల్లా కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, విజయేందర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. సంక్షేమ పథకాలను అర్హులందరికీ అమలు చేయడమే కాక ప్రజల సమస్యలను గుర్తించి సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని జిల్లా ప్రత్యేక అధికారి, రోడ్లు,భవనాల శాఖ, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, వికాస్ రాజ్ అన్నారు.

99 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా వార్డు సభల నిర్వహణతో కిందిస్థాయి నుంచి కూడా ప్రజల సమస్యలను గుర్తించడమే కాక ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులు గురించి ఆయా శాఖల అధికారులు వివరించడం జరిగిందన్నారు. ప్రభుత్వం రూపొందించి 10 థీములతో కూడిన కార్యక్రమాల షెడ్యూల్ ప్రకారం ఆయా శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలు విజయవంతం కావడం జరిగిందని పేర్కొన్నారు.

వివిధ శాఖల్లో గుర్తించిన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించుకుంటూ ముందుకెళ్లాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును నిరంతర



ప్రక్రియగా పేర్కొంటూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక స్ఫూర్తిని భవిష్యత్తులోనూ కొనసాగించాలని సూచించారు. కొన్ని అంశాలలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి శాఖలో ఏమైనా సమస్యలను గుర్తించి వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడమే కాక ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు 99 రోజుల యాక్షన్ ప్లాన్ దోహద పడిందన్నారు. ఈ వర్షాకాలంలో నీరు నిలువ ఉండే ప్రాంతాలను ముందుగానే గుర్తించి తీసుకున్న కార్యాచరణ ప్రణాళికల పై సైబరాబాదు, మల్కాజిగిరి అడిషనల్ కమీషనర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏలాంటి ప్రమాదాలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రత్యేక అధికారి ఆదేశించారు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందన్నారు. మార్చి ఆరవ తేదీ నుంచి 15వ తేదీ వరకు ప్రభుత్వ కార్యాలయాల్లో పాత ఫైల్స్ క్లియరెన్స్, పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించామన్నారు. 99 రోజుల షెడ్యూల్ ప్రకారం వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల గురించి తెలియజేశారు. బాల్య వివాహాలతో బతుకు ఆగం అనే నినాదంతో జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేస్తున్నామన్నారు. పోక్సో కేసులను



తగ్గించేందుకు కట్టుదిట్టమైన చర్యలను చేపట్టామన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ వారోత్సవాల్లో బ్లాక్ స్పాట్స్ గుర్తించి వాటిని మరమ్మత్తులు చేపట్టడం, రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనల పై జిల్లా వ్యాప్తంగా ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా , సైబెరాబాద్, మల్కాజిగిరి మునిసిపల్ కార్పొరేషన్ లు, ఉద్యానవన, క్రీడలు యువజన సర్వీసులు, సంక్షేమ, అటవీ, తదితర శాఖల ఆధ్వర్యంలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా నిర్వహించిన కార్యక్రమాల గురించి కూడా ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివరించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేసిన తమ కార్యక్రమాల గురించి పి.పి.టి ద్వారా వివరించారు. తదనంతరం, జిల్లా ప్రత్యేక అధికారి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధికారులందరినీ సమీక్షించి, 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలుపై సమగ్ర సాధన నివేదికలను సంకలనం చేసి సమర్పించాలని అన్ని విభాగాలను ఆదేశించారు. అలాగే ఖచ్చితమైన సమాచారం, విజయ గాథలు, ఉత్తమ పద్ధతులు, ఛాయాచిత్రాలు, ఇతర సహాయక పత్రాలను సమర్పించాలని నొక్కిచెప్పారు. పై అంశాలతో కూడిన సరైన డాక్యుమెంటేషన్తో సమగ్ర నివేదికను తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, అదనపు కలెక్టర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మునిసిపల్ కమిషనర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, బీసీ గురుకుల వసతి గృహాల టెండర్లలో స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వాలి: దార మధు



**మంథని నియోజక వర్గం, జూన్ 25, ప్రజావాణి: పెద్దపల్లి, జూన్ 25:** జిల్లా సంక్షేమ శాఖ పరిధిలోని ఎస్సీ, బీసీ గురుకుల వసతి గృహాల టెండర్ల కేటాయింపులో స్థానిక నిరుద్యోగ యువతకు ప్రాధాన్యం కల్పించాలని తెలంగాణ ఎడ్యుకేషనల్ పేరెంట్స్ అసోసియేషన్ (టీఈపీఏ) వ్యవస్థాపకుడు దార మధు కోరారు. స్థానికులను పక్కనపెట్టి ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులకు టెండర్లు కేటాయిస్తున్నారని ఆయన ఆరోపించారు. కొందరు వ్యక్తులకు ఐదు నుంచి పన్నెండు వరకు టెండర్లు కేటాయించడంతో స్థానిక యువతకు అవకాశాలు దక్కడం లేదన్నారు. సేవా దృక్పథంతో నిర్వహించాల్సిన వసతి గృహాల సరఫరా వ్యవస్థను కొందరు స్వలాభం కోసం వినియోగించుకుంటున్నారని విమర్శించారు. జిల్లా ఎస్సీ, బీసీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువకులకు ఒక్కొక్కరికి ఒకటి లేదా రెండు టెండర్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. స్థానికులకు న్యాయం జరిగేలా టెండర్ల కేటాయింపులో ప్రాధాన్యం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# జాతీయ స్థాయి స్వచ్ఛ విద్యాలయ పురస్కారానికి నంగునూరు జెడ్పీహెచ్ఎస్ ఎంపిక

**ప్రజావాణి,నంగునూరు, జూన్ 25:ఐ** నంగునూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్) జాతీయ స్థాయి స్వచ్ఛ విద్యాలయ పురస్కారానికి ఎంపిక కావడం పట్ల జిల్లా కలెక్టర్ శ్రీమతి హేమావతి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా



పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. పాఠశాలలో అమలు చేస్తున్న పరిశుభ్రత కార్యక్రమాలు, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణం, మరుగుదొడ్ల నిర్వహణ, పారిశుధ్యం, తాగునీటి సదుపాయాలు, పర్యావరణ పరిరక్షణ చర్యలను పరిశీలించి ఈ పురస్కారానికి పాఠశాలను ఎంపిక చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ను మండల విద్యాశాఖ అధికారి పురమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోటిపర్తి రామస్వామి గౌడ్, ఉపాధ్యాయ బృందం మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధుల సహకారం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో నంగునూర పాఠశాలకు గుర్తింపు రావడం జిల్లాకు గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని విద్యాసంస్థలు ఇలాంటి విజయాలు సాధించాలని ఆమె ఆకాంక్షించారు

# ఓబీసీ సామాజిక సమ్మేళన

- ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్ర గుడ్ల ప్రభాకర్ యాదవ్
- బీజేపీ అయాశీ లో అన్ని రాష్ట్రాలకు సమ న్యాయం - రాశీచందర్ రావు
- ఓబీసీ సామాజిక సమ్మేళనం లో బీసీలకు న్యాయం జరుగుతుంది





**శేరిలింగంపల్లి,జూన్ 25(మన సమగ్ర ప్రజావాణి):** బీజేపీ అయాశీ లో అన్ని రాష్ట్రాలకు సమ న్యాయం జరిగిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు అన్నాడు. ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్ర గుడ్ల ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం,మదీనా గూడ లో నిర్వహించిన ఓబీసీ సామాజిక సమ్మేళనం లో ఆయన ముఖ్యఅతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భం గా ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రశీ లో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తుంది బీజేపీ పార్టీ అని,వీధి వ్యాపారులకు రాయితీ రుణాలిచ్చి,ముద్ర లోన్లు ఇచ్చి ప్రోత్సహిస్తుశీదన్నారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు చేయలేని అభివృద్ధి, సంక్షేమ పథకాలను బీజేపీ అమలు చేస్తుందన్నారు. గతంలో దేశంలో 75 ఎయిర్ పోర్ట్ లు ఉంటే ఇప్పుడు 150 కి పెంచిందని, రాజీవ్ గాంధీ ఎయిర్ పోర్టు ఇచ్చింది కూడా అటల్ బిహారీ వాజ్ పేయి ప్రభుత్వనేనని అన్నారు. వరంగల్ లో టెక్స్టైల్ పార్క్,జహీరాబాద్ కు నిమ్జ్ తో పాటు అనేక జిల్లాల్లో ఉపాధి అవకాశాలు పెంచేందుకు కంపెనీలను ఏర్పాటు చేసిందన్నారు. అన్ని దేశాలు 20 శాతం డీజిల్,పెట్రోల్ రెట్లు పెంచాయనీ, ఆది కూడా తక్కువ గా ఇస్తున్నాయనీ. మన వద్ద మాత్రం కొరత లేదన్నారు. జి 20 దేశాల్లో చేయలేనివి భారత్ చేస్తుందనీ, క్రూడాయిల్ దిగుమతి చేసుకుంటున్నామని తెలిపారు. కరోనా వ్యాక్సిన్ ఉత్పత్తి చేసే 3 డోషులు ఉచితంగా ఇచ్చామనీ గుర్తు చేశారు. దేలో అన్ని అవార్డులు మనకే, ప్రపంచం లో 56 దేశాలకు ఆర్థికంగా సాయం చేస్తూ త్వరలో నే మొదటి స్థానానికి చేరుకుంటామని తెలిపారు. 27 మంది బిసి మంత్రులు ఉన్నారనీ, ఓబీసీ కమిషన్ కు చట్టబద్ధత వచ్చింది. నీట్ ఎగ్జామ్ లో 27 శాతం రిజర్వేషన్ వచ్చింది,అసలైన కులగణన ఇప్పుడు జరుగుతుందన్నారు. 1931 లో బ్రిటిష్ వారు ఆపేస్తే ఇప్పుడు మళ్ళీ మొదలు పెట్టారు. 60 ఏళ్ల కాంగ్రెస్ చేయలేనీ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రాజకీయ రిజిస్ట్రేషన్ లు కల్పించింది బీజేపీ అని,ముస్లింలకు 4 శాతం రిజిస్ట్రేషన్ లు లేకపోతే బీసీలకు న్యాయం జరిగేదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఫీజ్ రీయింబర్స్ మెంట్ ఇవ్వట్లేదనీ, దీనివల్ల ఎంతో మంది విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారనీ. హాస్టల్ లో నాణ్యమైన ఫుడ్ అందజేయకపోవడం వల్ల అనేకమంది విద్యార్థులు ఫుడ్ ఫాయిజన్ తో హాస్పిటల్ పాలవుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు రాజ్యాంగ హోదా కల్పించిన, ఘనత బీజేపీదేనని,ఇప్పుడు స్వర్ణ యుగం నడుస్తుందన్నారు. బయటి దేశాలకు చదువు కోసం వెళ్ళే వాళ్ళనీ, విదేశీ విద్య ఇప్పుడు మన వద్దనే ఉండాలని అన్ని రకాల కాలేజీ లను ఏర్పాటు చేసుకున్నామన్నారు.. స్టాండ్ ఆఫ్ ఇండియా లో భాగంగా అన్ని వసతులు పెంచామని,వీధి వ్యాపారులకు రుణాలిచ్చేందుకు ముందుకు వచ్చారనీ, తెలిపారు. త్వరలో కార్పొరేషన్ ఎన్నికలు రానున్నాయి. అక్కడ కాషాయ జెండా ఎగరాలి 28 లో కూడా మళ్ళీ బీజేపీదే అధికారమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్, అర్బన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, కార్యదర్శి సుమన్ గౌడ్, మాజీ జిల్లా అధ్యక్షుడు నాగులు గౌడ్,ములుగు జిల్లా ఇంచార్జీ నరేష్ కొరటాల,ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా ప్రత్యేక సవరణకు ప్రజల సహకారం అవసరం

- ముఖ్య అతిథిగా ఆర్ డీ వో గంగయ్య





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి జూన్ 25** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ ఐ ఆర్ కార్యక్రమంపై అధికారులకు శిక్షణ భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పెద్దపల్లి నియోజకవర్గంలో జూన్ 25 నుంచి "స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ ఐ ఆర్ " కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అధికారులకు, బూత్ లెవల్ అధికారులకు అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్డీవో గంగయ్య మాట్లాడుతూ, ఓటరు జాబితాలను సమగ్రంగా పరిశీలించడం, అర్హులైన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించడం, జాబితాలోని తప్పులను సరిచేయడం, అనర్హుల పేర్లను తొలగించడమే ఈ ప్రత్యేక కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ ప్రక్రియ విజయవంతం కావడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా సహకరించాలని ఆయన కోరారు. మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ, ప్రత్యేక సవరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. వార్డు అధికారులు సూపర్వైజర్లుగా వ్యవహరిస్తూ బూత్ లెవల్ అధికారులకు క్షేత్రస్థాయిలో నిరంతరం సహకరించాలని ఆదేశించారు. అర్హులైన ఓటర్ల పేర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించబోమని స్పష్టం చేసిన ఆయన, ఓటర్ల జాబితాపై సామాజిక మాధ్యమాల్లో ప్రచారంలో ఉన్న అపోహలు, పుకార్లను ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. ఎమ్మార్వో రాజయ్య మాట్లాడుతూ, ఓటర్ల నమోదు సమయంలో ప్రతి ఒక్కరి వివరాలను తప్పులు లేకుండా ఖచ్చితంగా నమోదు చేయాలని బూత్ లెవల్ అధికారులకు సూచించారు. అనంతరం ఎస్ ఐ ఆర్ ప్రక్రియపై వారికి ప్రత్యేక శిక్షణ అందించారు. ఈ అవగాహన, శిక్షణ కార్యక్రమంలో ఆర్డీవో గంగయ్య, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఎమ్మార్వో రాజయ్య, వార్డు అధికారులు, బూత్ లెవల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బైపాస్ రోడ్డుకు భూములు కోల్పోతున్న రైతుల ఆందోళన

- పెద్దకాల్వల గ్రామంలో ఉద్రిక్తత.. నిరాహార దీక్షలు ప్రారంభం





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, జూన్ 25:** పెద్దపల్లి అప్పన్నపేట నుంచి పెద్దకాల్వల వరకు ప్రతిపాదించిన బైపాస్ రోడ్డు నిర్మాణం నేపథ్యంలో భూములు కోల్పోతున్న రైతులు ఆందోళనకు దిగారు. తమ వ్యవసాయ భూములు కోల్పోయి జీవనాధారం దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేస్తూ పెద్దకాల్వల గ్రామ రైతులు బైపాస్ రోడ్డు ప్రతిపాదిత మార్గంలో తాత్కాలిక దీక్షా శిబిరాన్ని ఏర్పాటు చేసి నిరాహార దీక్షలు ప్రారంభించారు. మహిళలు, వృద్ధులు సహా పెద్ద సంఖ్యలో రైతులు ఈ దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, తమకు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా, తమ అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా అధికారులు ఏకపక్షంగా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం అన్యాయమని ఆరోపించారు. వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్న తమ భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవడం సరైన విధానం కాదన్నారు. ఆరు నెలల క్రితం స్థానిక ఎమ్మెల్యే విజయరమణరావు సమక్షంలో క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి, అధికారికంగా శంకుస్థాపన కూడా చేశారని రైతులు గుర్తు చేశారు. ఇప్పుడు ఆ సర్వేను పక్కనబెట్టి, మార్గంలో మూలమలుపులు ఉండటంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందనే కారణం చూపుతూ కొత్త మార్గాన్ని ప్రతిపాదించడం వెనుక ఇతర ప్రయోజనాలు ఉన్నాయని ఆరోపించారు. సారవంతమైన వ్యవసాయ భూముల గుండా కొత్తగా రోడ్డు నిర్మాణానికి ప్రయత్నిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్వార్థ ప్రయోజనాల కోసం ప్రణాళికలు మార్చి రైతులకు అన్యాయం చేస్తున్నారని రైతులు మండిపడ్డారు. పాత సర్వే ప్రకారమే బైపాస్ రోడ్డు నిర్మించాలని, తమకు న్యాయం జరిగే వరకు ఆందోళనను విరమించబోమని స్పష్టం చేశారు. అధికారులు బలవంతంగా పనులు చేపట్టే ప్రయత్నం చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరిస్తూ, "మా శవాలపై నుంచే రోడ్డు వేయాల్సి వస్తుంది" అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.

# ఉద్యోగాల పేరుతో ఘరానా మోసం..!

- కొత్తగూడెం సింగరేణి హాస్పిటల్లోని ఔట్సోర్సింగ్ ఉద్యోగంపై బేరాలు







**కొత్తగూడెం/మన ప్రజావాణి (జూన్ 25):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం సింగరేణి మెయిన్ హాస్పిటల్లో స్టాఫ్ నర్స్ ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి, పలువురు నిరుద్యోగుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. బాధితుల కథనం ప్రకారం.. ఓ వ్యక్తి తనకు ఉన్న పరిచయాలు, పలుకుబడి ద్వారా సింగరేణి హాస్పిటల్లో స్టాఫ్ నర్స్ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ, పలువురి వద్ద నుంచి భారీ మొత్తంలో డబ్బులు తీసుకున్నాడు. అయితే డబ్బులు ఇచ్చి ఆరు నెలలు గడిచినా ఉద్యోగాలు రాకపోవడంతో పాటు, డబ్బులు తిరిగి ఇవ్వకుండా తప్పించుకుంటున్నాడని బాధితులు ఆరోపిస్తున్నారు. ఉద్యోగాల కోసం అప్పులు చేసి డబ్బులు ఇచ్చామని, ఇప్పుడు ఉద్యోగాలు రాకపోవడంతో పాటు తీసుకున్న అప్పులకు వడ్డీలు చెల్లించలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు న్యాయం చేయాలని, డబ్బులు వసూలు చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు అధికారులను కోరుతున్నారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి నిజానిజాలు వెలుగులోకి తేవాలని స్థానికులు కూడా డిమాండ్ చేస్తున్నారు. పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తాం.

# అందోల్ మండల్ చింతకుంట శివారులో జింకకు తృటిలో తప్పిన ప్రమాదం

**మన సమగ్ర ప్రజావాణి జూన్ 25 (చింతకుంట ) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** అందోల్ మండలంలోని చింతకుంట శివారులో ఓ జింకకు శునకాలు వెంబడించడంతో తప్పించుకొని ప్రమాదవశాత్తు పొలంలో పడిపోయి కొంతసేపు కదలలేని స్థితిలో కనిపించింది. వెంటనే మన సమగ్ర ప్రజావాణి టేక్మాల్ విలేకర్ గమనించి ఆటవిశాఖకు ఫోన్ చేయగా రేంజ్ ఆఫీసర్ దేవీలాల్ వారి సిబ్బంది వచ్చి జింకను వైద్యం నిమిత్తం సంగారెడ్డి వెటర్నరీ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఈ ఊరు అటవీ ప్రాంతాలకు సమీపంలో ఉన్న గ్రామాల్లో అడవి జంతువులు తరచూ సంచరిస్తుండటంతో వాహనదారులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని స్థానికులు కోరుతున్నారు. వన్యప్రాణుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు పేర్కొన్నారు.





# నూతన దేవాలయ నిర్మాణం, జమ్ములమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట

– ప్రత్యేక పూజలు నిర్వహించిన డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి



**వనపర్తి జిల్లా ప్రతినిధి, జూన్ 25 :** వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రాంపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన జమ్మలమ్మ ఆలయం లో గురువారం ఏ ఐ పి సి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు. రాంపురం గ్రామంలో గ్రామ ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో నూతన దేవాలయం నిర్మించి జములమ్మ తల్లి విగ్రహాన్ని ప్రతిష్టించి గత రెండు రోజులుగా హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారికి ముక్కులు తీర్చుకున్నారు. గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు పాల్గొన్న ఏఐపిసి స్టేట్ చైర్మన్, వనపర్తి నియోజవర్గ యువ నాయకులు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డికి జమ్మలమ్మ వారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేపట్టి అమ్మ వారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేశ్వరమ్మ, గ్రామస్తులు శివరాజు, రాంపురం సహదేవుడు, ఈశ్వర్ రెడ్డి, కృపాకర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, ఎమ్ కె మూర్తి, ఎం దేవన్న యాదవ్,జ పాతపల్లి చంద్రశేఖర్,

# ట్రాయ్ ఆధ్వర్యంలో టెలికాం వినియోగదారుల అవగాహన సదస్సు!

■ సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచన!

**హుస్నాబాద్, జూన్ 25 :** టెలికాం వినియోగదారులకు వారి హక్కులు, టెలికాం సేవలకు సంబ ంధించిన అంశాలు, సైబర్ మోసాలు, వాటి నివారణ చర్యలపై అవగాహన కల్పించేందుకు టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో గురువారం హుస్నాబాద్ వైశ్య భవన్‌లో టెలికాం వినియోగదారుల అవగాహన కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో మహిళా స్వయంశక్తి సంఘాల సభ్య లు, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు, వైద్య సిబ్బంది, టెలికాం వినియోగదారులు, కేబుల్ ఆపరేటర్లు, వినియోగదారుల ఫోరమ్ ప్రతినిధులు మరియు టెలికాం సేవా సంస్థల ప్రతిని ధులు పాల్గొన్నారు. ట్రాయ్ హైదరాబాద్ కన్సల్టెంట్ ఎ. కిష్టయ్య స్వాగతం పలికి కార్యక్రమ లక్ష్యాలను వివరించారు.

అనంతరం ట్రాయ్ హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయ జాయింట్ అడ్వైజర్ కె.వి. సురేష్ బాబు మాట్లాడుతూ టెలికాం రంగ అభివృద్ధి, వినియోగదారుల హక్కుల పరిరక్షణలో ట్రాయ్ పోషిస్తున్న కీలక పాత్రను వివరించారు. అవాంఛిత కాల్స్, స్పామ్ సందేశాల నియంత్రణ, టెలికాం ఫిర్యాదుల పరిష్కారం, మొబైల్ నంబర్ పోర్టబిలిటీ, సేవల నాణ్యత, ఈఎంఎఫ్ రేడియేషన్, టవర్ మోసాలు, కేబుల్ మరియు ప్రసార సేవలపై ట్రాయ్ తీసుకుంటున్న చర్యలను ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. టెలికాం సేవల నాణ్యతను అంచనా వేయడానికి, స్పామ్





కాల్స్‌ను నివారించడానికి 'మై కాల్', 'మై స్పీడ్', 'డీఎన్‌డీ' వంటి ట్రాయ్ యాప్‌లను వినియోగించాలని సూచించారు.

ఆర్డీవో వి. రామ్మూర్తి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. మొబైల్ ఫోన్లు ప్రజల జీవితాల్లో కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో వినియోగదారులకు అవగాహన ఎంతో అవసరమని పేర్కొన్నారు. హుస్నాబాద్ ఏసీపీ ఎస్. సదానందం మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నేరాల దర్యాప్తు జరుగు తోందని, వివిధ రకాల సైబర్ మోసాల గురించి ప్రజలకు వివరించారు. ఆర్థిక మోసానికి గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు సమాచారం అందిస్తే నష్టాన్ని గణనీయంగా తగ్గించవ చ్చన్నారు. మున్సిపల్ కమిషనర్ టి. మల్లికార్జున్ మాట్లాడుతూ టెలికాం మరియు ప్రసార సేవల వినియోగదారులకు వారి హక్కులపై అవగాహన కల్పించడం, సైబర్ మోసాలపై చైతన్యం పెంపొందించడం అత్యంత అవసరమన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ట్రాయ్ అధికారులను అభినందించా రు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్ ఏపీ ఎల్‌ఎస్‌ఏకు చెందిన అసిస్టెంట్ డైరెక్టర్ (సెక్యూరిటీ) డి. మధుకర్ సైబర్ మోసాల నివారణ, వినియోగదారుల భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం మరియు డీఓటీ చేపడుతున్న కార్యక్రమాలపై ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు.కార్యక్రమం ముగింపులో ట్రాయ్ హైదరాబాద్ కన్సల్టెంట్ ఎ. కిష్టయ్య పాల్గొన్న ప్రభుత్వ అధికారులు, మహిళా సంఘాలు, అంగన్‌వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది, వినియోగదారులు, కేబుల్ ఆపరేటర్లు మరియు టెలికాం సంస్థల ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.

# మాజీ సర్పంచ్ పిట్టల సంపత్ మృతిని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేయొద్దు...!

■ మంత్రి పొన్నం ప్రభాకర్‌పై అనవసర ఆరోపణలు మానుకోవాలి!

■ హుస్నాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెన్న రాజు!

■ శవ రాజకీయాలు మానుకోవాలి...!

■ మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బంక చందు !

**హుస్నాబాద్ జూన్ 25 :**
హుస్నాబాద్ మండలం పోతారం (ఎస్) గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. మహ్మదాపూర్ మాజీ సర్పంచ్ పిట్టల సంపత్ మృతి నేపథ్యంలో కొందరు రాజకీయ నాయకులు రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌పై చేస్తున్న ఆరోపణలు, అనుచిత వ్యాఖ్యలు బాధా కరమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెన్న రాజు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ సర్పంచ్ పిట్టల సంపత్ మృతి దురదృష్టకర సంఘటన అని, ఆయన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని చెప్పారు. అయితే ఈ విషాద ఘటనను కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం



ఉపయోగించుకోవడం సరైంది కాదన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి మంత్రి పొన్నం ప్రభాకర్ నిరంతరం కృషి చేస్తున్నారని, అలాంటి నాయకుడిపై ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు.మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బంక చందు మాట ్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి పనులు చేపట్టించినప్పటికీ సర్పంచులకు రావాల్సిన బిల్లులను సకాలంలో చెల్లించలేదని ఆరోపించారు. అప్పటి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే రాష్ట్రవ్యాప్తంగా అనేక మంది సర్పంచులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఆ సమస్యలను పరిష్కరించేందుకు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.మాజీ సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లుల చెల్లింపుపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఇప్పటికే జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించి, అర్హులైన వారికి నిబంధనల ప్రకారం బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారని చెప్పారు. పిట్టల సంపత్ మృతి విషయం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి ఆయనకు సంబంధించిన బిల్లులు, అలాగే ఇతర మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లుల అంశాన్ని పరిశీలించాలని మంత్రి సూచించారని వెల్లడించారు.అయితే కొందరు నాయకులు సంపత్ శవయాత్రను రాజకీయ వేదికగా మార్చుకొని మంత్రి పొన్నం ప్రభాకర్‌పై వ్యక్తిగత విమర్శలు చేయడం, బురద జల్లే ప్రయత్నాలు చేయడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన నాయకులు విషాద ఘటనలను రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం తగదన్నారు. కుటుంబానికి న్యాయం చేయడంపై దృష్టి పెట్టాల్సింది పోయి రాజకీయ లబ్ధి కోసం ఆరోపణలు చేయడం ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక కొందరు పరాయి నాయకులు ఉద్దేశపూర్వకంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రతిష్టను దెబ్బతీయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఇకపై ఇలాంటి నిరాధార ఆరోపణలు, వ్యక్తిగత దూషణలు కొనసాగితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజాస్వామ్యబద్ధంగా తగిన సమాధానం ఇస్తారని హెచ్చరించారు.ఈ సమావేశంలో హుస్నాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతుగంటి బాలయ్య, రిక్కల రాజిరెడ్డి, వేల్పుల సంపత్, భూక్య రమేష్ నాయక్, సంఘ శ్రీధర్, గాలిపల్లి శ్రీనివాస్, బెజ్జంకి బాబు, మామిడి తిరుపతి, గాజుల చంద్రయ్య, పంపర సంపత్, కాటం శ్రీనివాస్, లావుడియా తిరుపతి నాయక్, కొడముంజ మహేందర్,తాళ్లపల్లి రణధీర్ గౌడ్, కార్యకర్తలు, గ్రామ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల్లో అధికమవుతున్న టైప్ 2 డయాబెటిస్ సమస్య.. హెచ్చరిస్తున్న వైద్య నిపుణులు..

పిల్లల్లో ఒకప్పుడు చాలా అరుదుగా కనిపించిన టైప్-2 మధుమేహం ఇప్పుడు వేగంగా పెరుగుతున్న ఆరోగ్య సమస్యగా మారుతోంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం శారీరక చలనం తగ్గడం, అనారోగ్యకర ఆహారపు అలవాట్లు పెరగడం, ఊబకాయం అధికమవడం తదితర జీవనశైలి మార్పులు ఈ పరిస్థితికి ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. చిన్న వయసులోనే మధుమేహం రావడం వల్ల తక్షణ ఆరోగ్య సమస్యలతోపాటు భవిష్యత్తులో గుండె, మూత్రపిండాలు, నరాలు, కంటి ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. టైప్-2 మధుమేహం కేవలం చక్కెర ఎక్కువగా తినడం వల్లే వస్తుందని చాలామంది భావిస్తారు. అయితే అసలు సమస్య అది కాదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. పిల్లల ఆహారంలో అధిక కార్బోహైడ్రేట్లు, తక్కువ ఫైబర్, తక్కువ ప్రోటీన్ ఉన్నప్పుడు ఆ ఆహారం చివరికి గ్లూకోజ్‌గా మారి రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. దీంతో కాలక్రమేణా మధుమేహం ప్రమాదం పెరుగుతుంది.ప్యాకేజ్డ్ ఫుడ్స్ అనారోగ్యకరం..మరింత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, పిల్లలు తీసుకునే అనేక ప్యాకేజ్డ్ ఆహారాల్లో దాగి ఉన్న చక్కెరలు. ఆరోగ్యకరమని ప్రచారం చేసే ఫ్లేవర్డ్ యోగర్ట్‌లు, బ్రేక్‌ఫాస్ట్ సిరియల్స్, ప్యాకేజ్డ్ మిల్క్‌షేక్స్, బిస్కెట్లు, కెచప్ వంటి ఉత్పత్తుల్లో కూడా గణనీయమైన మోతాదులో చక్కెర ఉంటుంది. దీంతో పిల్లలు తెలియకుండానే వారి శరీరం భరించగల సామర్థ్యాన్ని మించి గ్లూకోజ్‌ను తీసుకుంటున్నారు. అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు కేవలం శారీరక ఆరోగ్యాన్నే కాదు, పిల్లల మానసిక స్థితిని కూడా ప్రభావితం చేస్తాయి. తరచూ ప్రాసెస్డ్ ఫుడ్స్, తీపి పదార్థాలు తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరిగి మళ్లీ తగ్గిపోతుంటాయి. ఈ హెచ్చుతగ్గులు పిల్లల్లో చిరాకు, అసహనం, అతిచురుకుదనం, ఏకాగ్రత లోపం వంటి సమస్యలకు దారితీస్తాయని నిపుణులు చెబుతున్నారు.

ఈ లక్షణాలు కనిపిస్తే..పిల్లల్లో టైప్-2 మధుమేహం ప్రారంభ దశలో కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. అధిక దాహం వేయడం, తరచూ మూత్ర విసర్జనకు వెళ్లడం, అసాధారణ అలసట, చూపు మసకబారడం, చిన్న



గాయాలు నెమ్మదిగా మానడం, తరచూ ఆకలి వేయడం వంటి సంకేతాలను తల్లిదండ్రులు గమనించాలి. ముఖ్యంగా మెడ, చంకల చుట్టూ నల్లని మచ్చలు కనిపిస్తే అది ఇన్సులిన్ నిరోధకతకు సంకేతం అవుతుందని వైద్యులు సూచిస్తున్నారు. ఈ సమస్యను నివారించడానికి పిల్లల ఆహారపు అలవాట్లలో మార్పులు తీసుకురావడం అత్యంత అవసరం. పండ్లు, కూరగాయలు, సంపూర్ణ ధాన్యాలు, ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారాలను ప్రోత్సహించాలి. తీపి పానీయాలు, జంక్ ఫుడ్, అధిక చక్కెర కలిగిన స్నాక్స్ వినియోగాన్ని పరిమితం చేయాలి. సమతుల ఆహారంలో ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకర కొవ్వులు ఉండేలా చూడాలి. శారీరక చలనం కూడా కీలక పాత్ర పోషిస్తుంది. పిల్లలు రోజుకు కనీసం ఒక గంటపాటు శారీరక వ్యాయామం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. క్రీడలు ఆడటం, సైకిల్ తొక్కడం, నృత్యం చేయడం లేదా కుటుంబ సభ్యులతో కలిసి నడకకు వెళ్లడం వంటి కార్యకలాపాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయి.శారీరక చలనం ఉండాలి..

స్క్రీన్ టైమ్‌ను నియంత్రించడం కూడా అవసరం. టెలివిజన్, మొబైల్ ఫోన్లు, కంప్యూటర్ల ముందు ఎక్కువ సమయం గడపకుండా చూసి, బయట ఆటలు ఆడేందుకు పిల్లలను ప్రోత్సహించాలి. ఇది శారీరక చలనాన్ని పెంచడమే కాకుండా ఊబకాయం ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా మధుమేహానికి దారితీసే ప్రమాద కారకాలను ముందుగానే గుర్తించవచ్చు. అలాగే పిల్లలకు చిన్నప్పటి నుంచే సమతుల ఆహారం, ఆరోగ్యకర జీవనశైలి ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం అవసరం. నిపుణుల అభిప్రాయం ప్రకారం మధుమేహం సమస్య కేవలం చక్కెర డబ్బాతో ప్రారంభం కాదు. శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లు, ప్రాసెస్డ్ ఆహారాలు, దాగి ఉన్న చక్కెరలు అధికంగా ఉండే బాల్య ఆహార విధానమే అసలు ప్రమాదం.

# జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడిగా నునావత్ మోహన్ నాయక్!

■ అక్కన్నపేటకు దక్కిన కీలక పదవి, నాయకులు, కార్యకర్తల హర్షం!



**హుస్నాబాద్ జూన్ 25 :** భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షునిగా అక్కన్నపేట మండల కేంద్రానికి చెందిన నునావత్ మోహన్ నాయక్ నియమితు లయ్యారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు మార్గదర్శకత్వంలో, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సూచనల మేరకు, జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ సిఫారసుతో రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు నేనావత్ రవికుమార్ ఈ నియామకాన్ని ప్రకటించారు.నియామకానంతరం మోహన్ నాయక్‌ను అక్కన్నపేట మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. శాలువాలు కప్పి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నునా-వత్ మోహన్ నాయక్ మాట్లాడుతూ, తనకు పార్టీ అప్పగించిన



బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమంతో పాటు జిల్లాలో గిరిజన మోర్చాను బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. పార్టీ విస్తరణ, బూత్ స్థాయి నుంచి సంస్థాగత బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తానని చెప్పారు.తనపై విశ్వాసం ఉంచి ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాంగోపాల్ రెడ్డి, మండల అధ్యక్షుడు రామంచ మహేందర్ రెడ్డి తదితర నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు చెరుకు సంపత్, మడక రవికుమార్, ఉపసర్పంచ్ అర్జున్ నాయక్, మాజీ సర్పంచులు మాలోత్ రాజ్‌కుమార్, సిహెచ్. కుమార్, మాజీ ఉపసర్పంచ్ వేముల ప్రసాద్, మహిళా మోర్చా నాయకులు మెడబోయిన స్వరూప స్వామి, కుంట సప్నారెడ్డి, నాయకులు జన్నారం కళ్యాణ్, కొండ్ల సంజీవరెడ్డి, రైనా నాయక్, పల్లె ప్రభాకర్ రెడ్డి, బొంకూరి రజనీకాంత్, జంగాపల్లి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ టీ వర్సెస్ బ్లాక్ టీ.. రెండింటిలో ఏది ఎక్కువ మేలు చేస్తుంది.. ఎవరు దేన్ని తాగాలి..?

ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ పొందిన పానీయాల్లో టీ ఒకటి. భారత్‌లో ఉదయం, సాయంత్రం టీ తాగడం చాలామందికి రోజువారీ అలవాటుగా మారింది. అందుబాటులో ఉన్న అనేక రకాల టీలలో గ్రీన్ టీ, బ్లాక్ టీ ఎక్కువగా వినియోగంలో ఉన్నాయి. ఈ రెండూ కామెలియా సినెన్సిస్ అనే మొక్క ఆకుల నుంచి తయారవుతున్నప్పటికీ, తయారీ విధానంలో ఉండే తేడాల కారణంగా వాటి రుచి, రంగు, ఆరోగ్య ప్రయోజనాలు భిన్నంగా ఉంటాయి. గ్రీన్ టీ ప్రాసెసింగ్ సమయంలో ఆక్సీకరణకు గురికాకుండా ఉండటంతో ఇందులో క్యాటెకిన్స్ అనే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు అధికంగా నిల్వ ఉంటాయి. ముఖ్యంగా ఈజీసీజీ అనే సమ్మేళనం జీవక్రియల ఆరోగ్యానికి, రక్తంలో చక్కెర నియంత్రణకు ఉపయోగపడుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. మరోవైపు బ్లాక్ టీ పూర్తిగా ఆక్సీకరణకు గురవుతుంది. ఈ ప్రక్రియలో క్యాటెకిన్స్ థియాఫ్లావిన్స్, థియారుబిజిన్స్‌గా మారి గుండె ఆరోగ్యానికి, జీర్ణవ్యవస్థకు ప్రత్యేక ప్రయోజనాలు అందిస్తాయి.యాంటీ ఆక్సిడెంట్లకు నిలయం గ్రీన్ టీ..గ్రీన్ టీని యాంటీ ఆక్సిడెంట్లకు మంచి వనరుగా పరిగణిస్తారు. ఇవి శరీరంలో ఆక్సిడేటివ్ ఒత్తిడిని తగ్గించడంలో, వాపులను నియంత్రించడంలో, దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. గ్రీన్ టీ తీసుకోవడం వల్ల మెదడు పనితీరు మెరుగుపడటం, కొవ్వు కరిగే ప్రక్రియ వేగవంతం కావడం, గుండె జబ్బుల ప్రమాదం తగ్గడం వంటి ప్రయోజనాలు ఉంటాయని అధ్యయనాలు చెబుతున్నాయి. గ్రీన్ టీలో ఉండే ఎల్-థియానిన్ అనే అమినో ఆమ్లం మనసుకు ప్రశాంతతను కలిగించడంతోపాటు ఏకాగ్రతను కూడా పెంచుతుంది. అలాగే ఈజీసీజీ కొవ్వు ఆక్సీకరణను పెంచి, పిండి పదార్థాల జీర్ణక్రియలో పాల్గొనే కొన్ని ఎంజైమ్‌లను నిరోధించడం ద్వారా భోజనం తర్వాత రక్తంలో చక్కెర ఒక్కసారిగా పెరగకుండా సహాయపడుతుంది. ఫ్రీ రాడికల్స్‌ను నిర్వీర్యం చేసి కాలేయ ఆరోగ్యాన్ని కాపాడటంలో, కణాల వృద్ధాప్యాన్ని మందగించడంలో కూడా ముఖ్య పాత్ర పోషిస్తుంది.జీర్ణాశయ ఆరోగ్యానికి మేలు చేసే బ్లాక్ టీ..బ్లాక్ టీ గ్రీన్ టీ కంటే ఎక్కువ ఆక్సీకరణకు గురవుతుంది కాబట్టి దాని రంగు ముదురు గోధుమరంగులో ఉండి రుచి మరింత గాఢంగా ఉంటుంది. ఇందులో ఉండే థియాఫ్లావిన్స్, థియారుబిజిన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పరిశోధనల ప్రకారం బ్లాక్ టీ జీర్ణాశయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడం, కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడం, రక్తనాళాల పనితీరును మెరుగుపరచడం ద్వారా గుండె ఆరోగ్యానికి



మద్దతు ఇస్తుంది. బ్లాక్ టీలో కెఫీన్ పరిమాణం గ్రీన్ టీ కంటే కొంత ఎక్కువగా ఉంటుంది. అందువల్ల ఇది త్వరగా శక్తిని అందిస్తుంది. కాఫీకి ప్రత్యామ్నాయంగా బలమైన పానీయం కోరుకునేవారికి బ్లాక్ టీని మంచి ఎంపికగా భావిస్తారు. అయితే ఈ రెండు టీలకు కొన్ని ప్రతికూలతలు కూడా ఉన్నాయి. గ్రీన్ టీలోని క్యాటెకిన్స్ మొక్కల ఆధారిత ఐరన్ శోషణను తగ్గించే అవకాశాలు ఉంటాయి. అలాగే టానిన్లు లేదా కెఫిన్‌కు సున్నితంగా స్పందించే వ్యక్తుల్లో జీర్ణాశయ అసౌకర్యం కలిగించే అవకాశం ఉంటుంది.దేన్ని తాగాలి..బ్లాక్ టీని అధికంగా తీసుకుంటే ఆందోళన, నిద్రలేమి, యాసిడ్ రిఫ్లక్స్ వంటి సమస్యలు తలెత్తుతాయి. గ్రీన్ టీ మాదిరిగానే ఇది కూడా ఐరన్ శోషణను కొంతవరకు తగ్గించే అవకాశం ఉంటుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఏ టీ ఆరోగ్యకరమనే ప్రశ్నకు ఒకే సమాధానం ఉండదు. వ్యక్తిగత ఆరోగ్య లక్ష్యాల ఆధారంగా ఎంపిక మారుతుంది. రక్తంలో చక్కెర నియంత్రణ, టైప్-2 మధుమేహం ప్రమాదాన్ని తగ్గించడం, అధిక యాంటీ ఆక్సిడెంట్లు పొందడం లేదా ప్రశాంతతతో కూడిన పానీయం కోరుకునేవారికి గ్రీన్ టీ అనుకూలంగా ఉంటుంది. మరోవైపు కాఫీకి ప్రత్యామ్నాయంగా శక్తినిచ్చే పానీయం కావాలనుకునేవారు, గుండె ఆరోగ్యంపై దృష్టి పెట్టేవారు, జీర్ణవ్యవస్థకు మద్దతు కోరుకునేవారు లేదా గాఢమైన రుచిని ఇష్టపడేవారు బ్లాక్ టీని ఎంచుకోవచ్చు. గ్రీన్ టీ, బ్లాక్ టీ రెండింటికీ ప్రత్యేక ప్రయోజనాలు ఉంటాయి. పరిమిత మోతాదులో వీటిని తీసుకోవడం ద్వారా ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితులు, అవసరాలను పరిగణనలోకి తీసుకుని ఎంపిక చేసుకోవడం భాగంగా చేర్చడం ద్వారా మరిన్ని తెలియజేస్తున్నారు.

# వైభవ్ సూర్యవంశీకి ప్రత్యేక డ్రెస్సింగ్ రూమ్



భారత సీనియర్ క్రికెట్ జట్టులోకి దూసుకొచ్చిన 15 ఏళ్ల ఓపెనింగ్ బ్యాటింగ్ సంచలనం వైభవ్ సూర్యవంశీ అరంగేట్రానికి ముందే అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. త్వరలో జరగబోయే ఐర్లాండ్, ఇంగ్లాండ్ టీ20 సిరీస్‌ల కోసం భారత జట్టులో చోటు దక్కించుకున్న ఈ టీనేజ్ స్టార్, బ్రిటన్ పర్యటనలో ఒక వింతైన పరిస్థితిని ఎదుర్కోబోతున్నాడు. అతను మైనర్ (చిన్నపిల్లవాడు) కావడంతో అక్కడి 'మైనర్ల రక్షణ నిబంధనల' ( ప్రకారం అతనికి పర్యటన పొడవునా ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. యునైటెడ్ కింగ్‌డమ్ క్రికెట్ నిబంధనల ప్రకారం, 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీని 'అండర్-16' ఆటగాడిగా (మైనర్‌గా) పరిగణిస్తారు, పెద్దవాడిగా కాదు. బ్రిటన్ చట్టాల ప్రకారం మైనర్లయిన ఆటగాళ్లు వయసులో పెద్దవారైన మిగతా జట్టు సభ్యులతో కలిసి డ్రెస్సింగ్ రూమ్‌లను గానీ, షవర్ (స్నానపు) గదులను గానీ పంచుకోవడానికి వీల్లేదు. ఇది ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు యొక్క భద్రతా ఫ్రేమ్‌వర్క్‌లో ఒక భాగం. 16 ఏళ్ల లోపు ఉన్న ఆటగాళ్లు పెద్దలతో కలిసి ఒకే డ్రెస్సింగ్ రూమ్ వాడటాన్ని ఇది నిషేధిస్తుంది. స్వతంత్ర క్రికెట్ నియంత్రణ సంస్థ తో పాటు మ్యాచ్‌లు జరిగే స్టేడియాల సేఫ్‌గార్డింగ్ అధికారులు ఈ నియమాలను పర్యవేక్షిస్తారు. ఈ ఆంక్షలు ఉన్నప్పటికీ, వైభవ్ సూర్యవంశీ జట్టులోని మిగతా సభ్యులతో కలిసి టీమ్ మీటింగ్‌లు, వ్యూహాత్మక చర్చలు, వార్మ్-అప్ సెషన్లు, మ్యాచ్ రోజున జరిగే అన్ని కార్యక్రమాల్లోనూ సాధారణంగానే పాల్గొంటాడు. ఈ పరిమితులు కేవలం మ్యాచ్ దుస్తులు మార్చుకునేటప్పుడు లేదా షవర్ ఉపయోగించేటప్పుడు మాత్రమే వర్తిస్తాయి. ఆ సమయంలో అతనికి కేటాయించిన ప్రత్యేక ప్రైవేట్ గదిని ఉపయోగించాలి. ఒకవేళ ప్రధాన డ్రెస్సింగ్ రూమ్‌ను ఉపయోగించాల్సి వస్తే, మిగతా ఆటగాళ్లు ఎవరూ లేని సమయంలో నిర్దేశిత టైంలో మాత్రమే అతనికి అనుమతి ఉంటుంది. భారత్-ఇంగ్లాండ్ సిరీస్ అనేది రెండు దేశాల మధ్య జరిగే ద్వైపాక్షిక సిరీస్ మాత్రమే కానీ అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ నిర్వహించే టోర్నమెంట్ కాదు. కాబట్టి ఈ విషయంలో ఐసీసీకి ఎలాంటి అధికారం ఉండదని నివేదికలు స్పష్టం చేశాయి. "ఈ సేఫ్‌గార్డింగ్ నిబంధనలు ద్వైపాక్షిక సిరీస్‌లకు వర్తించవు. భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ సిరీస్ ఐసీసీ ఈవెంట్ కాదు కాబట్టి అండర్-16 క్రికెటర్ల కోసం ప్రత్యేక ఐసీసీ రూల్స్ ఏవీ లేవు. ఇది పూర్తిగా యూకే దేశ చట్టం, ఇందులో ఐసీసీ జోక్యం చేసుకోలేదు" అని హిందుస్థాన్ టైమ్స్ పత్రిక ఒక అధికారిక ప్రతినిధి మాటలను ఉటంకించింది. భారత జట్టు ఐర్లాండ్ పర్యటనకు వెళ్లినప్పుడు కూడా ఇదే రకమైన నిబంధనలను పాటిస్తామని 'క్రికెట్ ఐర్లాండ్' స్పష్టం చేసింది. క్రికెట్ ఐర్లాండ్ ప్రతినిధి మాట్లాడుతూ.. "పెవిలియన్‌లో భారత జట్టు కోసం మూడు విడివిడి గదులను కేటాయించాం, అలాగే సేఫ్‌గార్డింగ్ చట్టాల గురించి వారికి వివరించాం. నిబంధనలన్నీ సక్రమంగా అమలు జరిగేలా మేము పర్యవేక్షిస్తాం, అయితే బీసీసీఐ కూడా యూకే చట్టాల ప్రకారం ఈ విషయాలను హ్యాండిల్ చేస్తుంది. మా విధానాలు బ్రిటన్ లోని ఉత్తమ పద్ధతులకు అనుగుణంగానే ఉన్నాయి" అని తెలిపారు. ఏదేమైనా ఒక అంతర్జాతీయ పర్యటనలో ఒక భారత ఆటగాడి కోసం ఇలాంటి ప్రత్యేక ఏర్పాట్లు చేయడం క్రికెట్ చరిత్రలో చాలా అరుదైన విషయమనే చెప్పాలి.

# మెస్సీ పేరు వినగానే అసహనం!



ఫిఫా వరల్డ్ కప్ 2026లో పోర్చుగల్ స్టార్ ఫుట్‌బాలర్ క్రిస్టియానో రొనాల్డో సరికొత్త రికార్డులతో దూసుకుపోతున్నాడు. ఉజ్బెకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో పోర్చుగల్ 5-0 తేడాతో ఘనవిజయం సాధించగా.. రొనాల్డో రెండు అద్భుతమైన గోల్స్ చేశాడు. ఈ గోల్స్‌తో ఆరు వేర్వేరు ప్రపంచకప్‌లలో గోల్స్ చేసిన ప్రపంచంలోనే ఏకైక ఆటగాడిగా క్రిస్టియానో రొనాల్డో చరిత్ర సృష్టించాడు. అంతే కాకుండా వరల్డ్ కప్‌లలో పోర్చుగల్ తరఫున అత్యధిక గోల్స్ (10) చేసిన ఆటగాడిగా కూడా రికార్డు సాధించాడు. అయితే ఈ చారిత్రాత్మక విజయం తర్వాత మీడియా సమావేశంలో చోటుచేసుకున్న ఓ సంఘటన ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మ్యాచ్ ముగిసిన అనంతరం 'మిక్స్‌డ్ జోన్' ఇంటర్వ్యూలో క్రిస్టియానో రొనాల్డో మీడియాతో మాట్లాడుతుండగా.. ఒక స్పానిష్ జర్నలిస్ట్ అర్జెంటీనా కెప్టెన్ లియోనెల్ మెస్సీ, కిలియన్ ఎంబాపేల గురించి ప్రశ్నించడం ప్రారంభించారు. అయితే ఆ ప్రశ్న పూర్తిగా ముగియక ముందే రొనాల్డో తీవ్ర అసహనానికి గురయ్యారు. జర్నలిస్ట్ వైపు నుంచి ముఖం తిప్పేసుకుని, పక్కనే ఉన్న మరో రిపోర్టర్ వైపు సైగ చేస్తూ తదుపరి ప్రశ్న అడగాలని కోరాడు. దీంతో సదరు రిపోర్టర్ తన ప్రశ్నను మధ్యలోనే ఆపేయాల్సి వచ్చింది. నాకౌట్ రౌండ్‌లో పోర్చుగల్, అర్జెంటీనా జట్లు తలపడే అవకాశం ఉందనే అంశంపై జర్నలిస్టులు ప్రశ్నించగా.. రొనాల్డో కొంతమేర స్పందించాడు. "దీనికి ఏం సమాధానం చెప్పాలో నాకు తెలియడం లేదు. ఈ ప్రశ్నకు పెద్దగా అర్థం లేదు, కానీ ఒకవేళ ఆ మ్యాచ్ జరిగితే మాత్రం చాలా అద్భుతంగా ఉంటుంది" అని రొనాల్డో అన్నాడు. అయితే ఆ తర్వాత కూడా జర్నలిస్టులు మెస్సీ చేసిన గోల్స్ గురించి పదే పదే ప్రశ్నించడంతో రొనాల్డోకు కోపం నశాలానికి అంటింది. "నాకు ఇతరుల గురించి ఎలాంటి పట్టింపు లేదు, అక్కడ ఎంబాపే కూడా గోల్స్ చేశాడు" అని కోపంగా సమాధానమిస్తూ ఇంటర్వ్యూ మధ్యలోనే అక్కడి నుంచి వెళ్లిపోయాడు. క్రిస్టియానో రొనాల్డో, లియోనెల్ మెస్సీల మధ్య మైదానంలో ఉన్న పంతం, పోటీ ఈనాటిది కాదు. గత రెండు దశాబ్దాలుగా వీరిద్దరిలో అత్యుత్తమ ఆటగాడు ఎవరనే అంశంపై ఫుట్‌బాల్ ప్రపంచంలో నిరంతరం చర్చ జరుగుతూనే ఉంది. ముఖ్యంగా 2009 నుంచి 2018 మధ్య కాలంలో రొనాల్డో రియల్ మాడ్రిడ్‌కు, మెస్సీ బార్సిలోనా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తూ స్పానిష్ లీగ్ 'లా లిగా'లో ఆడినప్పుడు వీరి మధ్య పోటీ పీక్స్‌కు చేరింది. ఇప్పటికీ వీరిద్దరి అభిమానులు సామాజిక మాధ్యమాలలో ఒకరినొకరు ట్రోల్ చేసుకుంటూనే ఉంటారు. రొనాల్డో తాజా ప్రదర్శనతో మైదానం వెలుపల కూడా వీరి మధ్య ఉన్న రైవల్రీ మరోసారి స్పష్టమైంది.



## సన్‌రైజర్స్ హైదరాబాద్‌లోకి
# నూర్ అహ్మద్

ఐపీఎల్ 2027 సీజన్‌కు ముందే ఆటగాళ్ల బదిలీల వ్యవహారం క్రికెట్ వర్గాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్సీ పదవి నుంచి తప్పుకున్న రిషబ్ పంత్ తిరిగి ఢిల్లీ క్యాపిటల్స్‌కు వెళ్తుండటం.. బదులుగా కుల్దీప్ యాదవ్ లక్నో జట్టులోకి వస్తున్నాడనే వార్తలతో ట్రేడింగ్ మార్కెట్ ఇప్పటికే వేడెక్కింది. ఈ క్రమంలోనే సీఎస్కే స్టార్ స్పిన్నర్ ఆఫ్ఘనిస్తాన్‌కు చెందిన నూర్ అహ్మద్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులోకి ట్రేడ్ చేయబోతున్నారంటూ ఎక్స్ వేదికగా ఓ వార్త తెగ వైరల్ అవుతోంది. వైరల్ అవుతున్న సోషల్ మీడియా పోస్టుల ప్రకారం.. సన్‌రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యం తమ జట్టులోకి ఓ మంచి స్పిన్నర్‌ను తీసుకోవాలని గట్టిగా ప్రయత్నిస్తోందని.. అందులో భాగంగానే సీఎస్కే స్పిన్నర్ నూర్ అహ్మద్ ప్రదర్శన పట్ల ఆరెంజ్ ఆర్మీ యాజమాన్యం ఎంతో నమ్మకంతో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

# శతకంతో చెలరేగిన సాయి సుదర్శన్



శ్రీలంక-ఏతో జరుగుతున్న అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లో భారత్-ఏ ఓపెనర్ సాయి సుదర్శన్(175 బంతుల్లో 19 ఫోర్లతో 132) శతకంతో చెలరేగాడు. దాంతో తొలి రోజు ఆట ముగిసే సమయానికి భారత్-ఏ తొలి ఇన్నింగ్స్‌లో 86 ఓవర్లల్లో 4 వికెట్లకు 333 పరుగులు చేసింది.సాయి సుదర్శన్‌తో పాటు కెప్టెన్ ధ్రువ్ జురెల్(138 బంతుల్లో 5 ఫోర్లతో 68 బ్యాటింగ్), తెలుగు తేజం షేక్ రషీద్(92 బంతుల్లో 4 ఫోర్లతో 53) అజేయ హాఫ్ సెంచరీలతో రాణించారు. శ్రీలంక-ఏ బౌలర్లలో సుదీర రెండు వికెట్లు తీయగా.. చామిక గుణశేఖర, రావిందు ఫెర్నాండో తలో వికెట్ తీసారు.గురువారం ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్ బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనర్లు సాయి సుదర్శన్, ఆయుష్ పాండే(25) అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. తొలి వికెట్‌కు 82 పరుగులు జోడించారు. ఆయుష్ పాండేను తిలకరత్నే ఔట్ చేయగా.. దేవదత్ పడిక్కల్ సాయంతో సాయి సుదర్శన్ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు.అయితే పడిక్కల్(12) ఎల్బీగా వెనుదిరిగాడు. ఈ పరిస్థితుల్లో రుతురాజ్ గైక్వాడ్‌తో కలిసి సాయి సుదర్శన్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. ఈ ఇద్దరూ ఆచితూచి ఆడటంతో పరుగుల వేగం తగ్గింది. మూడో వికెట్‌కు 85 పరుగులు జోడించిన అనంతరం రుతురాజ్ గైక్వాడ్(22) ఎల్బీగా పెవిలియన్ చేరాడు. క్రీజులోకి ధ్రువ్ జురెల్ రాగా.. సాయి సుదర్శన్ శతకం పూర్తి చేసుకున్నాడు. సెంచరీ అనంతరం సాయి సుదర్శన్‌ను గుణశేఖర్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు.తెలుగు తేజం షేక్ రషీద్‌తో కలిసి ఆచితూచి ఆడిన ధ్రువ్ జురెల్ మరో వికెట్ పడకుండా తొలి రోజు ఆటను ముగించాడు. ఈ ఇద్దరూ హాఫ్ సెంచరీలు పూర్తి చేసుకోవడంతో ఐదో వికెట్‌కు అజేయంగా 116 పరుగుల భాగస్వామ్యం నమోదైంది.



# అక్షితా రాజ్‌తో ఆకాశ్ దీప్ వివాహం

భారత పేస్ బౌలర్ ఆకాశ్ దీప్ ఇటీవల పెళ్లి చేసుకున్నాడు. తన పెళ్లికి సంబంధించిన వీడియోలు, ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశాడు. అయితే పెళ్లిక హాజరైన ఓ అతిథి రోహిత్, కోహ్లి, ధోనీని ఎందుకు పిలవలేదు అంటూ అడగ్గా.. ఆకాశ్ దీప్ చమత్కారంగా సమాధానమిచ్చాడు. వారణాసికి వాళ్లు వచ్చి ఉంటే పెళ్లి ఎవరైనా జరిగనిచ్చేవారా? అంటూ ఫన్నీగా చెప్పాడు. ప్రస్తుతం గాయాల భారిన పడ్డ ఆకాశ్ దీప్ జట్టులో చోటు కోల్పోయాడు.టీమిండియా పేస్ బౌలర్ ఆకాశ్ దీప్ ఇటీవల వారణాసిలో అంగరంగ వైభవంగా అక్షితా రాజ్‌ను వివాహం చేసుకున్నాడు. తన పెళ్లి వేడులకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. అభిమానులు, టీమిండియా ఫ్యాన్స్ అందరూ ఆకాశ్‌కు కామెంట్స్ రూపంలో శుభాకాంక్షలు తెలిపారు. అయితే, ఈ వివాహానికి హాజరైన ఓ అతిథి ఆకాశ్ దీప్‌ను ఓ ఆసక్తికర ప్రశ్న అడగ్గా, అంతకంటే ఇంట్రెస్టింగ్ ఆన్సర్ ఇచ్చాడు ఆకాశ్ దీప్.విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, ఎంఎస్ ధోనీని వివాహానికి ఎందుకు ఆహ్వానించలేదంటూ ఒక అతిథిని ఆకాశ్ దీప్‌ను ప్రశ్నించాడు. దానికి ఆకాశ్ దీప్ సరదాగా స్పందిస్తూ వాళ్లు వస్తే ఇక్కడ వారణాసిలో పెళ్లి జరగనిస్తారా? అంటూ ఫన్నీగా జవాబిచ్చాడు. ధోనీ, విరాట్, రోహిత్ వంటి స్టార్ క్రికెటర్లు పెళ్లికి హాజరైతే భారీ సంఖ్యలో అభిమానులు తరలివస్తారు.. అప్పుడు పెళ్లి వేడుక ప్రశాంతంగా సాగదు కదా అన్న అర్థంలో ఆకాశ్ దీప్ చమత్కారంగా కామెంట్స్ చేశాడు. ఐపీఎల్‌లో గుర్తింపు తెచ్చుకున్న ఆకాశ్ దీప్, డొమెస్టిక్ క్రికెట్‌లోనూ రాణించి టీమిండియాలో చోటు దక్కించుకున్నాడు.

# వన్డే ప్రపంచకప్ 2027లో రో-కో ఆడాలి

### - సెలక్టర్లకు రవిచంద్రన్ అశ్విన్ సూచన

వన్డే ప్రపంచకప్ 2027లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆడటంపై వస్తున్న పుకార్లకు రవిచంద్రన్ అశ్విన్ గట్టి కౌంటర్ ఇచ్చాడు. వీరిద్దరిపై పనిగట్టుకుని కొందరు నెగెటివ్ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డాడు. తన వ్యక్తిగత అభిప్రాయం ప్రకారం వచ్చే ప్రపంచకప్‌లో రో-కో కచ్చితంగా ఆడాలని స్పష్టం చేశాడు. అలాగే బీసీసీఐ సెలక్టర్లు కూడా వీరి భవితవ్యంపై ఇప్పుడే ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకుంటే.. ఎలాంటి గందరగోళం లేకుండా వారు పూర్తి నమ్మకంతో టోర్నీకి సిద్ధమవుతారని అశ్విన్ సూచించాడు.టీమిండియా స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ , విరాట్ కోహ్లీ .. భవితవ్యంపై భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. వన్డే ప్రపంచకప్ 2027లో ఆడటమే లక్ష్యంగా రోహిత్, కోహ్లీ అడుగులు వేస్తున్నారు. కానీ వారు ఈ మెగా టోర్నీలో ఆడతారా.. లేదా అనే అంశంపై బీసీసీఐ ఇప్పటివరకు స్పష్టత ఇవ్వడం లేదు. కొందరు.. రోకో ప్రపంచకప్ ఆడరని.. మరికొందరు ఆడాలని కామెంట్లు చేస్తున్నారు. ఇదే విషయంపై అశ్విన్ మాట్లాడాడు. వీరిపై సెలక్టర్లు వీలైనంత త్వరగా నిర్ణయం తీసుకోవాలని సూచించాడు.ఇటీవల కాలంలో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ గురించి వస్తున్న వార్తలు బాలేవు. కొందరు పనిగట్టుకుని నెగెటివ్ ప్రచారం చేస్తున్నారు. అసలు ఎక్కడ నుంచి ఇలాంటి నెగెటివ్ ప్రచారం వస్తోందో తెలియడం లేదు. కొందరు మాత్రం ఈ ఇద్దరు ప్రపంచ కప్‌లో ఆడకూడదని గట్టిగా కోరుకుంటున్నారు. ఎందుకు ఇలాంటి ఆలోచన చేస్తున్నారో మాత్రం అర్థం కావడంలేదు. కొందరేమో వారు ఆడకపోవచ్చని అనుమానాలు వచ్చేలా మాట్లాడుతున్నారు. మరికొందరు మాత్రం రో-కో ఉంటేనే బాగుంటుందంటారు. నా వ్యక్తిగత అభిప్రాయం ప్రకారం వన్డే ప్రపంచకప్ 2027లో రోహిత్, కోహ్లీ తప్పకుండా ఆడాలి" అని అశ్విన్ వ్యాఖ్యానించాడు. ఇదే సమయంలో అశ్విన్.. భారత సెలక్టర్లకు కీలక సూచన చేశాడు. "దక్షిణాఫ్రికా వేదికగా జరిగే వన్డే ప్రపంచ కప్‌లో కోహ్లీ, రోహిత్ ఉండాలని మీరు కోరుకుంటే.. ఇప్పుడే నిర్ణయం తీసుకోండి. అలా చేయడం వల్ల టోర్నీ నాటికి వారు పూర్తి సన్నద్ధతతో, విశ్వాసంతో ఉంటారు. ఒకవేళ ఎలాంటి నిర్ణయం తీసుకోకపోతే.. ముమ్ముందు ఈ అంశం మరింత సంక్లిష్టంగా మారుతుంది. గందరగోళానికి దారి తీస్తుంది" అని రవిచంద్రన్ అశ్విన్ తన మనసులోని మాటను బయటపెట్టాడు. రోహిత్, కోహ్లీ టెస్ట్, టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించి కేవలం వన్డేలు మాత్రమే ఆడుతున్నారు. రోహిత్ ఇటీవల అఫ్ఘాన్‌తో వన్డే సిరీస్‌లో రాణించాడు. గాయం కారణంగా కోహ్లీ ఈ సిరీస్‌కు దూరమయ్యాడు. వచ్చే నెలలో ఇంగ్లాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌లో వీరిద్దరూ పాల్గొనే అవకాశం ఉంది.

# రోహిత్ శర్మ సక్సెస్ సీక్రెట్ ఇదే..



క్రికెట్ మైదానంలో పరుగుల వరద పారించే టీమిండియా స్టార్ ఓపెనర్, హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ బ్యాటింగ్ స్టైల్‌కు కోట్లాది మంది అభిమానులున్నారు. అయితే కఠోర శ్రమ, అద్భుతమైన ప్రతిభతో పాటు రోహిత్ సక్సెస్ వెనుక కొన్ని సీక్రెట్స్, నమ్మకాలు ఉన్నాయనే విషయం మీకు తెలుసా? ఆటగాళ్ల నమ్మకాలు.. హిట్‌మ్యాన్ సెంటిమెంట్లు..: క్రికెట్ ప్రపంచంలో ప్రతిభ ఎంత ముఖ్యమో.. అదృష్టం కూడా అంతే కీలకమని చాలామంది ఆటగాళ్లు నమ్ముతుంటారు. మైదానంలోకి అడుగుపెట్టే ముందు ఒక్కొక్కరికి ఒక్కో రకమైన అలవాటు లేదా సెంటిమెంట్ ఉంటుంది. పూర్వకాలం నుంచి నేటి తరం ఆటగాళ్ల వరకు ఏదో ఒక నమ్మకాన్ని గుడ్డిగా అనుసరిస్తూనే ఉన్నారు. మన భారత జట్టు మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ కూడా ఇందుకు మినహాయింపు కాదు. తన సుదీర్ఘ క్రికెట్ కెరీర్‌లో ఎన్నో అద్భుత విజయాలు సాధించిన రోహిత్.. ప్రతి మ్యాచ్‌కు ముందు మూడు ప్రత్యేకమైన అలవాట్లను, సెంటిమెం ట్లను తూచా తప్పకుండా పాటిస్తుంటారు. కాఫీ గ్లాసుతోనే రోహిత్ రోజు షురూ..: రోహిత్ శర్మ రోజువారీ జీవితంలో కాఫీకి ఒక ప్రత్యేక స్థానం ఉంది. మ్యాచ్ ఉన్న రోజు ఉదయం నిద్ర లేవగానే హిట్‌మ్యాన్ కచ్చితంగా కాఫీ గ్లాసుతోనే తన రోజును ప్రారంభిస్తారు. ఉదయాన్నే కాఫీ తాగడం వల్ల ఆ రోజంతా తనకు ఎంతో అదృష్టం కలిసివస్తుందని రోహిత్ బలంగా నమ్ముతారు. మ్యాచ్ రోజుల్లో కాఫీ తాగడానికి ముందే టీ లేదా ఎలాంటి పండ్ల రసాలను ముట్టుకోవడానికి కూడా ఆయన ఇష్టపడరు. కేవలం వేడి వేడి కాఫీ మాత్రమే తన మానసిక స్థితిని మార్చి, మైదానంలో రాణించేలా చేస్తుందని రోహిత్ సెంటిమెంట్. భార్య రితికకు ఫోన్ కాల్.. విజయానికి అసలు మంత్రం..: మైదానంలో ఎంత ఒత్తిడి ఉన్నా.. టీమ్ మీటింగ్‌కు వెళ్లే ముందు రోహిత్ శర్మ తన భార్య రితికా సజ్దేకు కచ్చితంగా ఫోన్ చేస్తారు. రితికతో మాట్లాడటం రోహిత్‌కు మానసిక ప్రశాంతతను ఇవ్వడమే కాకుండా, మైదానంలో భారీ స్కోర్లు సాధించడానికి ఒక అదృశ్య శక్తిలా పనిచేస్తుందని ఆయన భావిస్తారు. సాధారణంగా రితికా సజ్దే ప్రతి మ్యాచ్‌లోనూ స్టేడియంలో కూర్చుని రోహిత్‌ను ప్రోత్సహిస్తూ కనిపిస్తుంటారు. అయితే మ్యాచ్ ప్రారంభానికి ముందు ఆమెతో మాట్లాడటం హిట్‌మ్యాన్ విజయ రహస్యాల్లో అత్యంత ముఖ్యమై నది. కుడికాలే ముఖ్యం.. ఒత్తిడిని జయించే రహస్యం. .: ఇక మూడవ, అత్యంత ఆసక్తికరమైన సెంటిమెంట్ ఏంటంటే.. రోహిత్ శర్మ బ్యాటింగ్ చేయడానికి మైదానంలోకి అడుగుపెట్టేటప్పుడు ఎల్లప్పుడూ తన కుడికాల్ని మొదట లోపల పెడతారు. ప్రపంచ క్రికెట్‌లో చాలా మంది దిగ్గజాలు ఈ కుడికాలి సెంటిమెం ట్‌ను పాటిస్తారు. దీనితో పాటు, మైదానంలో ఒత్తిడి ఎక్కువగా ఉన్నప్పుడు రోహిత్ స్టేడియంలో తనకు నచ్చిన ఒక నిర్దిష్టమైన స్థలాన్ని లేదా వైపును నిరంతరం చూస్తూ ఉంటారు. అలా చూడటం వల్ల తన మనసుకు ప్రశాంతత లభిస్తుందని, ఎంతటి కఠినమైన పరిస్థితులనైనా ఎదుర్కొనే ధైర్యం వస్తుందని రోహిత్ నమ్ముతారు.

శుక్రవారం ,
జూన్ 26, 2026
మన ప్రజావాణి
తెలుగు డైలీ



# ఓజి -2 సీక్వెల్‌కు పవన్ రెడీ

## సోషల్ మీడియాలో స్పెషల్ వీడియో విడుదల




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, యంగ్ డైరెక్టర్ సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కిన గ్యాంగ్‌స్టర్ డ్రామా 'ఓజీ' బాక్సాఫీస్ దగ్గర సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. అయితే ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'ఓజీ 2' రానున్న విషయం ఇప్పటికే అధికారికంగా ప్రకటించగా, తాజాగా ఆ సినిమా పనులు అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఈ విషయాన్ని తెలుపుతూ చిత్రబృందం గురువారం ఒక స్పెషల్ వీడియోను సోషల్ మీడియా వేదికగా విడుదల చేసింది. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. 'గంభీర కథ సిద్ధమవుతోంది. తుపాను రావడానికి ముందు నిశ్శబ్దం ఉంటుంది' అనే పవర్‌ఫుల్ క్యాప్షన్‌తో ఈ అప్‌డేట్ ఇచ్చారు. విడుదలైన వీడియోలో డైరెక్టర్ సుజీత్‌తో కలిసి పవన్ కళ్యాణ్ స్క్రిప్ట్ గురించి చర్చిస్తున్న విజువల్స్ ఉన్నాయి. చివర్లో పవన్ కళ్యాణ్ 'నేను రెడీ' అని చెప్పడం నెటిజన్లను, మెగా అభిమానులను విపరీతంగా ఆకర్షిస్తోంది. దీంతో 'ఓజీ 2' షూటింగ్ త్వరలోనే సెట్స్ మీదకు వెళ్లనుందని స్పష్టమవుతోంది. మొదటి భాగానికి సంగీత దర్శకుడిగా పని చేసిన థమన్ ఎస్ ఈ సీక్వెల్‌కు కూడా మ్యూజిక్ అందించనున్నారు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య నిర్మిస్తున్న ఈ భారీ చిత్రంపై అంచనాలు ఇప్పటికే పీక్స్‌లో ఉన్నాయి. 'ఓజీ' మొదటి భాగంలో చూపించిన పవర్‌ఫుల్ గ్యాంగ్‌స్టర్ వరల్డ్‌ను ఈ సీక్వెల్‌లో మరింత పెద్ద స్థాయిలో, కొత్త కోణంలో చూపించనున్నారని టాక్. ప్రస్తుతం రాజకీయాలతో బిజీగా ఉన్న పవన్ కళ్యాణ్, 'ఓజీ 2' కోసం డేట్స్ కేటాయించడంతో అభిమానుల్లో ఫుల్ జోష్ నెలకొంది.



# మామ సినిమాకు అల్లుడు క్లాప్

## బాలకృష్ణ 112వ చిత్రానికి లోకేశ్ కెమెరా ఆన్

రాజధాని అమరావతిలో నందమూరి నటసింహం బాలకృష్ణ 112వ చిత్రం గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. సినిమా ప్రారంభోత్సవ వేడుకలకు మంత్రులు నారా లోకేశ్, కందుల దుర్గేష్ ముఖ్య అతిథులుగా హాజరై.. క్లాప్ కొట్టి, కెమెరా స్విచ్‌ఆన్ చేశారు. ఈ సందర్భంగా హీరో బాలకృష్ణ మాట్లాడుతూ.. సినిమా ఓపెనింగ్ కోసం వచ్చిన మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సినిమా మొదటి షాట్‌ను డైరెక్ట్ చేసిన నందమూరి తేజస్వినికి ధన్యవాదాలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద సినిమాకి క్లాప్ కొట్టి 20 సంవత్సరాలు అయ్యిందన్నారు. ఏపీలో సినీ పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కృషి చేస్తున్నారని అన్నారు. పర్యాటక రంగం, సినీ పరిశ్రమ రెండూ ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయని బాలయ్య తెలిపారు. సినీ ఇండస్ట్రిని ప్రోత్సహించే ప్రయత్నం చేస్తున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు. సినిమాతో పాటు థియేటర్ ఎకనామిని ప్రోత్సహిస్తామన్నారు. ఎఐ టెక్నాలజీతో సినిమా పరిశ్రమను మరింత ఉన్నతికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సినిమాలు అమరావతి నుంచే ప్రారంభం కావాలని కోరుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. సినీ పరిశ్రమకు సంపూర్ణ సహకారం అందిస్తామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. స్టూడియోలు, రికార్డింగ్ థియేటర్లకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు.

# సందీప్ కిషన్ సూపర్ సుబ్బు

టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్ ప్రధాన పాత్రలో నటించిన సరికొత్త వెబ్ సిరీస్ 'సూపర్ సుబ్బు'. నెట్‌ఫ్లిక్స్ సంస్థ అందిస్తున్న మొట్టమొదటి ఒరిజినల్ తెలుగు సిరీస్ ఇదే కావడం విశేషం. తాజాగా ఈ సిరీస్ అఫీషియల్ ట్రైలర్‌ను



నెట్‌ఫ్లిక్స్ ఇండియా విడుదల చేసింది. 'డీజే టిల్లు' ఫేమ్ డైరెక్టర్ మల్లిక్ రామ్ ఈ కామెడీ డ్రామా సిరీస్‌ను తెరకెక్కించారు. బాలీవుడ్ 'లిటిల్ థింగ్స్' ఫేమ్ మిథిలా పాల్కర్ ఈ సిరీస్‌లో హీరోయిన్‌గా నటిస్తోంది. ఒక అమాయక యువకుడు, అత్యంత సంప్రదాయ గ్రామం, అసాధ్యమైన ఓ ఉద్యోగం అనే ఆసక్తికరమైన క్యాప్షన్‌తో ఈ సిరీస్ వస్తోంది. సుబ్రమణ్యం చిలుకూరి రావు అలియాస్ సుబ్బు అనే ఒక అమాయక పల్లెటూరి యువకుడికి ఎవరూ వెళ్లడానికి ఇష్టపడని 'మాకీపూర్' అనే వింత ఊరికి పోస్టింగ్ వస్తుంది. తన తండ్రి కుకటేశ్వరరావు ముందు పరువు నిలబెట్టుకోవాలని ఆ ఊరిలో అడుగుపెట్టిన సుబ్బుకి అక్కడ ఊహించని షాక్ తగులుతుంది. దేశంలోనే అత్యధిక సంతానోత్పత్తి రేటు ఉండి, జనాభా నియంత్రణ లేని ఆ ఊరి జనాలకి మనోడు సెక్స్ ఎడ్యుకేషన్ ఆఫీసర్‌గా పాఠాలు చెప్పాల్సి వస్తుంది. ఒకవైపు జాబ్ టెన్షన్స్, లవ్ ప్రాబ్లమ్స్, ఇంకోవైపు ఊరి జనాల అపార్థాల మధ్య సుబ్బు పడే ఇబ్బందులు, క్రియేట్ చేసే కామెడీతో ఈ ట్రైలర్ నవ్వులు పూయించింది. మిథిలా పాల్కర్ ఒక క్రేజీ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా, నటి అవ్వాలని కలలుకనే పాత్రలో కనిపించనుంది. వీరితో పాటు కామెడీ కింగ్ బ్రహ్మానందం, వర్సటైల్ యాక్టర్ మురళీ శర్మ, గెటప్ శ్రీను, జీవన్, మానస చౌదరి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక, భరత్ లక్ష్మీపతి ఈ సిరీస్‌ను నిర్మించారు. మల్లిక్ రామ్, రమేష్ ఎలిగేటి, శివాని ధోబాల్ సంయుక్తంగా దీనికి కథను అందించారు. ఈ అవుట్ అండ్ అవుట్ హిలేరియస్ ఎంటర్‌టైనర్ వెబ్ సిరీస్ జులై 2 నుంచి నెట్‌ఫ్లిక్స్ ఓటీటీ వేదికగా తెలుగుతో పాటు తమిళం, హిందీ, కన్నడ, మలయాళం భాషల్లో స్ట్రీమింగ్ కానుంది.

# ప్రొడ్యూసర్‌కి 15 కండిషన్స్ పెట్టిన యంగ్ బ్యూటీ..

టాలెంటెడ్ యాక్టర్ ప్రియదర్శి హీరోగా, సోషల్ మీడియా ఫోక్ సెన్సేషన్ నాగదుర్గ హీరోయిన్‌గా నటిస్తున్న సరికొత్త చిత్రం గ్రాండ్‌గా లాంచ్ అయింది. ఈ సినిమాకు 'ఇడుపు కాయితం' అనే ఇంట్రెస్టింగ్ టైటిల్‌ను ఫిక్స్ చేశారు. సుకుమార్ రైటింగ్స్, బన్నీ వాస్ వర్క్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీ పూజా కార్యక్రమానికి స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ గెస్ట్‌గా వచ్చి టైటిల్ పోస్టర్‌ను లాంచ్ చేశారు. అయితే, ఈ ఈవెంట్‌లో ప్రొడ్యూసర్ బన్నీ వాస్ తన హీరోయిన్ నాగదుర్గ గురించి చెప్పిన ఒక ఇంట్రెస్టింగ్ మ్యాటర్ ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. సినిమా ఓపెనింగ్స్ వేడుకలో నిర్మాత బన్నీ వాసు మాట్లాడుతూ హీరోయిన్ నాగదుర్గ గురించి ఒక క్రేజీ సీక్రెట్ బయటపెట్టారు. "ఈ సినిమాలో హీరోయిన్‌గా చేయాలని నాగదుర్గను సంప్రదించగానే, ఆమె ఓకే చెప్పడానికి ముందు నాకు ఏకంగా 15 కండిషన్స్ పెట్టింది. ఇక ఆ రూల్స్ అన్నీ విన్నాక నేనేం అప్సెట్ అవ్వలేదు, పైగా చాలా ఆనందించాను. ఒక తెలుగు అమ్మాయి తన కెరీర్ విషయంలో, చేసే క్యారెక్టర్ విషయంలో ఎంత క్లారిటీగా ఉందో చూసి నాకు ముచ్చటేసింది. అప్పుడే నాకు అర్థమైంది.. నేను మాట్లాడుతోంది పక్కా క్లారిటీ ఉన్న ఒక తెలుగు అమ్మాయితో అని" అంటూ బన్నీ వాస్ సర్ప్రైజ్ అయ్యారు. యూట్యూబ్, సోషల్ మీడియాలో తెలంగాణ జానపద పాటలు, ప్రైవేట్ ఆల్బమ్స్ ద్వారా నాగదుర్గకు ఎంత క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. ఆమె చేసిన ప్రతి ఫోక్ సాంగ్ మిలియన్ల కొద్దీ వ్యూస్ రాబట్టి రికార్డులు సృష్టించింది. ఇక డాన్స్‌లో ఇప్పటికే డిజిటల్ ప్లాట్‌ఫారమ్స్‌ను షేక్ చేసిన నాగదుర్గ, ఇప్పుడు 'ఇడుపు కాయితం' సినిమాతో సిల్వర్ స్క్రీన్ మీద కూడా దూసుకుపోవాలని రెడీ అవుతోంది.






# కలెక్షన్లు రాబడుతున్న మా ఇంటి బంగారం

## ఆరు రోజుల్లో రూ.55.71 కోట్ల గ్రాస్ వసూళ్లు

స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'మా ఇంటి బంగారం' బాక్సాఫీస్ దగ్గర మంచి ప్రదర్శన కనబరుస్తుంది. విడుదలైన తొలి వారంలోనే ఈ చిత్రం అద్భుతమైన వసూళ్లను నమోదు చేస్తూ సమంత కెరీర్‌లోనే అత్యుత్తమ ఓపెనింగ్స్ సాధించిన సినిమాల్లో ఒకటిగా నిలిచింది. యాక్షన్, ఫ్యామిలీ ఎమోషన్స్, థ్రిల్లింగ్ అంశాల కలయికతో రూపొందిన ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకుంటూ బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, 'మా ఇంటి బంగారం' చిత్రం ప్రపంచవ్యాప్తంగా ఆరు రోజుల్లో రూ. 55.71 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించింది.




# వెండితెరపైకి వస్తోన్న మిర్జాపూర్

అత్యంత ప్రజాదరణ పొందిన క్రైమ్ డ్రామా వెబ్ సిరీస్ 'మిర్జాపూర్' ఇప్పుడు వెండితెరపై అలరించడానికి సిద్ధమైంది. అమెజాన్ ప్రైమ్ వీడియోలో మూడు సీజన్ల పాటు ఓటీటీ ప్రేక్షకులను అలరించిన ఈ సిరీస్, ఇప్పుడు 'మిర్జాపూర్: ది మూవీ' పేరుతో భారీ ఫీచర్ ఫిల్మ్‌గా రాబోతోంది. ఈ సందర్భంగా మేకర్స్ సినిమాకు సంబంధించిన అధికారిక టీజర్‌ను విడుదల చేశారు. ఈ టీజర్‌లో పంకజ్ త్రిపాఠి కాలీన్ భయ్యాగా, అలీ ఫజల్ గుడ్డూ భయ్యాగా, దివ్యేందు మున్నా భయ్యాగా తమ ఐకానిక్ పాత్రల్లో మళ్లీ కనిపించి అభిమానులను అలరించారు. మరోవైపు ఈ చిత్రంలో రవి కిషన్, పంచాయత్ ఫేమ్ జితేంద్ర కుమార్ కీలక పాత్రల్లో ఎంట్రీ ఇస్తూ మరింత ఆసక్తిని పెంచుతున్నారు.

# నా బాడీ నాష్టం అంటే..వాడి కళ్లు వాడి ఇష్టం

## స్త్రీల వేషధారణపై పరిమితులు ఉండాలన్న సునీత



ప్రముఖ ప్లేబ్యాక్ సింగర్ సునీత ఇటీవల ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో మహిళల వస్త్రధారణ, సినిమా సామాజిక బాధ్యత, మరియు సమాజంలో స్వేచ్ఛ అనే అంశాలపై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం చర్చకు దారితీశాయి. సమాజంలో జరిగే విషయాలనే సినిమాలో చూపిస్తున్నామని మేకర్స్ చెప్పే సమాధానాన్ని సునీత తప్పుబట్టారు. కమర్షియల్ సినిమా అయినా, ఎలాంటి సినిమా అయినా సమాజం పట్ల కొంత బాధ్యత కలిగి ఉండాలని ఆమె అభిప్రాయపడ్డారు. అయితే సమాజంలో సినిమాని తిడితే, సినిమాలో సమాజాన్ని తిడుతున్నారు, సమాజం అలా ఉంది కాబట్టే తాము ఇలా సినిమా తీశామని మేకర్స్ చెబుతున్నారని సునీత పేర్కొన్నారు. ఇక ఇటీవల కాలంలో బాగా వినిపిస్తున్న మై బాడీ మై రైట్ అనే స్లోగన్‌పై సునీత ప్రాక్టికల్ కోణంలో మాట్లాడారు. అమ్మాయిలు నా బాడీ నా ఇష్టం అని తమకు నచ్చిన బట్టలు వేసుకున్నప్పుడు, అవతలి వ్యక్తి చూసే చూపును కూడా వాడి కళ్ళు వాడి ఇష్టం అనాల్సి వస్తుందని, ఇందులో ఎవరినీ తప్పు పట్టలేమని అన్నారు. ఎవరి ఇష్టం వారిదని ఆమె స్పష్టం చేశారు. అయితే బట్టల పరిధిని పెంచుకోవడాన్ని లేదా తగ్గించుకోవడాన్ని తన దృష్టిలో అసలైన స్వేచ్ఛ అనరని సునీత తెలిపారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com